## ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(పన్నెండవ సమావేశము : ఐదవ రోజు)

బుధవారము, 23 ఫిబ్రవరి, 1994

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు.)

### ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

### నల్గొండ జిల్లాలో ఉపకార వేతనాల దుర్వినియోగం

37–

*8780–సర్వశ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రెకల్), బి. వెంకటేశ్వరరావు (మధిర), డి. రాజగోపాల్ (ఆచంట), వి రామయ్య (నిడుమోలు):– సాంఘిక సంక్షేమశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 1992, 1993 సంవత్సరాలలో నల్గొండ జిల్లాలో సాంక్షిక సంక్షేమ ఉపకార వేతనాల దుర్వినియోగం పెద్ద ఎత్తున జరిగినట్లు కనుగొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సదరు కుంభకోణంపై విచారణ ఏదైనా నిర్వహించబడిందా; ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమి?

సాంఘిక సంక్షేమశాఖామాత్యులు (శ్రీ కె. రంగారావుగారు):– (అ) అవునండీ.

(ఆ) దుర్వినియోగపు కేసును దర్యాప్తుకోసం 1993, జూన్‌లో సి.బి.సి ఐ.డి.కి అప్పగించడమైనది. దర్యాప్తు ఫలితం అందవలసి ఉంది. అంతేకాకుండా, హైదరాబాదు లోని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు కార్యాలయంలోని విజిలెన్సు విభాగం జాయింటు డైరెక్టరు నివేదికను ఆధారంగా చేసుకొని ప్రత్యేకంగా సవివరమైన విచారణను నిర్వహించ డానికి నల్గొండ జాయింటు కలెక్టరును ఒక విచారణాధికారిగా కూడ నియమించడమైనది. 4.11.1993 తేదీగల ఆర్‌టి. నెం. 773 జి.ఓ.లో ఈ ఉత్తరువులు జారీ అయ్యాయి. జాయింటు కలెక్టరు నివేదిక కూడా అందవలసి ఉంది. స్కాలర్‌షిప్‌ల పంపిణీని జాగ్రత్తగా పరిశీలించవలసిందిగాను, అక్రమాలను ఆపుటకై తీయడానికి కంప్యూటర్లను వినియోగించ వలసిందిగాకూడా జిల్లా కలెక్టర్లందరికి ఆదేశాలు జారీచేయడమైనది.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, ఈ కేసుకు సంబంధించి రు. 70 లక్షల దుర్వినియోగం జరిగింది అది కాపాడబడాలి. సి.బి.సి.ఐ.డి.కి జూన్‌లో అప్పగించడమైనది. మళ్ళీ జూన్ వస్తోంది. దాదాపు 8 మాసాలయింది. ఎందుకు ఇంత కాలంగా విచారణ జరుగుతోంది. సి.బి.సి.ఐ.డి.కి తీసుకున్నా ఎలా ఎలా ఉంది? ఇతర జిల్లాల్లో ఈ అక్రమాలను ఆపేకి తీయడానికి కంప్యూటర్లను వినియోగించమన్నారు. కేవలం ఒక జూనియర్ కాలేజీలో, కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలో నల్గొండ జిల్లాలో పోస్ట్‌మెట్రిక్‌లో స్కాలర్‌షిప్‌లలో రు. 70 లక్షలు దుర్వినియోగం అయిందంటే మిగతా అన్నింటిలో కొంతయినా దుర్వినియోగం అయి ఉంటుంది. వీరు నవంబర్‌లో ఆదేశించారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ ఆ జిల్లాలో ఇటువంటి దుర్వినియోగం అయిందా? అది ఏమయినా వీరి దృష్టికి వచ్చిందా? ఈ సంవత్సరం ఒక ఆఫీసర్ నిజాయితీవల్ల ఈ రు. 70 లక్షలు మిగిలాయి. పోయిన సంవత్సరం బోగస్ బోర్డర్స్‌ని తీస్తే రు. 30 లక్షల తేడా వచ్చింది. రెండువేల మంది బోగస్ బోర్డర్స్ తప్పుడు లెక్కలు చూపి వార్డన్స్ కాజేస్తున్నది వీరి దృష్టికి వచ్చిందా? ఆ విషయాలు, ఈ విషయాల మీద ఏమి చర్యలు తీసుకుంటారు? ఆ కాలేజీలమీద ఏమి చర్యలు తీసుకోవడం లేదు.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, మేము ఈ కంప్లెయింట్ రాగానే వెంటనే మా సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్‌లో ఉన్న విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్‌ని అక్కడికి విచారణకు పంపించడం జరిగింది. మా విజిలెన్స్ జాయింట్ డైరెక్టర్ చాలా ధరోగా రెండు మూడు టీమ్స్ ఏర్పాటు చేసి దాదాపు 24 గ్రామాలు తిరిగి ఫిజికల్‌గా విచారణ చేయడం జరిగింది. ఈ విచారణలో చాలా విచిత్రమయిన విషయాలు తెలిసాయి రాఘవరెడ్డిగారు చెప్పినట్లు ఈ విధంగా జూనియర్ కాలేజీలలో, కోఆపరేటివ్ జూనియర్ కాలేజీలలో కాదు. ప్రైవేటు కాలేజీలలో ఈ విధంగా జరగడానికి ప్రయత్నాలు జరిగాయి. తరువాత ఇలా జరగకుండా ఉండడానికి మొదటగా మేము కంప్యూటర్లను వినియోగించాము. దానిలో డబుల్ క్లెయిమ్స్ ఉన్నట్లు, దాదాపు 1600 పైన ఉన్న విద్యార్థులలో 800 మంది డబుల్ క్లెయిమ్ చేసినట్లు విచారణలో కనిపించిన వెంటనే మూడు టీమ్స్‌గా మా సోషల్ వెల్‌ఫేర్ ఆఫీస్ నుండి పంపించి ధరోగా విచారణ జరిపిన తరువాత చాలా కుంభకోణాలు ఉన్నాయని తెలుసుకుని కాలేజీవారు చాలా మిస్‌ఎప్రాప్రియేషన్ చేసే ప్రయత్నాలు చేస్తున్నారు కాబట్టి బాగుండదనే ఉద్దేశ్యంతో సి.బి.సి.ఐ.డి.కి ఆదేశించడం జరిగింది. కానీ పెద్దలు రాఘవరెడ్డిగారు ఆ కాలేజీలమీద చర్యలు తీసుకోవాలన్నారు. కానీ ఈ విషయంలో సాంఘీక సంక్షేమశాఖ వారి బాధ్యతలేదు. విద్యాశాఖవారి బాధ్యతే, ఈ కాలేజులలో అవకతవకలు జరుగుతున్నాయి. పెద్ద ఎత్తున స్కాలర్‌షిప్‌ల దుర్వినియోగానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. వెంటనే చర్యలు తీసుకోవాలని విద్యాశాఖవారికి వ్రాయడం జరిగింది. కానీ సి.బి.సి.ఐ.డి. విచారణ జరుగుతోంది కాబట్టి మేము ఎంక్వైరీ చేస్తున్నాము, ఆ విచారణ జరుగుతోంది కాబట్టి ఏమీ చేయడానికి వీలులేదు. అంతేకాకుండా నల్గొండజిల్లా జాయింట్ కలెక్టర్‌ని ధరోగా విచారణ చేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. నివేదికలు రావలసి ఉంది. మేము తరుచుగా ఈ నివేదిక మీద అడుగుతున్నాము. చాలా ధరోగా విచారణ జరిపించాలి కాబట్టి వివరాలు తెలుసుకోవాలి కాబట్టి త్వరలో ఈ నివేదిక పంపిస్తామని జాయింట్‌కలెక్టర్, సి.బి.సి.ఐ.డి. మాకు చెప్పున్నారు.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి:— ఎంతమంది అధికారులమీద ఏమి చర్యలు తీసుకున్నారని అడిగాను. సి.బి.సి.ఐ.డి.కి ఇచ్చి 11 నెలలు అయింది. ఇంతకుముందు ఏ.సి.బి.కి ఇచ్చారు. అప్పుడు ఒక కోటి ఎనభై లక్షల రూపాయల కేసు అప్పజెబితే 3 ఏళ్ళయినా ఏమయిందో చెప్పే నాధుడు లేడు. ఇంతకాలంగా ఎందుకు పెండింగ్‌లో ఉంది.

శ్రీ కె. రంగారావు:— అది హోమ్ మంత్రిగారు చేయవలసింది. వారితో మాట్లాడి వారితో చెప్పడం జరిగింది. రాఘవరెడ్డిగారికి ఉన్న ఆవేదన మాకూ ఉంది. కానీ దుర్వినియోగం చేయడానికి ప్రయత్నం చేశారు, కానీ దుర్వినియోగం జరగనివ్వలేదు వెంటనే వీరంతా గ్రామాలకు వెళ్ళి విచారణ జరిపించారు. మా జాయింట్ డైరెక్టర్ దుర్వినియోగం జరగడానికి అవకాశం లేకుండా చేశారు. గతంలో అంటే గత సంవత్సరం ఏమి జరిగిందో విచారణ జరిపించమని చెప్పి సి.బి.సి.ఐ.డి.కి ఇవ్వడం, తరువాత అక్కడ ఉన్న జాయింట్ కలెక్టర్‌కి ఇవ్వడం జరిగింది. కాబట్టి మేము కూడా ఈ మిస్ అప్రోప్రియేషన్ గురించి పర్టిక్యులర్‌గా ఉన్నాము. తొందరగా నివేదిక తీసుకొని రాఘవరెడ్డిగారికి తెలియజేస్తాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— దుర్వినియోగం జరిగిన మాట వాస్తవం అన్నారు.

శ్రీ కె. రంగారావు:— దుర్వినియోగం జరుగుతూ ఉంటే పట్టుకొన్నమాట వాస్తవం అన్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— ఏప్రిల్, 1993లో కంప్లైంట్ చేశారు. 11వ నెలలో జాయింట్ కలెక్టర్‌కి అప్పచెప్పారు. దురదృష్టం ఏమంటే బలహీనవర్గాలకు, హరిజన, గిరిజనుల పేర్లు చెప్పుకొని బోగస్ సొసైటీలు నల్గొండ జిల్లాలో ఈ విధంగా చేయడం జరిగిందని మంత్రిగారు చెప్పారు. నల్గొండ జిల్లాలో సహకార సంఘాలు విద్యార్థులు లేకున్నా దొంగ విద్యార్థులను సృష్టించి అధికారులతో కుమ్మక్కయి లక్షలాది రూపాయలు దుర్వినియోగమయిన మాట వాస్తవము. దయచేసి ఇప్పటికయినా వీరి దృష్టికి ఎన్ని లక్షల రూపాయలు దుర్వినియోగమయ్యాయని ప్రాథమిక దర్యాప్తులో వచ్చిందా? పైగా ఏప్రిల్ నెలలో జరిగితే ఆ కంప్లైంట్ వీరివద్దకు వస్తే 11 నెలల వరకూ ఈ ప్రభుత్వానికి తీరిక దొరకలేదా అని అడుగుతున్నాను. ఎంతకాలంలో చర్య తీసుకుంటారు? ఈ రిపోర్టు ఎంత కాలంలో తెప్పించగలుగుతారు?

శ్రీ కె. రంగారావు:— అధ్యక్షా, పెద్దలు వెంకటేశ్వరరావుగారిలాగానే మాకు ఆందోళన ఉంది. గౌరవమయిన ఒక మంచి జాతీయ పార్టీకి చెందిన నాయకులు రాఘవరెడ్డిగారు ఉన్న జిల్లాలో ఇలాంటి దుర్వినియోగ అక్రమాలు జరుగుతున్నాయంటే దానికి మేము చాలా విచారపడుతున్నాము. మా డిపార్ట్‌మెంట్‌కి ఈ అక్రమాలకూ ఏ విధమయిన సంబంధం లేదు. వార్డన్స్‌కి అంతకంటే సంబంధం లేదు. ఏ ఎస్.డబ్ల్యు.ఓ.లకు ఏమయినా సంబంధం ఉందేమో అనే అనుమానంతో వారిని ట్రాన్స్‌ఫర్ చేయకుండా, విచారణ ముగిసిన పిదప వారి గురించి ఆలోచించవచ్చని అందుచేత మా శాఖద్వారా అన్ని ప్రికాషనరీ మెజర్స్ తీసుకోవడం జరిగిందని తెలియజేస్తున్నాను. పెద్దలు వెంకటేశ్వరరావుగారు 8–40 చెప్పినట్లు మేము కూడా తొందరలోనే సి.బి.సి.ఐ.డి. రిపోర్టు తెప్పించాలని దానిలోని ఉ వాస్తవాలను తెలపాలని, సంవత్సరాలనుండి డబ్బు ఎలా దుర్వినియోగం జరిగిందో

గౌరవసభ్యు పెద్దలకు తెలియజేస్తే బాగుంటుందన్న ఉద్దేశ్యంతో మేము ఉన్నాము. దీంట్లో దాపరికము లేదు. తీవ్రమైన చర్యలు తీసుకొంటాము.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:– ప్రాథమిక దర్యాప్తులో ఎన్ని లక్షలు అని తేలింది.

శ్రీ కె. రంగారావు:– మేము డిటెక్టు చేసిన తరువాత దాదాపు 52 లక్షల రూపాయలు డిటెక్టు చేయడంవల్ల గవర్నమెంటుకి సేవు చేయడం జరిగింది. కేవలం మా డిపార్టుమెంటు తీసుకున్న చర్యలవల్ల కంప్యూటరైజ్ చేయడంవల్ల జరిగిన అవకతవకల వల్ల అనుమానపడి మా డిపార్టుమెంటు జాయింటు డైరెక్టర్‌ని పంపి ఎంక్వయిరీ చేయించి ఇందులో ఇన్స్‌టిట్యూషన్స్ వారు చేసినందువల్ల, ఈ డబ్బు డిస్బర్స్ చేయవద్దని చెప్పి కాలేజీ ప్రిన్సిపాల్స్‌కి, ట్రెజరీ ఆఫీసర్లకు కలెక్టర్లకి మేము ఆదేశాలు ఇచ్చాము దానివల్ల 52 లక్షలు మేము సేవు చేయడం జరిగింది. అయితే రెండు కాలేజీల వారు ముందుగా డ్రా చేశారు. తరువాత ఎంక్వయిరీ చేసినప్పుడు వెంటనే వారు రెమిట్ చేయడం జరిగింది. డబ్బు దుర్వినియోగం కాకుండా సేవు చేయడం జరిగింది.

శ్రీ డి. రాజగోపాల్:– నల్గొండ జిల్లాలో ఈ స్కాలర్‌షిప్‌లకు సంబంధించి ఎంత అమౌంటు రిలీజ్ చేశారు? ఎంత అమౌంటు దుర్వినియోగం జరిగింది? మనరాష్ట్రంలో ఇలా దుర్వినియోగమైన కేసులు ఏమైన మీ దృష్టికి వచ్చాయా? వస్తే ఎంక్వయిరీ చేశారా? మీరు ఈ అసెంబ్లీ సమావేశము లోపు రిపోర్టు తెప్పించుకొని వెంటనే యాక్షన్ తీసుకొంటారా? నల్గొండ జిల్లాకు సంబంధించి ఈ సెషన్ అయ్యేలోపు ఏమైనా ప్రయత్నాలు చేస్తారా?

శ్రీ కె. రంగారావు:– దాదాపు నాలుగువేల పైన విద్యార్థులకు ఈ స్కాలర్‌షిప్స్ మంజూరు చేయడం జరిగింది. ఒక కోటి రూపాయలదాకా స్కాలర్‌షిప్ ఉండి ఉంటుంది. దుర్వినియోగం చేయడానికి ప్రయత్నాలు మాత్రం జరిగినాయి. 1992–93లో కాకుండా గతంలో జరిగింది ఏమైనా ఉంటే అందుకు థరోగా ఎంక్వయిరీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నాము, ఆ నివేదిక వచ్చిన తరువాత ఎవరెవరిపై చర్యలు తీసుకోవాలో వారిపై మేము తప్పక చర్యలు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, రాఘవరెడ్డిలాంటి నాయకులు అక్కడ ఉండి జరిగింది అన్నారు. అంతకుముందు మాడా స్కీమ్ క్రింద కోటి ఎనభై లక్షల కుంభకోణము వెల్లడించింది శ్రీ రాఘవరెడ్డిగారే. ఇప్పుడు మన డిపార్టుమెంట్ వారే వాళ్ళతో ఉండి మేము పట్టుకొన్నాం అంటున్నారు అంతకుముందు జిల్లా ప్లానింగ్ బోర్డులో కుంభ కోణాల గురించి ప్రశ్నవేస్తే పట్టించుకొన్న నాథుడు లేడు. ఇది పెద్ద కుంభకోణము అక్కడ విద్యార్థులు, ఆఫీసర్లతో కూడి ఒక పెద్ద గ్యాంగ్ ఉంది. ఈ గ్యాంగ్ కుంభకోణము జరుపుతోంది. విద్యార్థులు ఒకటి, నాలుగు సర్టిఫికెట్లు తీసుకువెళ్ళి డబుల్ ఎంట్రీస్, ట్రిబుల్ ఎంట్రీస్ పెట్టుకొని ఆ విద్యార్థులకు కూడా తెలియకుండా మింగేస్తున్నారు, అటువంటిది ఒకటి నల్గొండలో పెద్ద ప్రచారంలో ఉంది, అది మీ దృష్టికి వచ్చిందా? లేదా? వస్తే ఆ గ్యాంగ్‌ని పట్టుకొనే ఏర్పాట్లు మీరు ఏమైనాచేస్తారా? లేదా? ఈ కేసుపై

సి.బి.ఐ. వారికి ఇచ్చి సంవత్సరం అయ్యింది, మీరు డిపార్ట్‌మెంటు ఎంక్వయిరీ చేస్తున్నారు అది దాదాపు 5 సంవత్సరాలు పట్టవచ్చు, అలాకాకుండా వెంటనే విచారణ జరప డానికి మన హౌస్‌కమిటీని వేస్తే బాగుంటుంది అని సూచిస్తున్నాను. మంత్రిగారు అంగీకరిస్తే బాగుంటుంది.

శ్రీ కె. రంగారావు:– పెద్దలు రామయ్యగారు నెగిటివుగా అర్థము చేసుకొన్నారు. రాఘవరెడ్డిగారు లాంటి పెద్దలు దీనికి ఏదో సంబంధం ఉందని కాదు, రాఘవరెడ్డిలాంటి పెద్దలు, ప్రతి విషయములో చాలా క్షుణ్ణంగా ఆలోచించుతూ ఉంటారు అయినా కూడా అక్కడే మాయ చేయడానికి ప్రయత్నం చేశారు దానికి సంబంధించి కుంభకోణాలు చేసేవారు అన్నాను కానీ... అందుచేత అదే విచారం నాకు ఉంది అన్నాను. రాఘవరెడ్డిగారికి దీనితో సంబంధం ఉంది లేకపోతే వారికి ఏద్కైనా తెలుసు అపార్థం చేసుకోవద్దు అధ్యక్షా. రెండవది ఒక్కొక్క విద్యార్థి రెండుసార్లు క్లేమ్ చేసినట్లు మాకు అర్థము అయ్యింది. కాబట్టి క్షుణ్ణంగా ఎంక్వయిరీ చేస్తాము అని చెప్పాము. ఏదో ముఠా ఉంది అన్నారు దానికంటే ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారే పెద్ద ముఠాగా తయారైనట్లు మా విచారణలో తెలుస్తోంది. ఇన్స్టిట్యూషన్స్‌లోనే ఈ కుంభకోణాలు జరుగుతున్నాయని మాకు అర్థ మౌతోంది. సమగ్ర విచారణ నిమిత్తమే సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాము దాని తరువాత బాధ్యులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకొంటాము.

శ్రీ వి. చందర్‌రావు (కోదాడ):– అధ్యక్షా, ఈ ఉపకార వేతనం విషయంలో ప్లానింగ్ బోర్డులో సంవత్సరం క్రితము ప్రశ్న వేయడం జరిగింది దానిని విచారించుతామని చెప్పారు. కానీ సంవత్సరం ఔతోంది చాలా కాలేజీలు, ప్రయివేటు కాలేజీలు కానీ, కో–ఆపరేటివు జూనియర్ కాలేజీలు కానీ కుంభకోణం జరగలేదని మంత్రిగారు అంటున్నారు జరిగేదానిని అరికట్టాము అంటున్నారు వాస్తవంగా జరిగింది. నిరూపణ జరిగింది.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ ఏదీ దీంట్లో...

శ్రీ వి. చందర్‌రావు:– అయినప్పటికి మంత్రిగారు అటువంటిది సరైనది కాదు. మంత్రిగారు ఏమంటున్నారంటే హోండిపార్ట్‌మెంటుకి సి.బి.సి.ఐ.డి.కి సంబంధించినదనీ, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటనీ అంటున్నారు మరి ఇన్నిరకాల సంక్షేమశాఖ లేదు అంటున్నారు, ఇది ప్రభుత్వం కాదా ప్రభుత్వానికి సంబంధించిన విషయాలు ఏ డిపార్ట్‌మెంటుకి సంబం ధించినవి అయిన తప్పు చేసే చర్య తీసుకోవాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉంది. కాబట్టి నేను మనవిచేసేది ఏమంటే కుంభకోణంలో అధికారులు ఉన్నారు, కాబట్టి ప్రత్యేకంగా ఒక హౌస్ కమిటీని వేసి చేస్తేనే తప్ప విచారణ తేలదు దయచేసి వెంటనే హౌస్‌కమిటీ వేయాలని. కోరుతున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దీంట్లో అధ్యక్షా, మంత్రిగారు ఒక విషయం గుర్తించాల్సి ఉంది. ఒక గ్యాంగ్ ఉండి, విద్యార్థులు జిరాక్స్ కాపీలకు వెళ్ళినప్పుడు ఆ జిరాక్స్ కాపీలవాళ్ళు ఎక్కువ తీసుకొని పెట్టుకొంటున్నారు, ఆ విద్యార్థులకు తెలీకుండానే వారు అప్లయి చేస్తున్నారు. ఆ కాలేజీలలో ఈ గ్యాంగులో ఆఫీసర్లు ఉండి కొల్యూడ్ అయి

వచ్చినదానిని పంచుకొంటున్నారు· ఇది చూసిన తరువాత నేను మొదట ప్లానింగ్ బోర్డులో ప్రశ్న వేసిన తరువాత దానిని వారు పట్టించుకోలేదు· దాని తరువాత కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది అదేవిధంగా మాడా స్కీమ్ విషయం కూడా కోటి ఎనభై లక్షలు ఇట్లాగే మీ దృష్టికి తెచ్చి విచారణకి తెప్పించాము· ప్లానింగ్ బోర్డులో విచారణచేసి రుజువు చేశాము· అట్లాగే ఈ రోజు కూడా ఎన్నో కుంభకోణాలు జరుగుతూ ఉంటే ప్రతి విషయం బయట పెడుతున్నాము· ఇది వాస్తవంసార్· జరిగిన దానిపైన చర్య తీసుకోలేకపోవడం మాది అరణ్యరోదనగానే ఉంది· ప్రభుత్వంవారు చర్య తీసుకోవడం లేదు, సోషల్ వెల్ఫేర్‌లో పని చేస్తున్నాయనను బదిలీ చేసి గిరిజన వెల్ఫేర్‌లో పెట్టారు· ఏమి చర్యలు తీసుకొంటున్నారో అర్థము కావడం లేదు· మంత్రిగారు దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకొని బాధ్యులైన వారిని సస్పెండ్ చేసి పంపాల్సిన అవసరం ఉంది·

శ్రీ ఎ· మాధవరెడ్డి (భోన్గిర్):– అధ్యక్షా, మా బాధ ఏమంటే నల్లగొండ జిల్లాకి సంబంధించి గతంలో మాడా స్కీమ్ విషయంలో అయితేనేమి ఈ విషయంలో అయితేనేమి రాష్ట్రశాసనసభలో చర్చించాము· ప్లానింగ్ బోర్డులో చర్చించాము ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నా కానీ, ప్రభుత్వాన్ని చూస్తే చెవిటివాడి ముందు శంఖము ఊదినట్లు ఉంది కానీ యాక్షన్ ఉండడం లేదు· దుర్వినియోగం జరిగినదని మంత్రిగారు ఒప్పుకొన్నారు· మాడా స్కీమ్‌ది జరిగి నాలుగు సంవత్సరాలు అవుతోంది అయినా దానిపై చర్యలేదు· రాష్ట్ర
–50 వ్యాప్తంగా కూడా యిది జరుగుతున్నది· కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం
ఉ జరుగుతున్నది· కనుక దీనిమీద హౌస్‌కమిటీ వేయండి· మూడునెలల్లో వారు రిపోర్టు సబ్మిట్ చేస్తారు· సి·బి·సి·ఐ·డి·కి చెప్పాం అన్నారు· ఇంతవరకు అది ఎందుకు చర్య తీసుకోలేదు? ఆఫీసర్లమీద, కాలేజ్ మేనేజ్‌మెంట్ మీద యాక్షను తీసుకోవడానికి వారికి అభ్యంతరం ఏమిటి? అడ్డంకులు ఏమిటి? ఎందుకు రికార్డులు ఫేయలేకపోతున్నారు? ఈ ప్రభుత్వం కేవలం మాటలతో కాలం వెళ్ళబుచ్చుతున్నది తప్ప, దీనికి అసలు చిత్త శుద్ధి లేదు·

శ్రీ యం· నర్సింహులు (ఆలేరు):– అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో డబుల్ అమౌంటు క్లెయిమ్ చేస్తున్నారని, అది వారి దృష్టికి వచ్చిందనీ చెప్పారు· సంతోషం· మరి అలా చేసిన వారిమీద ఏమి చర్య తీసుకున్నారు? యాక్షను తీసుకోలేదు అంటే ఎందుకు తీసుకోలేకపోతున్నారు? సంబంధిత అధికారులపై యాక్షను తీసుకోలేక పోవడానికి కారణం ఏమిటి? అసలు దానికి బాధ్యులు ఎవరు? అందుకొరకు ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారులపై వెంటనే యాక్షను తీసుకోండి·

శ్రీ యం· రఘుమారెడ్డి (నల్గొండ):– ఈ శాసనసభలో నల్గొండ జిల్లాలో జరిగిన అవకతవకలు, కుంభకోణాల గురించి అనేక విషయాలు చర్చించాము· మాడా వచ్చింది· ఎ సి బి కి యిచ్చాం, రిపోర్టు వస్తుంది అన్నారు· రిపోర్టు ఎక్కడ వుందో తెలియదు· తరువాత సూర్యాపేట తుంగతుర్తితో డి·ఆర్‌డి·ఎ·లో, నల్గొండ జిల్లాలో కుంభకోణాలు జరిగాయి· యిప్పుడు హాస్టల్స్‌లో కుంభకోణం జరిగింది· నాలుగు సంవత్సరాలైనా యింతవరకూ రిపోర్టు సభకూ, మాకూ తెలుపకపోవడం, తెలియకపోవడం అధికారులకు ప్రోత్సాహం కలిగిస్తుంది· మేము ఎన్ని తప్పులు చేసినా పట్టించుకునే నాథుడు లేడని, ప్రభుత్వం కుమ్మక్కయి ఉన్నతాధికారులూ తలచి యింకా

వచ్చినదానిని పంచుకొంటున్నారు. ఇది చూసిన తరువాత నేను మొదట ప్లానింగ్ బోర్డులో ప్రశ్న వేసిన తరువాత దానిని వారు పట్టించుకోలేదు. దాని తరువాత కలెక్టర్ వారి దృష్టికి తీసుకురావడం జరిగింది అదేవిధంగా మాడా స్కీమ్ విషయం కూడా కోటి ఎనభై లక్షలు ఇట్లాగే మీ దృష్టికి తెచ్చి విచారణకి తెప్పించాము. ప్లానింగ్ బోర్డులో విచారణచేసి రుజువు చేశాము. అట్లాగే ఈ రోజు కూడా ఎన్నో కుంభకోణాలు జరుగుతూ ఉంటే ప్రతి విషయం బయట పెడుతున్నాము. ఇది వాస్తవంసార్. జరిగిన దానిపైన చర్య తీసుకోలేకపోవడం మాది అరణ్యరోదనగానే ఉంది. ప్రభుత్వంవారు చర్య తీసుకోవడం లేదు. సోషల్ వెల్ఫేర్‌లో పని చేస్తున్నాయనను బదిలీ చేసి గిరిజన వెల్ఫేర్‌లో పెట్టారు. ఏమి చర్యలు తీసు కొంటున్నారో అర్థము కావడం లేదు. మంత్రిగారు దీనిపై సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకొని బాధ్యులైన వారిని సస్పెండ్ చేసి పంపాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోన్గిర్) :— అధ్యక్షా, మా బాధ ఏమంటే నల్లగొండ జిల్లాకి సంబంధించి గతంలో మాడా స్కీమ్ విషయంలో అయితేనేమి ఈ విషయంలో అయితేనేమి రాష్ట్రశాసనసభలో చర్చించాము. ప్లానింగ్ బోర్డులో చర్చించాము ఎప్పటికప్పుడు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నా కానీ, ప్రభుత్వాన్ని చూస్తే చెవిటివాడి ముందు శంఖము ఊదినట్లు ఉంది కానీ యాక్షన్ ఉండడం లేదు. దుర్వినియోగం జరిగినదని మంత్రిగారు ఒప్పుకొన్నారు. మాడా స్కీమ్‌ది జరిగి నాలుగు సంవత్సరాలు ఔతోంది అయినా దానిపై చర్యలేదు. రాష్ట్ర
10–50 వ్యాప్తంగా కూడా యిది జరుగుతున్నది. కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం
ఉ జరుగుతున్నది. కనుక దీనిమీద హౌస్‌కమిటీ వేయండి. మూడునెలల్లో వారు రిపోర్టు సబ్మిట్ చేస్తారు. సి.బి.సి.ఐ.డి.కి చెప్పాం అన్నారు. ఇంతవరకు అది ఎందుకు చర్య తీసుకోలేదు? ఆఫీసర్లమీద, కాలేజ్ మేనేజ్‌మెంట్ మీద యాక్షను తీసుకోవడానికి వారికి అభ్యంతరం ఏమిటి? అడ్డంకులు ఏమిటి? ఎందుకు రికార్డులు చేయలేకపోతున్నారు? ఈ ప్రభుత్వం కేవలం మాటలతో కాలం వెళ్ల బుచ్చుతున్నది తప్ప, దీనికి అసలు చిత్త శుద్ధి లేదు.

శ్రీ యం. నర్సింహులు (ఆలేరు) :— అధ్యక్షా, మంత్రిగారి సమాధానంలో డబుల్ అమౌంటు క్లెయిమ్ చేస్తున్నారని, అది వారి దృష్టికి వచ్చిందనీ చెప్పారు. సంతోషం. మరి అలా చేసిన వారిమీద ఏమి చర్య తీసుకున్నారు? యాక్షను తీసుకోలేదు అంటే ఎందుకు తీసుకోలేకపోతున్నారు? సంబంధిత అధికారులపై యాక్షను తీసుకోలేక పోవడానికి కారణం ఏమిటి? అసలు దానికి బాధ్యులు ఎవరు? అందుకొరకు ఎంక్వయిరీ చేసి సంబంధిత అధికారులపై వెంటనే యాక్షను తీసుకోండి.

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ) :— ఈ శాసనసభలో నల్గొండ జిల్లాలో జరిగిన అవకతవకలు, కుంభకోణాల గురించి అనేక విషయాలు చర్చించాము. మాడా వచ్చింది. ఎ సి బి కి యిచ్చాం, రిపోర్టు వస్తుంది అన్నారు. రిపోర్టు ఎక్కడ వుందో తెలియదు. తరువాత సూర్యాపేట తుంగతుర్తితో డి.ఆర్.డి.ఎ.లో, నల్గొండ జిల్లాలో కుంభ కోణాలు జరిగాయి. యిప్పుడు హాస్టల్స్‌లో కుంభకోణం జరిగింది. నాలుగు సంవత్సరాలైనా యింతవరకూ రిపోర్టు సభకూ, మాకూ తెలుపకపోవడం, తెలియకపోవడం అధికారులకు ప్రోత్సాహం కలిగిస్తుంది. మేము ఎన్ని తప్పులు చేసినా పట్టించుకునే నాదుడు లేడని, ప్రభుత్వం కుమ్మక్కయి ఉన్నతాధికారులూ తలచి యింకా

కుంభకోణాలు చేస్తారు. అసలు యిందుకు బాధ్యులైనవారూ, కుమ్మక్కయిన అధికారులూ యితరులపై సాధ్యమైనంత త్వరలో ఎంక్వయిరీ చేసి రిపోర్టును ఈ సెషన్స్ అయిపోయే లోపల సభముందు ఉంచవలసిందిగా కోరుతున్నాను. ఎ.సి.బి., డి.ఆర్.డి.ఏ. సెంట్రల్ బ్యాంకుకు సంబంధించిన 3 రిపోర్టులను సభముందు వుంచవలసిందిగా అడుగుతున్నాను. మీరు పెట్టిస్తారా? సంబంధితాదికారులపై వెంటనే చర్యలు తీసుకోండి. అంతేగానీ డి.ఆర్.డి.ఏ అధికారులను, మాడాకూ, మాడా అధికారులను యస్.సి.కి మార్చడం కాదు. అక్కడివారినిక్కడ, యిక్కడివారినక్కడ మార్చడం కాదు. వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి.

శ్రీ కె. రంగారావు:– అధ్యక్షా, నేను చాలా స్పష్టంగా చెప్పాను. మా డిపార్ట్‌మెంట్ వెంటనే చర్య తీసుకుంది. ఇది మా డిపార్టుమెంటుకు సంబందించిన ప్రశ్న కాదు. అన్‌పార్ట్యునేట్‌గా మాకు వచ్చింది. ఏమైనా స్కాలర్‌షిప్స్ మేము యిస్తాం కనుక ఆ ధనం మాది కనుక దానిని దుర్వినియోగం చేస్తున్నారని తెలిసింది కనుక దానిని సేవ్ చేయడానికి ప్రయత్నించాము. ఇది ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంటుకు సంబంధించింది. వాళ్ళ మీద చర్యలు తీసుకునే అధికారం మాకులేదు. కానీ ఈ విధంగా అవకతవకలు జరుగుతున్నాయి కనుక ఈ దుర్వినియోగానికి పాల్పడిన వారిపై యాక్షను తీసుకోవలసిందిగా ఎడ్యుకేషను డిపార్టుమెంటువారికి ఆదేశాలు యిచ్చాం. వారికి ఇంటిమేట్ చేశాం. వారు యాక్షను తీసుకుంటున్నట్లు వారు తెలిపారు. కనుక దీనిమీద కమిటీ వేయవలసిన అవసరం లేదు. ఏదైనా సమస్య వచ్చిన వెంటనే సి.బి.సి.ఐ.డి.కి అప్పగించమని సభ్యులు అంటూ వుంటారు. మీరు అడుగక ముందే, మేము అనుమానం రాగానే వారిపై ఎంక్వయిరీ వేసి చర్య తీసుకోవలసిందిగా చెప్పాం. సి.బి.సి.ఐ.డి.కి అప్పగించాం. మీరు మమ్ములను అప్రీషియేట్ చేయవలసింది, యిలా అనడం భావ్యంకాదు. శ్రీ నర్సింహులుగారికి తెలుసు. సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటువారు ఉపకార వేతనములు శాంక్షను చేయడం, ప్రాసస్ చేయడం, డబ్బు డిస్‌బర్స్ చేయడం వంటి బాధ్యతలు పూర్తిగా ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ వారిదని అందరికీ తెలుసు. వారే అప్లికేషన్స్ ప్రాసెస్ చేస్తారు. వారి ద్వారానే మాకు అప్లికేషన్స్ వస్తాయి. అప్పుడు మేము చూసి కంప్యూటర్‌చెక్ చేశాము. అందువల్ల అక్కడ అవకతవకలు జరుగుతున్నాయని గమనించడం జరిగింది. ఆఫీసర్లమీద ఎంక్వయిరీ వేశాం. మా డబ్బులు సేవ్ చేశాము. 52 లక్షల రూపాయలు ప్రభుత్వానికి సేవ్ చేశాం. గత సంవత్సరం కూడా దుర్మార్గం జరిగిందేమోనన్న అనుమానంతో థరో ఎంక్వయిరీ చేయవలసిందిగా సి.బి.సి.ఐ.డి. కి రెఫర్ చేశాం. వారు ఎంక్వయిరీ వేశారు. రెవిన్యూ డిపార్ట్‌మెంట్ ద్వారా అక్కడ ఉన్నటువంటి సోషల్‌వెల్ఫేర్ జాయింట్ కలెక్టరు, ఆయన సోషల్ వెల్ఫేర్ వింగ్ ఆఫీసరును అప్పాయింట్ చేసి, వారు కూడా తగు విచారణ జరుపవలసిందిగా చెప్పారు. కనుక కమిటీలు వేయడం అనవసరం. యిప్పుడు మన ముందు పెద్ద బడ్జెటు ఉంది. దానిలో చర్చలలో పాల్గొనండి. వాటికి మేము సమాధానాలు చెపుతాం. ఇంత కంటే ఈ విషయంపై చర్యలు అవసరం లేదు. పెద్దలు శ్రీ రాఘవరెడ్డిగారు ప్రశ్న వేశారని నేను తెల్లవారుజామునుంచే ఈ విషయాన్ని స్టడీ చేయడం జరిగింది.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):– అధ్యక్షా, తమద్వారా ఒక క్లారిఫికేషను. క్వశ్చన్ అవర్‌లో జరిగిన చర్చ సందర్భంగా నల్గొండ జిల్లాలోమాడామీద కూడా

కోటి 30 లక్షల రూపాయల అవకతవకలు జరిగాయని కమిట్ అయ్యారు. 3 సంవత్సరాల క్రితం డి.ఆర్.డి.యల్‌పై హౌస్ కమిటీ వేసి ఆఫీసర్స్‌పై ఎంక్వయిరీ చేస్తాం అన్నారు. దాని గురించి ప్రభుత్వాన్ని కోరితే వారు హామీ ఇచ్చారు. ఈ సభ వాయిదా పడే లోపల, ఈ మూడు రిపోర్టులూ తెప్పించి సభముందు వుంచుతారా? ఈ క్లారిఫికేషన్ యివ్వండి. దీని గురించి మినిస్టర్ లెజిస్లేచర్ అఫైర్స్ చెప్పాలి. మాడామీద, డి.ఆర్‌డి.ఏ. మీద, యిప్పుడు కోఆపరేటివ్ కాలేజ్ మీదా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంటులో జరిగిన అవకతవకల గూర్చి వారంగీకరించారు. వాటి గూర్చిన రిపోర్టులు ఈ హౌస్ వాయిదా పడేలోపు రిపోర్టులు తెప్పించండి.

శ్రీ కె. రంగారావు:– మీరు నన్ను రక్షించాలి. ప్రశ్న పూర్తిగా మారిపోయింది. యిక్కడి ప్రశ్నకూ రిపోర్టులకూ సంబంధం లేదు. ఎంతో అనుభవం కలిగిన విద్యాధర రావుగారే యిలా అంటే ఎలా? మాకు సంబంధించినంతవరకూ తప్పకుండా విచారణ జరిపించి, చర్యలు తీసుకుంటాం. ఎంక్వయిరీ అయిన తరువాత ఏమి చర్యలు తీసుకున్నా రన్నది తెలుస్తుంది. డబ్బుల దుర్వినియోగం గూర్చి మేము సేవ్ చేయడానికి చర్యలు తీసుకుంటాం. మిగిలిన విషయాల గూర్చి మాకు సంబంధం లేదు.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:– ఎంక్వయిరీ చేస్తామనీ, యాక్షను తీసుకుంటామనీ అంటున్నారు. మీరు కూర్చోండి.

## గుంటూరుకు రక్షిత మంచినీటి సరఫరా పథకము.

38–

*9155–సర్వశ్రీ మహమ్మద్ జానీ (గుంటూరు–1), డి. బాలకోటి రెడ్డి (సత్తెనపల్లి):– పురపాలకశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) గుంటూరు పట్టణానికి రక్షిత మంచినీటి సరఫరా పథకపు అంచనావ్యయం ఎంత; ఇంతవరకు ఖర్చుచేసిన సొమ్ము ఎంత;

(ఆ) అది ఎప్పటికి పూర్తి అవుతుంది?

పురపాలక శాఖామంత్రి (శ్రీ ఎం. నరసింహారెడ్డి):– (అ) ఈ పథకం మొత్తం అంచనా వ్యయం రూ.22.493 కోట్లు. జనవరి, 1994 వరకు అయిన ఖర్చు రూ.21.330 కోట్లు.

(ఆ) మార్చి, 1995.

-00 శ్రీ ఎం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు):– అధ్యక్షా! గుంటూరు పట్టణానికి మంచినీటి పథకం కోసం ఈ స్కీమ్ పెట్టినందువల్ల దీనికి ప్రత్యామ్నాయంగా గుంటూరు చానల్ నుంచి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతుంది. ఇప్పుడు పర్మినెంటు మార్గంగా గుంటూరు చానల్ మూడవమార్గంగా తాత్కాలిక ప్రాతిపదికపైన జరుగుతోంది. దీనివల్ల

గత 6 సంవత్సరాలుగా గుంటూరు చానల్ మొదటి 28 కిలోమీటర్లు రిపేరు చేపట్టడానికి వీలులేకపోయింది· దాని ఫలితంగా దాదాపు కాలువ క్రింద ఉన్న 27 వేల ఎకరాల ఆయకట్టులో గత సంవత్సరం 5 వేల ఎకరాల్లో నాట్లు పడలేదు· 10 వేల ఎకరాల్లో నాట్లు ఆలస్యం అయినాయి· ప్రతి సంవత్సరం ఈ సంవత్సరం ఈ పథకం అయిపోతుంది అని చెప్పి దానిని పోస్టుఫోను చేస్తూ రావడం, ఆ పథకం పూర్తికాకపోవడం, కనీసం మంత్రిగారు ఏప్రిల్, మే మాసాల్లో తాత్కాలికంగా గుంటూరు ఛానల్‌కు నీరు ఆపి మిగతా రెండు మార్గాలుగుండా గుంటూరు పట్టణానికి నీటిసరఫరా చేస్తూ, రిపేర్సు చేపట్టడం మొదటి 28 కిలోమీటర్ల ఆయకట్టు వచ్చే సంవత్సరం అయినా పూర్తి అయ్యేటట్లు అవకాశం కల్గచేస్తారా?

శ్రీ ఎం· నరసింహారెడ్డి:– అధ్యక్షా, ఈ సంవత్సరం తప్పకుండా చేస్తాము· ఇప్పుడు సంగం జాగర్లమూడి, కుంబమూరు కెనాల్సునుంచి నీరు ఇవ్వడం జరుగుతుంది· ఈ పథకం తీసుకున్న తరువాత కొద్దిభాగం మాత్రమే మిగిలింది· దాంట్లో ఇప్పుడు మిగిలి ఉన్న పనులలో Ten - diameter intact tour in Krishna River Basin-In-let and out-let arrangements as to identify flow-providing regulator arrangements to ten thousand diameter, providing cross-bend across- ఈ సంవత్సరం తప్పనిసరిగా ఈ పని పూర్తిచేయడం జరుగు తుంది· దాని ల్యాండింగు పని కాని ఇంకా ఏమైనా పని ఇరిగేషన్ కొరకు ఏమి అటంకం లేకుండా ముందు ఈ సంవత్సరం తప్పనిసరిగా తీసుకోవడం జరుగుతుంది·

## అజాంజాహి మిల్లు పునరుద్ధరణ

39–

*9086–సర్వశ్రీ వి· జయపాల్ (పర్కాల్), బి· వెంకటేశ్వరరావు, ఎన్· రాఘవ రెడ్డి (నిడుమోలు), కె· రాములు (ఇబ్రహీంపట్నం), పి· రామయ్య (నిడుమోలు), సిహెచ్· విద్యాసాగరరావు(మెట్‌పల్లి), బద్దం బాల్‌రెడ్డి, ఆర్· రవీంద్రనాథ్ రెడ్డి (అలంపూర్), టి· రాజేశ్వరరావు (వర్ధన్నపేట), ఎ· నరేంద్ర (హిమాయత్‌నగర్), జి· ముద్దుకృష్ణమనాయుడు(పుత్తూరు):– భారీ పరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్‌లోని అజాంజాహి మిల్లు పునరుద్ధరణకు ఎన్·టి·సి· 90 కోట్ల రూపాయల పథకాన్ని రూపొందించిన విషయము, మిల్లుకు చెందిన మిగులు భూమిని అమ్మటద్వారా కొంత సొమ్ము సమకూర్చుకొనగల విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అట్టి భూమి అమ్మకపు ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం అనుమతించినదా; అట్టి భూమి విస్తీర్ణమెంత; దానిని అమ్మితే ఎంత సొమ్మురాగల అవకాశ మున్నది?

చేనేత, జౌళి పరిశ్రమ శాఖామంత్రి (శ్రీ పి··వీరన్న):– (అ) అవునండి· నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను లిమిటెడు రూ·100·00 కోట్లతో రాష్ట్రంలోని ఆరు నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను మిల్లులను పునరుద్ధరించేందుకు ఒక ప్రణాళికను రూపొందించింది.

ఈ మొత్తంలో, అజాంజాహి మిల్లుల పునరుద్ధరణ నిమిత్తం వినియోగించే రూ.30.00 కోట్ల ప్యాకేజీ కూడా చేరి ఉంది. అజంజాహి మిల్లులకు గల మిగులు భూమిని విక్రయించడం ద్వారా సమకూరే ప్యాకేజీతో మిగిలిన ఆర్థికపరమైన వ్యయాన్ని పాక్షికంగా భరించడమవుతుంది.

(అ) అవునండీ. అజంజాహి మిల్లులకు గల 40 ఎకరాల మిగులు భూమిని విక్రయించడం ద్వారా రూ. 8.00 కోట్ల మొత్తం సమకూరగలదని ఆశించడమయింది.

శ్రీ ఎ నరేంద్ర:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెబుతూ దాదాపు 30 కోట్ల రూపాయలు అజంజాహి మిల్లులకు కేటాయించి తీసుకొంటున్నాము అంటున్నారు. అయితే 30 కోట్ల రూపాయలలో ఇంతవరకు ఏమైనా డబ్బు డ్రా చేసినారా, ఖర్చు పెట్టినారా? సర్ప్లెస్ ల్యాండు 40 ఎకరాలు అమ్మితే దానికి 8 కోట్ల రూపాయలు వస్తుందనీ అంచనా వేసినారు అమ్మడానికి ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చిందా? అమ్మడానికి ప్రపోజల్ పెట్టినారా? అమ్మే ప్రయత్నం ఏమైనా చేసినారా? అజంజాహి మిల్లులు తప్పనిసరిగా రిటైర్‌మెంట్ చేసుకోడానికి వాతావరణం మేనేజ్‌మెంటు ద్వారా కల్పిస్తున్నారు. అందులో ఇరకాటంలో పడి కార్మికులు అంతా కూడా వెళ్ళిపోవాలనే అటువంటి అభిప్రాయంతో కొందరు మంచిది అనుకోవడంలో ఎంతోమంది కార్మికులు ఇప్పటివరకు మిల్లునుంచి వెళ్ళిపోయినారు ఇప్పుడు ఉన్నటువంటి కార్మికులు వాళ్ళతో సతమతమవుతూ వాళ్ళకు రావలసినటువంటి గ్రాట్యుటీ, పి.ఎఫ్. మిగతా బెనిఫిట్స్ ఇవ్వడంలేదని స్పష్టంగా తెలుస్తుంది 20 వేలు 30 వేల రూపాయలు మాత్రమే ఇస్తున్నారు.

శ్రీ పి. శీరన్న - అధ్యక్షా, 130 కోట్ల రూపాయలతో దీనిని పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు మాత్రమే పంపడం జరిగింది. 40 ఎకరాల మిగులు భూమి అమ్మితే 8 కోట్ల రూపాయలు వస్తుందని అంచనా వేశారు. వచ్చే డబ్బుతో 30 కోట్ల రూపాయలు కలుపుకొని మొత్తం పునరుద్ధరించేందుకు ప్రతిపాదనలు మాత్రమే పంపడం జరిగింది. గవర్నమెంటు ఆఫ్ ఇండియా టెక్స్‌టైల్ డిపార్ట్‌మెంటు వాళ్ళు బి.ఐ.ఎఫ్.ఆర్ కు రిఫర్ చేయడం జరిగింది. అది వారి కమిటీ ఐఎఫ్‌సి కి అప్పచెప్పడం జరిగింది. టెక్నికల్ రిపోర్ట్సుకోసం అక్కి సిట్రాకు పంపడం ఫేజిబులిటీ రిపోర్ట్సు తెప్పించడం జరిగింది. అది సబ్ కమిటీలో పెండింగ్ ప్రతిపాదనలు మాత్రమే ఉన్నాయి. తప్పకుండా ఖర్చు పెట్టడానికి చర్య తీసుకోవడం జరుగుతోంది గౌరవసభ్యులు అడిగిన ప్రకారం కార్మికులలో దాదాపు చాలా మందిని 109 మందిని వాలంటరీ పథకానికి అంగీకారం తెలిపిన వారికి సెటిల్‌మెంటు చేయడం జరిగింది. మిగిలిన వర్కర్సు 896 మంది పనిచేస్తున్నారు. మిల్లు పూర్తి స్థాయిలో పనిచేయడం లేదని మీద్వారా గౌరవసభ్యులకు తెలియచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు - అధ్యక్షా, మంత్రిగారి సమాధానం నిమ్మకాయవాపులా ఉంది. అక్కడ ఏమీ లేదనే పద్ధతిలో ఉంది. 1993 సంవత్సరంలో బడ్జెటు సమావేశంలో వర్షాకాలం సమావేశంలో శాసనసభలో ఇదివరకే చర్చ జరిగింది. ఇప్పటి రోడ్లు భవనాల శాఖామంత్రిగారు శ్రీ పురుషోత్తమరావుగారి చొరవ వల్ల కొంత డబ్బు ఒక నెల జీతం ఆదుకోవడం జరిగింది. నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారు 100 కోట్ల రూపాయలతో రాష్ట్రంలోని 6 నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ మిల్లులను పునరుద్ధరించేందుకు ఒక ప్రణాళికను రూపొందించారు. వాళ్ళ సమూహాల మీద పునరుద్ధరిస్తారా ఇప్పటికి 10మంది కార్మికులు చనిపోయినారు చీమకుట్టినట్లు లేదా ప్రభుత్వానికి, వాళ్ళు చట్ట

విరుద్ధంగా లే ఆఫ్ ప్రకటించారు. ఈ శాసనసభలో చర్చ జరిగిన సందర్భంలో చట్ట విరుద్ధంగా లే ఆఫ్ ప్రకటిస్తే హైకోర్టు వాళ్లకి డైరెక్షన్ ఇచ్చింది. చట్ట విరుద్ధంగా లే ఆఫ్ ప్రకటించారు. అది సర్వైనది కాదు. కాని మళ్లీ తిరిగి [illegible] గౌరవంలేని కోర్టు అంటే ఏమాత్రం గౌరవంలేని మిల్లు యాజమాన్యం [illegible] 65మంది క్లరికల్ స్టాఫ్‌కు వేరుగా లే ఆఫ్ ప్రకటించింది. అజంజాహి మిల్లు [illegible] లోగా పునరుద్ధరిస్తారు? 120 ఎకరాల పొలం ఉంది దానిని అమ్మి మా వాటాగా తీసుకోండి మిల్లు నడపడానికి అవకాశం ఉంది అంటే కేంద్రప్రభుత్వం మీకు ఒక డైరెక్షన్ ఇచ్చిన మాట వాస్తవమా ఈ కార్మికులను ఎక్కడైనా సిస్టర్ యూనిట్స్‌లో చేర్చుకోమని డైరెక్షను 9–10 ఇచ్చారా? ఇస్తే ఎక్కడైనా చేర్చుకున్నారా? ఉ

మిస్టర్ స్పీకర్:– ఈ విషయాలన్నీ డిమాండు మీద మాట్లాడండి ఇప్పుడు ఏమి చేసారని ప్రశ్న వేయండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు.– అక్కడ 10 మంది చనిపోయారు. ఇప్పుడు వారి సమాధులమీద పునరుద్ధరిస్తారా? ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారు? ఈ లే ఆఫ్ చేసిన యాజమాన్యంపై చర్య తీసుకొని వారికి వేరే యూనిట్స్‌లో అయినా ఉద్యోగాలు చూపిస్తారా?

శ్రీ పి. వీరన్న:– శ్రీ బి. వెంకటేశ్వరరావుగారు చెప్పింది నిజమే కాని ప్రభుత్వం చర్య తీసుకోవడం లేదని చెప్పడం అవాస్తవం [illegible] విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తక్షణమే గవర్నమెంటు ఆ ఇండియాకు డి.ఓ. లెటరు వ్రాసి తద్వారా చర్యలు పునరుద్ధరించడం జరిగింది. వారు చెప్పిన ప్రకారంగా దాదాపు 2117 మంది వర్కర్సు ఉంటే వారికి వాలంటరీ రిటైర్‌మెంటు పథకంద్వారా 8 కోట్ల రూపాయలు ఇంతవరకు చెల్లించి వారికి సెటిల్‌మెంటుచేసి పంపించడం జరిగింది. మిగిలిన వర్కర్సుకు కంటిన్యువస్‌గా జీతాలు ఇవ్వడం జరుగుతున్నది. కోర్టు డైరెక్షను ఇచ్చిన ప్రకారంగా ఏమీ కదలడం లేదని చెప్పడం అవాస్తవం. లే ఆఫ్ 1–6–92 నుంచి అమలుపరచడం జరిగింది. అది 13–3–1993 వరకు నడపడం జరిగింది. ఆ తరువాత రెగ్యులర్‌గా పర్మనెంటు వర్కర్సుకు జీతాలు ఇవ్వడం జరుగుతున్నది. ఈ బదిలీ వర్కర్సుకు జీత భత్యాలు రావని గౌరవసభ్యులందరికీ తెలుసు. ఈ ప్రభుత్వం కట్టుదిట్టమైన ఆలోచనతో ఉంది. ఈ మిల్లును తప్పకుండా పునరుద్ధరించాలని ఈ ప్రభుత్వంయొక్క లక్ష్యం. ఇది తెలంగాణాలో 60 సంవత్సరాలనుంచి నడుస్తున్నటువంటి మిల్లు. దీనిని మాత్రం ఎట్టి పరిస్థితులలోను ప్రభుత్వం పోగొట్టుకొనడానికి తయారుగా లేదు. దీనిని పునరుద్ధరింప జేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– అధ్యక్షా, 100 కోట్ల రూపాయలతో దీని మెషినరీని మోడరనైజ్ చేస్తే ఇది లాభాలలో నడుస్తుంది., తిరిగి 6 వేలమందికి పని దొరుకుతుందని టువంటిది వారి అంచనా అని చెబుతున్నారు. ఈ 100కోట్లతో వారు అంచనా వేసారని చెబుతున్నారు. ఆ వేసిన అంచనా ప్రకారంగా ఆర్థిక సంస్థలనుంచి అప్పు రూపంలో నయినా ఇప్పించండి. ఈ భూమికి, 8 కోట్లు వస్తుందని మీరు చెబుతున్నారు. మీరు ప్లాటుచేసి బహిరంగవేలంలో అమ్మితే ఇంకా ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. ఆ విధంగా

అయినా చేసి ఆ మొత్తం మెషినరీని మోడర్నైజ్‌చేసి తిరిగి ఆ సంస్థను పునరుద్ధరించడానికి వెంటనే చర్యలు తీసుకుంటారా? లే ఆఫ్ ప్రకటించడంవల్ల ఆ 6 వేలమందికి ఉద్యోగాలు పోయాయి అది నిజాం రాజుకాలం నుంచి ఉంది. మీ కాలంలో కొత్త పరిశ్రమలు తెస్తామని చెబుతూ ఉండగా ఇది మూతపడటం అనేది సిగ్గుచేట్లైన విషయం. నిజాం నిరంకుశ ప్రభుత్వం నడపగలిగింది. ప్రజాస్వామ్య ప్రభుత్వం నడపలేకపోతున్నదని చెప్పడం సిగ్గుచేటని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. వీరన్న – ఇది నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషను, గవర్నమెంటు ఆఫ్ ఇండియా నిర్ణయం చేసింది కనుక వారికి శ్రీ రాఘవరెడ్డిగారు చెప్పిన ఫీలింగ్సును తెలియ జేయడానికి ప్రయత్నం చేస్తాను. ఈ సూచనలను గవర్నమెంటు ఆఫ్ ఇండియాకు తెలియ పరుస్తాము.

శ్రీ ఎన్. యతిరాజారావు (చెన్నూరు):– అధ్యక్షా, ఇది కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక పోయిందనే శాస్త్రం ఉంది. మిల్లు ఆగిపోయిందని అంటే ఉన్న భూమి అమ్మి వేస్తామని అంటున్నారు. దీని వెనకాల చాలా చరిత్ర ఉంది. ప్రస్తుతం ఆర్.అండ్.బి. మినిస్టరుగా ఉన్న శ్రీ పురుషోత్తమరావుగారు దానికి అధ్యక్షుడుగా ఉన్న కాలంలో దానిని పునరుద్ధరించే ప్రయత్నం చేస్తే దానికి ఢిల్లీలో ఉన్న కొంతమంది పార్లమెంటు సభ్యులు అడ్డు తగిలి ఆ భూమిని బజారులో అమ్మే ప్రయత్నం చేసిన మాట వాస్తవమా? కార్మికుల నోరు కొట్టి, కొంతమంది కార్మికులను చంపి ఈ విధంగా ఈ భూమిని అమ్మే ప్రయత్నం చేస్తున్నారు. దీని వెనకాల చాలా దురుద్దేశం ఉంది. దీనిలో పార్లమెంటు సభ్యునియొక్క హస్తంకూడా ఉందని నేను ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. ఆ విషయం ఏమైనా ఉంటే మంత్రిగారు తెలియజేయాలని మనవిచేస్తున్నాను. దీనిని ఎప్పటికి పునరుద్ధరిస్తారని అడుగుతున్నాను.

శ్రీ పి. వీరన్న:– నేను ఇంతకుముందే చెప్పాను. నేషనల్ టెక్స్‌టైల్ కార్పొరేషన్ వారు పునరుద్ధరింపజేయడానికి పూర్తి ప్రయత్నం చేస్తున్నారు. వారు బి.ఐ.ఎఫ్.ఆర్.కు రిఫర్ చేయడం జరిగింది. వారు ఐ.ఎఫ్.సి.ఐ.వారికి అప్పగించడం ద్వారా వారు ఫీజిబుల్ రిపోర్టు, టెక్నికల్ రిపోర్టుకోసం అని సిటా వారిని పంపించారు. వారు గవర్నమెంటు ఆఫ్ ఇండియా సబ్ కమిటీకి రిపోర్టు పంపించడం జరిగింది. అతి తొందరలో నిర్ణయం జరుగుతుందని నేను టెలిఫోనుద్వారా తెలుసుకొనడం జరిగింది. గౌరవసభ్యులకు ఎంత ఫీలింగు ఉందో అంతకన్నా ఎక్కువ మాకు కూడా ఉంది. ఎందుకంటే నేను తెలంగాణా వాడిని కనుక. ఆ మిల్లును తెరిపించడంలో ప్రభుత్వం తప్పకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొంటుంది. మా ముఖ్యమంత్రిగారు పెద్దఎత్తున పర్స్యూ చేస్తున్నారని నేను ఈ సభా ముఖంగా తెలియజేస్తున్నాను.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:– గౌరవనీయులైన మంత్రిగారు తెలంగాణా వ్యక్తిని గనుక నాకు తప్పకుండా దానిమీద గట్టి పట్టుదల ఉందని చెప్పారు. గతంలో చెన్నారెడ్డిగారి ప్రభుత్వంలో కాని జనార్ధనరెడ్డిగారి ప్రభుత్వంలో కాని సరైన న్యాయం జరుగగలదు.

అక్కడ 10 మంది చనిపోయారు. అయినా ఇప్పటివరకు ఇంకా మేము చర్యలు చేపడు తున్నామని అంటున్నారు. నిర్దిష్టంగా ఈ ఫ్యాక్టరీని ఓపెన్ చేయడానికి ఇంతవరకు మేము ఈ చర్యలు చేబట్టామని ఏమీ చెప్పలేదు. ఇది ఆందోళనకరమైన సమస్య గతంలో కూడా ఇది మూడుసార్లు చర్చకు వచ్చింది. ఇదేరకమైన హామీ ఇచ్చారు. అక్కడ పునరుద్ధరణ కోసం ఏమి చర్యలు తీసుకోవాలని కమిటీని పంపించామని అన్నారు ఆ కమిటీ ప్రభుత్వ పక్షాన పోయిందా? లేక ఒక కేంద్ర మంత్రి, పార్లమెంటు సభ్యుల తరఫున కొంతమంది ప్రయివేటు వ్యక్తులు పోయి ఎసెస్ చేశారా? ఇదేరకమైన మిల్లులలో కేరళలో కాని, కర్నాటకలోగాని నష్టాలు వచ్చినప్పటికి వాటి పునరుద్ధరణ కోసం ప్రయత్నాలు చేయడం జరుగుతున్నది. అదేస్థాయిలో మనరాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేయడం లేదనేది వాస్తవమా? చేస్తే ఏమి ప్రయత్నం చేయడం జరిగింది. అక్కడ కార్మికులనందరినీ గోల్డెన్ షేక్‌హ్యాండు అనే పేరుమీద నెమ్మది నెమ్మదిగా వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. అలాగ కాకుండా వారిని అదేరకంగా కొనసాగిస్తాము, మీ ఉద్యోగాలు ఉంటాయి. ఫ్యాక్టరీ క్లోజ్ కాకుండా చూస్తాము అనే నిర్దిష్టమైన హామీ ఇవ్వాలి పై స్థాయిలో ఉన్నటువంటి ఉద్యోగులను తీసివేయకుండా క్రిందిస్థాయిలో ఉన్నటువంటి ఉద్యోగులను తీసివేయడానికి వాలంటరీ రిటైర్‌మెంటు స్కీము ప్రయోగిస్తున్నారు అట్లాగకాకుండా మీరు ఏమి చర్యలు చేపడతారు?

శ్రీ పి. శేరన్న.– నిర్దిష్టమైన కార్యక్రమం రూపేణా ప్రభుత్వంద్వారా గవర్నమెంటు ఆఫ్ ఇండియా వారే తీసుకోవడం జరుగుతున్నది. గౌరవనీయులైన శ్రీ విజయ భాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రిగా వచ్చిన తక్షణమే 20–11–93న ప్రధానమంత్రిగారికి డి.ఓ.లెటరు వ్రాయడం జరిగింది. ప్రధానమంత్రిగారు స్పందించి ఆ డిపార్టుమెంటు వారిని పిలిచి ఎన్.టి.సి. వారిని చర్యలు తీసుకోవాలని చెప్పడంద్వారా సెప్టెంబరు 1992లో బి.ఐ.ఎఫ్.ఆర్.కు రిఫర్ చేయడం జరిగింది. ఆగస్టు 1993లో ఐ ఎఫ్.సి ఐ.వారిని ఆపరేటింగు ఏజన్సీ క్రింద అపాయింటు చేయడం జరిగింది. గవర్నమెంటు పరంగా 9–ఉ జరిగింది. గవర్నమెంటు సంస్థ కాబట్టి వారు ఈ మిల్లు ఫీజిబిలిటీ రిపోర్టు తయారు చేయడానికి పంపించడం జరిగింది. ఈవాళ ప్రధానమంత్రిగారు ఈ మిల్లును తెరిపించడానికి కట్టుదిట్టమైన ఆలోచనతో ఉన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రిగారు కూడా ఆ ఆలోచనతో ఉన్నారని ఈ సభాముఖంగా తెలియచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:– నెక్స్ట్ క్వశ్చను......8875.

శ్రీ టి. రాజేశ్వరరావు:– ఏ హామీ ఇవ్వకుండా ఎట్లాగు?

మిస్టర్ స్పీకర్:– హామీలు ఇవ్వాలంటే ఎట్లాగు.....నెక్స్ట్ క్వశ్చను.

(టి.జె.పి. గా. సభ్యులందరూ ఒకేసారి లేచారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:– యిదేమి పని. యిది ఏమీ బాగా లేదు. హామీలు ఇవ్వమంటే ఎట్లాగు? మీరు ఈ క్వశ్చనుమీద చాలా సమయం తీసుకున్నారు. 20 నిముషాలలో మూడు ప్రశ్నలు తీసుకున్నారు. 20 నిముషాలు తరువాత మూడవ ప్రశ్నలో ఉంటే ఎట్లాగు?

శ్రీ ఎ. నరేంద్ర:- ఆ ప్రశ్న మాదే. కంపెనీ తెరవడానికి సంబంధించిన ప్రశ్న. కంపెనీ పునరుద్ధరణకు ఎంత టైము తీసుకుంటారు? ఆ విషయం చెప్పమనండి.

శ్రీ పి. వీరన్న:- మిల్లు మూత పడలేదు.

శ్రీ ఎ. నరేంద్ర:- మిల్లు పునరుద్ధరణ గురించి అడుగుతున్నాను.

శ్రీ పి. వీరన్న:- మిల్లు మూత పడలేదు. యన్.టి.సి. వారు, స్టేట్ గవర్నమెంటు అన్ని విధాలా ప్రయత్నం చేస్తున్నారు. ఫుల్ ఫ్లెడ్జ్‌డ్‌గా, ఆధునీకరణ చేసి పునరుద్ధరించడానికి ప్రయత్నం చేస్తున్నారు..

(బి.జె.పి. సభ్యులు లేచారు.)

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఈ విధంగా చేయడం బాగా లేదు. రాజేశ్వరరావుగారు షీనియంట్‌గా తీసుకుంటున్నారు. యిదే వేరే ప్రశ్న. దీనికి సంబంధం లేకుండా శ్రీ బి. వెంకటేశ్వరరావుగారి అడిగిన ప్రశ్నలో డైవర్టు అయినది. లేబరు ప్రాబ్లము విషయంలో, సొల్యూషన్ తీసుకోండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నేను డైవర్టు చేయలేదు.

## HANDING OVER OF SICK INDUSTRIES TO EMPLOYEES CO-OPERATIVES

40-

*8875-Q.-Sarvasri P. Ashoka Gajapathi Raju (Vizianagaram) and B. Janardhan (Chennur):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the Government has decided to handover sick industries to employees co-operatives for their revival; and

(b) if so, the number of units handedover to such co-operatives along with labour benefitted till date?

Minister for Major Industries (Sri V. Ram Bhupal Chowdary):- (a) As a matter of policy Government would assist in the process of revival of a sick unit by Workers Co-operative.

(b) M/s. Sirsilk Limited, Sirpur has been approved by Board for Industrial & Financial Reconstruction (BIFR) for revival by Workers Co-operative alongwith a Private Interpreneur. The number of workers likely to be benefitted will be about 1000 in fist phase and 700 in second phase.

Sri P. Ashoka Gajapathi Raju:- Mr. Speaker, Sir, there is difference in the answer (a) given by the Hon'ble Minister. 'As a matter of policy Government would assist in the process of reviv;al of a sick unit by worker's co-operative.'. That is what the Minister has said. The Government of India, itself, has declared a policy of handing over to employees' co-operatives. According to this the State Government also must emulate such a policy. As far as Sirsilk Limited is concerned the taking over was initiated as per the TDP Policy at that time. You have continued. There are a large number of industries which have become sick in the State of Andhra Pradesh like rayalaseema Paper Mills, Nellimerla Jute Mills, Guntakal Spinning Mills, A.P. Cements, A.P. Steels, A.P. Scooters etc. These units even have not paid wages for the period of work. One question is will the Government pay the wages? The second question is if the managements do not come forward immediately and re-open those industries will the Government hand-over such industries to workers' co-operatives. Will the Government also see that all such industries which are made sick deliberately by the managements are handed over to the workers' co-operatives within the State of Andhra Pradesh. Whether the Minister kindly enlighten?

Sri V. Rambhupal Chowdary:- Mr. Speaker, Sir, గౌరవసభ్యులు ముందుగా ఒక విషయం తెలుసుకోవాలి. Any industry medium or large-scale industry becomes sick, as per the Companies' Act, 1956 it has to go to BIFR. ఫస్ట్ ఆప్షను ప్రమోటర్సుకు యిస్తారు. The first option will be given to the promotor. BIFR announced that any promotor can come forward. Whether new promotor can come forward or workers' co-operative. They can come forward. They will appoint one operating agency. ఒకటి తరువాత ఒకటి ఆప్షను క్లియరు అయిన తరువాత రిజెక్టు అయిన తరువాత సెకండు, థర్డ్ అయిన తరువాత థర్డ్ ప్రమోటరు-ఎంప్లాయీస్ కోఆపరేటివ్‌ను తప్పకుండా కన్సిడరు చేస్తారు. The State Government will, definitely, give preference to the workers' co-operatives.

Sri P. Ashoka Gajapathi Raju:- The Government of India has also gone on record that they will give concessions in taxes and liabilities also if the industries are taken over

by the workers' co-operatives. Will the State Government also extend such a facility as far as the State taxes are concerned in the event of taking over by the workers' co-operatives?

Sri V. Rambhupal Chowdary:- The Government has issued a G.O. extending concessions and facilities for revival of sick Industries, Even the workers' co-operatives సొస్కైటీస్ కూడా ఆ కన్సెషను కూడా యిస్తున్నారు. B.I.F.R. will give directionబి.ఐ.యఫ్. ఆర్ డైరెక్షను స్టేట్ గవర్నమెంటుకు యిస్తూ యిస్తున్నది. Already there is a G.O.Ms.No. 3191. ఆ కన్సిడరేషను ఇవ్వడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అడిగినటువంటి ప్రశ్న ఏమిటంటే – ఖాయిలా పడిన పరిశ్రమలను పునరుద్ధరించడానికి వాటిని ఉద్యోగ సహకార సంఘాలకు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం నిజమేనా? అని అడిగిన ప్రశ్నలో ఒక పరిశ్రమనే తీసుకుని ఆన్సరు వేయడం జరిగింది. రాయలసీమ పేపరు మిల్లులో ఆరువేల మంది కార్మికులు ధర్నాలు చేస్తూ, నిరాహార దీక్షలు చేస్తే తినడానికి తిండిలేక ఆకలి చావులు చచ్చారు. వారిచేత బలవంతంగా విరమింపజేశారు. వారు కూడా కోరారు. కాని కావాలని ప్రభుత్వము ఒక మిల్లును తీసుకుని మిగతా మిల్లులను ఎవాయిడ్ చేశారు. వారికి జీతాలు యివ్వడం లేదు. జీతాలు యివ్వాలని డైరెక్షను యిచ్చినా ప్రభుత్వ వాటా 27.5 శాతము ఉన్నమాట వాస్తవమేనా? దీని విషయంలో కార్మికులను అడిగారా? ఎందుకు ఎవాయిడ్ చేశారు?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అనుభవం ఉన్న సభ్యులు యిటువంటి ప్రశ్న అడుగుతారని ఆశించలేదు. రాయలసీమ పేపరు మిల్లు విషయంలో ప్రభుత్వానికి సంబంధించి ఎ.పి.ఐ.డి.సి. షేర్సు అందులో ఉన్నప్పుడు మేనేజిమెంటు అవసరం లేదు. Government's responsibility will confine only to the Government public
-30 sector units. ఎ.పి. స్కూటర్స్‌కాని, ఆల్విన్‌కాని, రిపబ్లిక్ ఫోర్జ్‌గాని వాటిని రెస్పాన్సిబిలిటీ ఉంటుంది. పే చేయాలి సేలరీస్ కాని ప్రైవేటు ఇండస్ట్రీస్‌కి మేనేజ్‌మెంట్ ద్వారానే ఆ మేనేజ్‌మెంట్‌తో ఫైట్‌చేసి వారు సేలరీస్ ససంపాదించుకోవలసిన అవసరం ఉంటుంది ఇంక ఎంప్లాయీస్ కోఆపరేటివ్ సొస్కైటీస్‌ది. మన రాయలసీమ పేపర్‌మిల్స్‌కి కూడా ఇవ్వవచ్చని చెప్పారు. ఫస్టు ఆప్షన్. The B.I.F.R. has to clear first. ఫస్టు ప్రమోటర్, అప్పుడు ఉన్నటువంటి ప్రమోటర్ అతనే కావాలని అడిగాడు. But the B.I.F.R. has rejected. సెకండ్ ప్రమోటర్‌గా వేరే గ్రూప్ అడ్వాన్స్ అయింది. వారి ప్రాసెస్ జరుగుతుంది. వారుకూడా రిజెక్టు అయిన తరువాత Government will definitely provide loan assistance of Rs. 25,000/- to the workers. గవర్నమెంటు లో అసిస్టెన్స్ ఇచ్చి మరల వారు షేర్ కేపిటల్‌గా ఇన్‌వెస్టు చేసేదానికి ఈచ్ రు.25 వేలు ఇస్తుంది. మరి ఆప్షన్ అది మనము ఇచ్చి it has go to B.I.F.R., and B.I.F.R has to confirm it.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– జీతాలు ఎగ్గొట్టింది. జీతాలు ఇప్పించండి. 50 మంది చచ్చిపోయారు. అది వాస్తవం కాదా? జీతాలు ఎగ్గొట్టిన మాట వాస్తవం కాదా?

శ్రీ కె. విద్యాధరరావు:– (చింతలపూడి):– ఎ.పి.స్టీల్స్‌లో 4 మాసాల నుండి జీతాలు రావాలి. కార్మికులకు, ఎ.పి. స్టీల్స్ యాజమాన్యం ఇవ్వాలి పబ్లిక్ అండర్‌టేకింగ్ కాబట్టి. అదేవిధంగా ఎ.పి.స్కూటర్స్ వారికి కూడా ఇవ్వాలి. ఆ సేలరీస్ ప్రభుత్వం ఎప్పుడు ఇస్తుంది? వారు జీతాలు లేకుండా బాండెడ్ లేబర్‌గా పడి ఉన్నారు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– ఎ.పి. స్కూటర్స్ జీతాలు ఇచ్చే బాధ్యత ప్రభుత్వానిది అని చెప్పాను. ఇవ్వడానికి నిర్ణయించుకొన్నారు. Cabinet has also cleared. వారి సాలరీస్ వస్తాయి. లిక్విడేటర్‌ని అప్పాయింట్ చేశారు. The liquidator will look after. A.P. Steels is not a public sector undertaking. It is an APIDC subsidiary. It is in between the APIDC and A.P. Steels. ఎ.పి.ఐ.డి.సి.కి సబ్సిడరీ ఎ.పి. స్టీల్స్.

Sri K. Vidyadhara Rao:- The APIDC is a Government Company. It is a public undertaking.

Sri V. Rambhupal Chowdary:- It is in between the APIDC and A.P. Steels. సంబంధించిన వ్యవహారం ఎ పి.ఐ.డి.సి.ని ఏదైనా ప్రభుత్వ అసిస్టెన్స్ కోరినప్పుడు ప్రభుత్వం అసిస్టెన్స్ ఇస్తుంది తప్ప – ఈవేన్ అది కూడా, ఎ.పి. స్టీల్స్, బి.ఐ.ఎఫ్.ఆర్. ముందుకి వెళ్ళింది కాబట్టి పేకేజ్ ఇప్పుడు ఉన్నటువంటి బాలాజీ స్టీల్స్....

Sri K. Vidyadhara Rao:- APIDC is a Public Sector undertaking. APIDC has got many shares in A.P. Steels.

Mr. Speaker:- Salaries are to be paid.

శ్రీ కె. విద్యాధరరావు:– మంత్రిగారిని నేను కోరేది, మీరే ఒప్పుకున్నారు. ఎ.పి.ఐ.డి.సి. ఏన్సిలరీ అని. It has got shares in A.P. Steels. ప్రభుత్వపరంగా శ్రద్ధ తీసుకోండి. ప్రభుత్వానికి బాధ్యత లేదా?

Sri V. Rambhupal Chowdary:- Let me clarify first, Mr. Speaker, Sir మూడు కేటగిరీస్ క్రింద మనము చూడాలి. ప్రభుత్వ షేర్స్ ఇన్‌వెస్ట్ మెంట్ చేసేటటువంటివి ఒకటి. గవర్నమెంటు కంపెనీలు అంటే రిపబ్లిక్ ఫోర్జ్ ఎ.పి. స్కూటర్స్, ఆల్విన్ ఇవి ప్రభుత్వం డైరక్ట్ – అదేవిధంగా ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడరీస్‌కి సంబంధించిన యూనిట్స్ – మేజ్, ఎ.పి.స్టీల్స్ ఇవన్నీ ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడరీస్‌కి సంబంధించినటువంటివి. వాటిల్లో గవర్నమెంట్, ప్రభుత్వపరంగా వారికి సేలరీస్ ఇచ్చే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఎందుకంటే దాదాపు 600 యూనిట్స్ ఎ.పి.ఐ.డి.సి. సబ్సిడరీస్, ఆ 600 యూనిట్స్‌లోచాలామటుకు సిక్ అయితే ప్రభుత్వం అన్నిటికి...

(ఇంటరప్షన్స్)

ఎ.పి.స్టీల్స్, ఎ.పి.ఐ.డి.సి.కి సబ్సిడరీ, గవర్నమెంటు డైరక్ట్‌గా ఇన్‌వాల్వ్‌మెంటు ఏమీ లేదు. గవర్నమెంటు సేలరీస్ వారికి ఇచ్చే ప్రశ్న లేదు. ఏదయినా అసిస్టెన్స్ ఇస్తే ఎ.పి.ఐ.డి.సి.కి అసిస్టెన్స్ ఇస్తుంది. ప్రైవేటు ఇండస్ట్రీస్‌కి సంబంధించి పేపర్‌మిల్స్ ప్యూరలీ ప్రైవేటు ఇండస్ట్రి. ప్రైవేటు ఇండస్ట్రీస్‌లో కార్మికులకు ప్రభుత్వం సేలరీస్ ఇవ్వడం సాధ్యం కాదు. ప్రభుత్వం ప్రైవేటు మేనేజ్‌మెంట్‌పై ప్రెషర్ బిల్డప్ చేసి వారికి నచ్చ చెప్పడం ద్వారా ఇప్పించడానికి ప్రయత్నం చేయాలి. అంతకన్నా ప్రభుత్వం చేయ గలిగింది ఏమీ లేదు.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- వారు చచ్చిపోతున్నారు. ప్రభుత్వానికి ఏమీ బాధ్యత లేదా? జీతాలు ఇవ్వవలసిన బాధ్యత లేదా? ఆ మాట చెప్పండి. ప్రభుత్వం ఏమీ చర్య తీసుకోదా? చట్టవిరుద్ధంగా జీతాలు ఎగ్గొడుతున్నారు. వారిమీద ఏమీ చర్య తీసుకోదా? దయచేసి సమాధానం చెప్పించండి. రాయలసీమ పేపర్‌మిల్స్ జీతాలు ఎగొట్టిన మాట వాస్తవం కాదా? అందులో ప్రభుత్వ వాటా 27.5 శాతం ఉన్నమాట వాస్తవం కాదా? వారికి జీతాలు ఇప్పిస్తారా, లేదా చెప్పమనండి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అక్కడ ఉన్నటువంటి మేనేజ్‌మెంట్ బకాయి ఉన్నప్పుడు ప్రభుత్వం ప్రెషర్ బిల్డప్ చేస్తుంది. అంతకన్న చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- సర్‌సిల్క్ లిమిటెడ్‌ను కార్మిక సహకార సంఘం, ఒక ప్రైవేటు పారిశ్రామికవేత్త కలిసి పునరుద్ధరించడానికి నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఇది పునరుద్ధరణ కార్యక్రమం అని చెపుతున్నారు. ఎంతమంది కార్మికులకు ఉద్యోగం కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నారు అంటే 1700 మంది కార్మికులకు, ఇందులో 1000 మందికి పునరుద్ధరణ ఇప్పుడు చేస్తాము, సెకండ్ స్టేజ్‌లో 700 మందికి పునరుద్ధరణలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెపుతున్నారు. కాబట్టి, ఈ పునరుద్ధరణ కార్యక్రమం ఏవిధంగా చేస్తున్నారో, ఆ వివరాలు దయచేసి మంత్రిగారు తెలుపుతారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- సర్‌సిల్క్ పునరుద్ధరణ కార్యక్రమం బి.ఐ.ఎఫ్.ఆర్ ఆల్‌మోస్ట్ క్లియర్ చేసింది. అది పేకేజ్ క్లియర్ అయిపోయింది. అందులో వర్కర్స్ కోఆపరేటివ్ వారి కంట్రిబ్యూషన్ అంటే వారికి గవర్నమెంటు Government have assisted them to the tune of Rs.86.30 lakhs. Rs.17.34 lakhs is equity. వారి కంట్రిబ్యూషన్ ఇది. వారి ఈక్విటీ. గవర్నమెంటు డైరెక్ట్‌గా రు17.30 లక్షలు ఈక్విటీ. Institutions and banks, Central Public Sector Undetakings - తరువాత పబ్లిక్ రు.12.99 లక్షలు, ప్రైవేటు ప్రమోటర్ వచ్చి రు.86.30 లక్షలు ఇన్‌వెస్ట్ చేయడం జరుగుతుంది. అంతేకాకుండా అదనముగా రు.60 లక్షలు ప్రమోటర్ he has to mobilise funds. ఐ.డి.బి.ఐ. నుంచి రు. 350 లక్షలు, ఐ.డి.బి.ఐ. వారికి అసిస్టెన్స్ ఇస్తుంది. ఈ పేకేజీ క్లియర్ అయి పోయింది. అగర్వాల్ అనే ప్రమోటర్‌ను వారు సెలక్ట్ చేయడం జరిగింది. ఆ ప్రమోటర్‌ను వర్కర్స్ సెలక్ట్ చేసుకున్నారు. కాబట్టి ప్రమోటర్, ఇప్పుడు మూడు అగ్రిమెంట్స్ చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది. అక్కడ ఉన్నటువంటి, కాగజ్‌నగర్ పేపర్‌మిల్స్, ఆ కంపెనీతో ఒక అగ్రిమెంటు, ఎందుకంటే వారు పవర్ అండ్ వాటర్ సప్లయి చేయాలి. అదే

విధంగా వర్కర్స్‌తో కంపెనీ అగ్రిమెంటు చేసుకోవాలి. అదేవిధంగా The company has to enter into agreement with them. పునరుద్ధరణ అవుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– ఎట్లా అవుతుందో దయచేసి చెప్పండి.

Sri V. Rambhupal Chowdary:- The B.I.F.r. has declared. The Government has agreed to give all concessions అక్కడ ఒప్పుకున్న టువంటి కన్సెషన్స్ ఇవ్వడానికి అంతా ఒప్పుకోవడం జరిగింది. Promotor is identified. వర్కింగ్ కాపిటల్ వాటిని గురించి క్లియర్‌గా అన్నీ చెప్పడం జరిగింది. ఇప్పుడు హెచ్ ఏమీ లేదు. సెప్టెంబరు 94లో ఫుల్ ఆపరేషన్‌తో ప్రొడక్షన్‌తో నడుస్తుంది.

శ్రీ ఎ. నరేంద్ర:– ఈ కంపెనీ మూతపడినప్పటినుంచి ఎంతమంది కార్మికులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఈ కంపెనీ మూతపడినప్పుడు అప్పుడు ఉండేటటువంటి ప్రస్తుతం మేనేజ్‌మెంట్, ఈ మేనేజ్‌మెంట్ ద్వారా ఎన్ని లక్షల రూపాయల ఆస్థులు బయటకు పంపబడ్డాయి దొంగతనంగా? అనేక విధాలుగా, మిషనరీని కూడా అక్కడి నుంచి తరలించబడ్డం మాట వాస్తవమా, కాదా? కంపెనీని పునరుద్ధరించేందుకు తీసుకున్నటువంటి చర్యలలో బి.ఐ.ఎఫ్.ఆర్. క్లియర్ చేసిన తరువాత ఈ కంపెనీ కోపరేటివ్ సొసైటీ బేసిస్‌తో నడపడానికి ప్రభుత్వం తరఫున కేటాయించిన సొమ్ము ఎంత?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:– బి.ఐ.ఎఫ్.ఆర్. క్లియర్ చేసిన తరువాత ప్రభుత్వ పరంగా వర్కర్స్ కోపరేటివ్‌కి రు.86.30 లక్షలు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా ప్రభుత్వపరంగా, డైరక్ట్‌గా రు.17.30 లక్షలు ఇన్‌వెస్ట్ చేయడం జరుగుతుంది. మరి ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్, ప్రమోటర్ వారి కంట్రిబ్యూషన్‌తో దాదాపు రు.5.97కోట్లతో బి.ఐ.ఎఫ్.ఆర్. ఈ స్కీమును ఫైనలైజ్ చేసి వయబుల్‌గా ఉంటుందనే ఉద్దేశముతో రికమెండ్ చేయడం జరిగింది. మరి గవర్నమెంటు నెంబర్ ఆఫ్ రిలీఫ్స్ ఇచ్చారు. వాటిని గురించి చెప్పాలంటే రెండు పేజీలు ఉంది.

Sri V. Rambhupal Chowdary:- I will pass on the information as to what incentives the Government has extended to the workers. నేను పంపుతాను. ఇంకా, అక్కడ కొన్ని వస్తువులు స్టోలెన్ చేయబడ్డాయని 9-40
చెప్పారు. కొన్ని వస్తువులు స్టోలెన్ కావడం వాస్తవమే. ఎందుకంటే దాదాపు 1700 మంది ఉ
ఉన్న ఫ్యాక్టరీలో – 1987లో ఫ్యాక్టరీ క్లోజ్ అయిన తరువాత కేవలం 37 మది స్కెలిటెన్ స్టాఫ్‌తో మానిటర్‌చేసి వాటిని కాపాడడానికి నిర్ణయించుకోవడం జరిగింది. అయితే అక్కడ పవర్ కన్‌జమ్షన్‌ను కూడా తగ్గించి కొంత పవర్ మాత్రమే వుండడంవల్ల కొన్ని వస్తువులు అపహరించిన మాట వాస్తవం. వాటిని రికవర్ చేయడానికి అక్కడ జిల్లా యంత్రాంగం అన్ని చర్యలు తీసుకొంటుంది. ఏది ఏమైనా ఇప్పుడు ఈ ఫ్యాక్టరీ పునరుద్ధరింపబడుతోంది కాబట్టి మనమంతా హర్షించవలసిన అవసరం ఉంది.

శ్రీ ఎ. నరేంద్ర:– ఇది మూసివేసిన తరువాత ఎంతమంది కార్మికులు చనిపోయి నట్లు మీ దృష్టికి వచ్చింది.

శ్రీ వి రాంభూపాల్ చౌదరి:- ఎగ్జాక్ట్‌గా ఏ కారణంచేత చనిపోయారో తెలియదు కాబట్టి ఫ్యాక్టరీ మూసివేసినందువల్ల చనిపోయారని ప్రభుత్వం నిర్ధారించలేదు చనిపోవ డానికి వేరియస్ రీజన్స్ వుంటాయి కాబట్టి కరెక్ట్ ఫిగర్ చెప్పడం సాధ్యం కాదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు (కొత్తగూడెం):- అధ్యక్షా, ఏ పి.స్టీల్స్ విషయంలో నేను అనేకసార్లు ప్రస్తావించడం జరిగింది. తమర్ని కూడా ఏ.పి.స్టీల్స్ వర్కర్స్ కలవడం జరిగింది వారికి నాలుగు నెలలనుంచి జీతాలు లేవు. ఈవేళ వారి పరిస్థితి ఎలా వుందంటే వారు పిల్లల స్కూల్ ఫీజులు కట్టే పరిస్థితి లేదు. కనీసం భోజనం చేసే పరిస్థితి కూడా లేదు. వారి పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. వారిని కాపాడవలసిన బాధ్యత, ఆ ఫ్యాక్టరీని తెరిపించవలసిన బాధ్యత ప్రభుత్వానికి లేదా? ఆ ఫ్యాక్టరీని నడిపించే బాధ్యత ప్రభుత్వం తీసుకోవడం తప్ప గత్యంతరం లేదు. లేకపోతే నేను అక్కడి గ్రామాలకు వెళ్ళే పరిస్థితి లేదు. అది నా నియోజకవర్గంలో ఉంది అందువల్ల నేను మంత్రిగారిని కోరేది ఏరకంగా అయినా ఆ ఫ్యాక్టరీని తెరిపించడానికి హామీ ఇవ్వాలి. తమరు సమాధానం చెప్పించండి. వారికి నాలుగు నెలల జీతాలు లేవు.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చుంటే సమాధానం చెపుతారు. అంతేకాని కూర్చో కుండానే మైక్ దొరికిందని మాట్లాడుతుంటే ఎట్లా చెపుతారు?

శ్రీ వి రాంభూపాల్ చౌదరి.- అధ్యక్షా, గౌరవసభ్యుల ఆందోళనను అర్థం చేసుకొన్నాను.. ముఖ్యంగా ఏ.పి.స్టీల్స్‌కు సంబంధించి ప్రభుత్వపరంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరిగింది. బాలాజీ స్టీల్స్ అనేవారితో సుదీర్ఘచర్చలు జరిపిన తరువాత డెఫినెట్‌గా ఏ.పి.స్టీల్స్‌ను రివైవ్ చేసే అవకాశం ఉండింది. కాని దురదృష్టవశాత్తూ వారు వెనక్కు పోయారు. ఇప్పుడు మరో ప్రమోటర్ ముందుకు వచ్చారు. అందువల్ల ఆ ప్రమోటర్‌కు కూడా ప్రభుత్వపరంగా సాధ్యమైనంతవరకు కన్సెషన్స్ ఇచ్చి ఫ్యాక్టరీని తెరిపించడానికి ప్రయత్నం చేస్తాం. లాస్ట్ రిసార్ట్‌గా అక్కడ ఉన్న వర్కర్స్‌కూడా వర్కర్స్ కోఆపరేటివ్స్‌గా ముందుకువస్తే వారికి ఆ యూనిట్‌ను అప్పగించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

శ్రీ వి. వెంకటేశ్వరరావు:- సేలరీస్ సంగతి చెప్పలేదు, నాలుగు నెలలో కనీసం మూడునెలల సేలరీ అయినా ఇప్పించండి....

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- పోయిన అసెంబ్లీ సమావేశాలప్పుడు గౌరవసభ్యులు చాలా వత్తిడిచేసి ఒక నెల సేలరీకూడా ఇప్పించడం జరిగింది.

**THEFT IN SIRSILK FACTORY, KAGAZNAGAR**

**41-**

*8510-Q.-Sri P. Purushotham Rao (Sirpur):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that articles worth lakhs of rupees have been stolen from the closed down Sirsilk Factory at Kaagaznagar as there was no proper security;

(b) whether the Government are in receipt of any complaints in this regard; and

(c) if so, the action taken thereon?

Sri V. Rambhupal Chowdary:- (a) Some scrap items are reported to have been stolen from the closed down Sirsilk Factory;

(b) The management have brought it to the notice of the District authorities; and

(c) District Authorities are looking into the matter.

శ్రీ వి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, మంత్రిగారు కొన్ని తుక్కు వస్తువులు మాత్రం దొంగిలించినట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇంతకుముందు నరేంద్రగారు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కొన్ని వస్తువులు దొంగిలింపబడ్డాయని చెప్పారు. నేను ఒక్కటే అడుగుతున్నాను. 1985లో ఫ్యాక్టరీ మూతపడినప్పుడు కర్మాగారంలో ఉన్న వస్తువుల వివరాలు ఒక రిజిష్టరులో నమోదుచేయబడ్డాయి. అప్పుడు నమోదు చేయబడిన వస్తువుల విలువ ఎంత? ప్రస్తుతానికి ఆ ఫ్యాక్టరీలో వున్న మెటీరియల్ ఎంతో మీరు లెక్కగట్టి చెప్పగలుగుతారా? ఇక రెండవది ఏమిటంటే పారిశ్రామిక పునరుద్ధరణ మండలి కొన్ని పేకేజెస్‌ను ఆమోదించిన తరువాత దానిని పునరుద్ధరించడానికి ఎలాంటి కార్యక్రమం తీసుకోబడలేదు. అది జనవరిలో ప్రారంభమవుతుందని గత డిసెంబరు మాసంలో చెప్పడం జరిగింది. దానిని ఇంకా ప్రారంభించకపోవడంవల్ల కార్మికులందరూ ఆందోళన పడుతున్నారు. ఇక మరొక విషయం ఏమిటంటే 1700మందికి ఉపాధి కల్పిస్తామని చెప్పడం జరిగింది. అక్కడ మొత్తం మూడున్నర, నాలుగు వేలమంది పర్మినెంట్ ఎంప్లాయీస్ ఉన్నారు. తక్కిన వాళ్లకు, అంటే రిటైర్ అయినవారికి గాని, పనిలోకి తిరిగి తీసుకోబడిన వారికి గాని పి.ఎఫ్., గ్రాట్యుటీవంటి బెనిఫిట్స్ ఎంతకాలంలో చెల్లిస్తారు?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, నేను ఆల్‌రెడీ రిప్లయి యివ్వడం జరిగింది. అయినా గౌరవసభ్యులు అడిగారు కాబట్టి మరొకమారు చెపుతున్నాను. బి.ఐ.ఎఫ్.ఆర్. ఈ ప్రాజెక్టును క్లియర్‌చేసింది కాబట్టి, సెప్టెంబరు 94 లో సర్‌సిల్క్ ఫ్యాక్టరీ ప్రొడక్షన్‌లోకి వెడుతుంది కాబట్టి ఫస్టు ఫేజ్‌లో వెయ్యిమందిని అబ్జార్బ్ చేసుకొని, సెకండ్ ఫేజ్‌లో 700 మంది కార్మికులకు కూడా ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటుంది. The employees also have agreed for it.

శ్రీ వి. పురుషోత్తమరావు:- గ్రాట్యుటీ, పి.ఎఫ్. గురించి ఏమిటి?

(సమాధానం లేదు).

## ANDHRA CEMENT COMPANY

42-

*8928-Q.-Sri K.V. Narsi Reddy(Gurajala):- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether the Government are aware of the fact that M/s. The Andhra Cements Limited, (Durga Cement Works, Vijayawada Cement Works and Visakha Cement Works) were declared as sick units and takenover by the BIFR about 3 years back;

(b) whether the employees of the Company represented to the Government alongwith local MLA Sri K.V. Narsi Reddy and Ex. MLA Sri M. Nagi Reddy for handingover of the unit to one of the bidders; and

(c) if so, the action taken by the Government thereon?

Sri V. Rambhupal Chowdary:- (a) Yes Sir.

(b) Yes Sir.

(c) The Board for Industrial & Financial Reconstruction (BIFR) have formulated a Draft Rehabilitation Scheme for the revival of the Company which is under consideration.

శ్రీ యం. పెదరత్తయ్య (ప్రత్తిపాడు):- అధ్యక్షా, ప్రస్తుతం అక్కడి కార్మికులు జీతాలులేకుండా ఉన్నారు. కార్మికులు నివసించే క్వార్టర్స్‌కు కరెంట్ కనక్షన్‌ను కూడా తీసివేయడం జరిగింది. ఈ పరిశ్రమను ఎప్పటిలోగా పునరుద్ధరిస్తారో చెపుతారా?

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా, బి.ఐ.ఎఫ్.ఆర్. డ్రాఫ్ట్ రీహాబిలిటేషన్ పేకేజెస్‌లో దీనికి క్లియర్‌చేయడం జరిగింది. 31-3-94న మళ్ళీ బి.ఐ.ఎఫ్.ఆర్. మీటింగ్‌ను ఫిక్స్‌చేశారు. ప్రభుత్వపరంగా ఇవ్వవలసిన కన్సెషన్స్ గురించి బి.ఐ.ఎఫ్.ఆర్.కు తెలియజేయడం జరిగింది. మార్చి ఎండింగ్‌లోపల బి.ఐ.ఎఫ్.ఆర్. ఫైనల్ ఆర్డర్‌ను పాస్‌చేస్తుంది. ప్రమోటర్స్‌ను, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్‌ను ఐడెంటిఫై చేయడం జరిగింది. కాబట్టి బి.ఐ.ఎఫ్.ఆర్. 31-3-94న జరిగే మీటింగ్‌లో దీని రివైవల్‌కొరకు తప్పకుండా ఫైనల్ ఆర్డర్‌ను పాస్‌చేస్తుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

మిస్టర్ స్పీకర్:- తరువాత క్వశ్చన్ నెం. 8626ను తీసుకొంటున్నాను.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- అధ్యక్షా,...

శ్రీ సి. నర్సిరెడ్డి(మక్తల్):- అధ్యక్షా, క్వశ్చన్ నెం. 8626 చాలా ముఖ్యమైంది, దానికి న్యాయం చేయాలి కాబట్టి దీనిని పోస్ట్‌పోన్ చేయమని కోరుతున్నాను. అందుకు మంత్రిగారికి అభ్యంతరం లేకపోతే మీకు అభ్యంతరమా?

మిస్టర్ స్పీకర్:- ఆయనకు అభ్యంతరం లేకపోతే నాకెందుకు?

Sri V. Rambhupal Chowdary:- If the Chair directs. I have no objection.

మిస్టర్ స్పీకర్:– మీరు డిస్పోజ్ చేయండి· నా డైరెక్షన్ ఏమీలేదు·

శ్రీ సి· నర్సిరెడ్డి:– అధ్యక్షా, నా రిక్వెస్టు మీరు అంగీకరిస్తే మంత్రిగారు అభ్యంతరం లేదంటున్నారు·

మిస్టర్ స్పీకర్:– ఈ ప్రశ్నను పోస్ట్‌పోన్ చేస్తున్నాను

(ప్రశ్న నెం· 41 (8626) పోస్ట్‌పోన్ చేయబడింది·)

**PURCHASE OF ROLLERS BY I.T.D.A. RAMPACHODAVARAM**

**44-**

*9019-Sri S. Venkateswara Rao (Yellavaram):- Will the Minister for Tribal Welfare be pleased to state:

(a) the number of rollers purchased by the Engineering Department for levelling the roads in I.T.D.A. Rampachodavaram;

(b) the amount spent on them; and

(c) the length of the roads laid by using the said rollers?

Minister for Tribal Welfare (Sri K. Bhim Rao):- (a) Two Road Rollers were purchased for levelling the Roads in integrated Tribal Development Agency, Rampachodavaram.

(b) The cost of two Road Rollers is Rs.7.47 lakhs.

(c) 35 K.Ms.

శ్రీ ఎస్· వెంకటేశ్వరరావు:– రు· 7 లక్షల 47 వేలతో కొనిన రోలర్స్‌ను 35 కి·మీ· 9–. మాత్రమే ఉపయోగించారంటే అది ఎంత దౌర్భాగ్య పరిస్థితో ఆలోచించండి· అసలు యీ ఉ రోలర్స్‌ను కొని ఎన్ని సంవత్సరాలు అవుతుంది? యీ రోలర్స్ కాకుండా ప్రైవేటు వ్యక్తుల ద్వారా రోలర్స్‌ను వాడి ఎంత సొమ్ము ఖర్చు చేశారు? తరువాత ఒక రోలర్ పనిచేయకుండా ఉన్నమాట వాస్తవమా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను·

Sri K. Bhim Rao:- The District Collector purchased one road roller on 26.6.1990 and the second one on 28.2.1991. The duration between the two is about 6 months. There was the necessity of purchasing the road rollers under RRDP. 24 roads were sanctioned in that agency and generally in the agency area R & B Rollers or even Panchayati Raj Rollers were not available. Because of non-availability of rollers it was decided to purchase rollers and the Collector was asked to

purchase the two rollers. The programme was only for two years and all the works had to be completed within those two years. Because of that reason the two rollers were purchased.

**లీలా, లక్ష్మీసరస్వతి పేపరు మిల్లువారు జీతాలు చెల్లించకపోవుట**

45–

*8715–శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):– కార్మిక, ఉపాధిశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిజామాబాద్ జిల్లాలోని లీలా, లక్ష్మీసరస్వతి పేపరుమిల్లు యాజమాన్యంవారు కార్మికులకు 4 నెలలనుండి జీతములు చెల్లించుటలేదు అనే విషయం; దానిని మూసి వేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయమై ఏవైనా విజ్ఞప్తులు అందినవా;

(ఇ) అయినచో, ఈ విషయంలో తీసికొన్న చర్య ఏమి?

కార్మిక, ఉపాధి శాఖామంత్రి (శ్రీ కన్నా లక్ష్మీనారాయణ):– (అ) అవునండీ. 26–3–1993 తేదీన మిల్లును మూసివేయడం జరిగింది. కార్మికులకు 1993, మార్చి నుండి వేతనాలను చెల్లించలేదు.

(ఆ) లక్ష్మీసరస్వతి పేపర్‌మిల్లు కార్మికసంఘం 28.4.1993 తేదీగల తమ లేఖ ద్వారా నిజామాబాద్ లోని కార్మికశాఖ అసిస్టెంటు కమీషనరుకు విన్నపం చేసుకున్నది.

(ఇ) కార్మికశాఖ అధికారులు సమావేశాలను నిర్వహించారు. అయితే, ఎట్టి ఫలితాన్ని సాధించలేదు. బోధన్‌లోని అసిస్టెంటు లేబరు ఆఫీసరు దాఖలు చేసిన క్లెయిం పిటిషనుపై కార్మికశాఖ అసిస్టెంటు కమీషనరు, రూ.33,000/–ల జరిమానాతోపాటు రూ.12.50 లక్షల మొత్తాన్ని 30 రోజులలోగా డిపాజిటు చేయవలసిందిగా యాజమాన్యాన్ని ఆదేశిస్తూ 1–9–1993 తేదీన ఉత్తరువులను జారీచేశారు. యాజమాన్యంవారు అట్టి నిర్ణీత సమయంలోపల మొత్తాన్ని డిపాజిటు చేయలేదు. మేనేజింగు డైరెక్టరునుండి రూ.33,000/–ల జరిమానాతోపాటు ఈ మొత్తాన్ని రాబట్టడానికిగాను 4–11–1993 తేదీ జరిమానాతోపాటు ఈ జరిమానాతోపాటు ఈ మొత్తాన్ని రాబట్టడానికిగాను 4–11–1993 తేదీన బోధన్‌లోని మున్సిఫ్ మేజిస్ట్రేటు సమక్షంలో పిటిషనును దాఖలు చేయడమయింది.

శ్రీ కె. రమాకాంత్ (బోధన్):– అధ్యక్షా, లక్ష్మీ సరస్వతి పేపర్‌మిల్లు నాలుగు నెలల కాలంనుంచి క్లోజర్‌లో ఉన్నది గత ఏప్రిల్ మాసం నుంచి 11 నెలల కాలం నుంచి అక్కడ వేతనాలు చెల్లించలేదు దాంట్లో పనిచేసే 600 మంది కార్మికులున్నారు. వారికి నెల ఒక్కింటికి రు 5 లక్షల 60 వేల చొప్పున యిప్పటివరకు 60 లక్షల 60 వేల రూపాయలు బకాయిలు చెల్లించవలసిన అవసరం ఉన్నది. 1993 మార్చి మాసంతో మిల్లు మూసివేయడం జరిగింది. 600 కార్మిక కుటుంబాలు కూడా రోడ్డున పడ్డాయి. అదే

విధంగా వారికి పి·ఎఫ్·కట్ చేసినది గాని, ఎల్ఐసి నుంచి కట్‌చేసినది గాని 15 నెలల కాలం నుంచి రెండు ఎమౌంట్స్ కూడా రికవర్‌చేయడం జరిగింది· దాన్ని జమచేయకుండా వారికి చెల్లించబడలేదు· అదే ప్రకారంగా జూన్‌లో 12 లక్షల 50 వేల రూపాయలు 1·9·93న జారీచేశారు· 30 రోజులలో జమచేయాలి అన్నారు· కాని ఎంతవరకూ జమచేయలేదు· అయితే వారు అక్కడ 11 నెలల కాలంగా వారు కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉన్నది· 60 లక్షల రూపాయలు వేతనాలు చెల్లించడానికి ఏమి చర్య తీసుకుంటున్నారు? మూసి వేసిన ఫ్యాక్టరీని ఎప్పుడు తెరిపిస్తారు? ఎంతలోపల తెరిపిస్తారు? కార్మికులకు జీవనాధారం కాబట్టి ఆ ఫ్యాక్టరీని ఎప్పుడు తెరిపిస్తారు? ఫ్యాక్టరీని. తెరిపించడానికి ఏ చర్య తీసు కుంటున్నారు అని నా ప్రశ్న·

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– అధ్యక్షా, యీ మిల్లును ఆల్‌రెడీ బిఐఎఫ్ ఆర్ సిక్ ఇండస్ట్రీగా గుర్తించడం జరిగింది· దీన్ని బిఐఎఫ్ఆర్, ఐ·ఎఫ్·సి· – ఏజెన్సీ నుంచి ఇదివరకు ఎనౌన్సుచేయడం జరిగింది· ఎఫ్ఐసి తరువాత కొన్ని నాలుగు ప్రైవేటు ఫ్యాక్టరీలు ముందుకు వచ్చాయి· దీన్ని తీసుకోవడానికి సుముఖంగా వున్నారు· యీ మధ్య ఐడిసి వారు చూడడం జరిగింది· దీన్ని త్వరలో ఐడిసితో ఎగ్రిమెంటుతో, బిఐఎఫ్ఆర్ నుంచి వచ్చి రీఓపెన్‌చేసే అవకాశం ఉన్నదని నేను చెపుతున్నాను· ప్రభుత్వపరంగా జీతాలు గురించి కోర్టులో సబ్‌మిట్ చేయడం జరిగిందని గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను·

ప్రకటన

Mr. Speaker:- I am to announce to the House that the cut motions to the demands for the grants for Budget 1994-95 will be received upto 5.00 p.m. on Monday, the 28th February, 1994.

సభా కార్యక్రమము·

Sri P. Ashoka Gajapathi Raju:- Speaker Sir, my Zero Hour mention relates more to you, Sir. Today in the newspapers there is a news item in Indian Express and Andhra Prabha, which amounted to the freedom of this Legislature. Under the Constitution of India this Legislature is totally free to function under the directions of Hon'ble Speaker. Sir, in today's press items it has been pubished that the Chief Minister had the audaxity to ring up the Hon'ble Speaker and chide him for allowing certain remarks to go on record. This is an interference in the legislative process. The Chief Minister, according to the press report, not only chided the Speaker, but also...

Mr. Speaker:- Are you raising it under privilege motion or under Zero Hour?

Sri P. Ashoka Gajapathi Raju:- This is Zero Hour mention, Sir. I have also given a privilege notice. You hae been disallowing everything. That is a different matter. But as per the Zero Hour. I am entitled to go on record.

Sir, the Chief Minister also questions the age of the Hon'ble Dy. Speaker by implication meaning the experience not enough to handle the Zero Hour. Such interference of the executive into the functioning of the independent body of Legislature is uncalled for. Sir, in the same press statement it is mentioned that when the pressmen contacted you, you have told them 'No comment'. They have also published that. This is nothing short of the executive trying to interfere in the affairs of the Legislature. Sir, it is on that Mr. Madhava Reddy raised regarding the dishonest charges of the Chief Minister on the floor of the House. Discretion to decide on what has to go on record and what should not go on record- is the prerogative of the Speaker and not of the Leader of the House or the Chief Minister. Sir, this part of it is uncalled for. My humble request to the Hon'ble Speaker is to uphold the traditions of this August House and not allow any executive including the Chief Minister to function in this undemocratic and autocratic fashion.

Mr. Speaker:- Now you have to take your seat.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I have also given a notice on privilege. I request you to refer it to the Privilege Committee.

Mr. Speaker:- It is disallowed. No press people asked me regarding this. Nothing has happened. I never said 'No Comment'...Nothing has happened.

10-00 ఉ శ్రీ కె. విద్యాసాగర్రావు.- అధ్యక్షా, "నన్ను ఎవరూ అడగలేదు. ప్రెస్ అడగలేదు. నేను కామెంట్ వేయలేదు' అని తమరు అన్నారు. Since two papers of repute have gone on record that you have no comment and they have also referred to the arbitrary cautioning of the Speaker by the Chief Minister, is the Chair going to take action against the concerned newspapers?

మిస్టర్ స్పీకర్:– పత్రికల వారు మీతో ఏమైనా సంభాషణ జరిగిందా అంటే టెలిఫోనిక్ టాక్ కూడా జరగలేదని చెప్పాను· నో కామెంట్ అనేది చెప్పలేదు· టెలిఫోన్‌లో మాట్లాడలేదని నేను చెప్పిన మాట వారు వ్రాయలేదు·

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ప్రెస్ వారు మిమ్మల్ని క్లారిఫికేషన్ కూడా అడిగారు·

మిస్టర్ స్పీకర్:– లేదు, నో కామెంట్స్ అనేది నేను చెప్పలేదు·

శ్రీ కె· విద్యాధరరావు:– ప్రెస్ మీద యాక్షన్ తీసుకోబోతున్నారా?

Mr. Speaker:- Whatever it may be ..... As per rules I will take action.

శ్రీ కె· విద్యాధరరావు:- హౌస్‌లో ఈ సంఘటన జరిగిన మాట వాస్తవం· డెప్యూటీ స్పీకర్‌గారు ఛెయిర్‌లో వుండగా మాధవరెడ్డిగారు మాట్లాడింది రికార్డులోకి పోకూడదు అని అన్నారు· ఈ సందర్భంగా జరిగిన విషయాలను ప్రెస్ వారు అడిగితే మీరు 'లేదు' అన్నారు· Is the Speaker or the Government going to take action against the press?

మిస్టర్ స్పీకర్:– ప్రొసీడింగ్స్ విషయంలో నన్ను ఎవరూ అడగలేదు· నేను ఏమీ చెప్పలేదు· అలాంటప్పుడు పేపర్లలో ఎలా వచ్చిందన్నప్పుడు As per rules I will take action

శ్రీ కె· విద్యాధరరావు:– అధ్యక్షా, ఇదే హౌస్‌లో అనేక సందర్భాలలో చూశాము· కుర్చీలలో కూర్చున్న మంత్రివర్యులు చేతులతో యాక్షన్ చేసి ఛైర్‌కు డైరెక్షన్స్ యిచ్చిన సందర్భాలు చూశాము· ప్రభుత్వమునకు అనుకూలంగా వున్నవే రికార్డులలోకి పోవాలి· ఇబ్బందికరంగా వుండేవి రికార్డులలోకి పోకూడదు అనుకోవడం సమంజసం కాదు·

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:– అటువంటిది జరగలేదని చెప్పాను·

శాసనసభ వ్యవహారాల శాఖామంత్రి (శ్రీ కె· రోశయ్య):– అధ్యక్షా, జీరో అవర్‌లో ఏది మెన్షన్ చేయాలి, ఏది మెన్షన్ చేయకూడదు అనే విషయంలో ఒక సాంప్రదాయం వుంది· సాంప్రదాయం పాటించకపోవడం మంచిది కాదు· ఇది జీరో అవర్‌లో రెయిజ్ చేసే అంశం కాదు· విద్యాధరరావుగారు మాట్లాడుతూ ఒక మాట అన్నారు· స్పీకర్‌గారికి, కుర్చీల్లో కూర్చున్న మంత్రులు డైరెక్షన్ యిస్తున్నారని వారన్నారు· ఏది

రికార్డులోకి పోవాలో,, ఏది పోకూడదో డైరెక్షన్స్ యిస్తున్నారు అన్న విషయానికి సంబంధించి :..

Mr. Speaker:- I have not been given any directions by the executive.....

శ్రీ కె. రోశయ్య:- ఈ ఆరోపణ చేయడం స్పీకర్ యొక్క ఉన్నతమైన స్థాయిని తగ్గించడానికి చేసే ప్రయత్నమే తప్ప మరొకటి కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- హౌస్‌లో కూర్చొని ఆ విధంగా డైరెక్షన్స్ యివ్వడం అందరూ కూడా చూశారు. ప్రెస్ వారు చూశారు.

Mr. Speaker:- Please resume your seats.....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, 'పత్రికల వారు నన్ను ఏమైనా జరిగిందా అని అడిగితే లేదు అనే మాట స్పష్టంగా చెప్పాను, అని తమరు చెప్పారు. అయినా "అబ్బెబ్బే, అట్లా కాదు" అని వారంటే ఎలా? అది రికార్డులో కూడా వుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- పత్రికల్లో స్పష్టంగా కోట్ చేసి వ్రాశారు.

Mr. Speaker:- It does not go on record.... The Speaker has unquestionable authority to run the proceedings.....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- అధ్యక్షా, బోధన్ నిజాం షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో 15 వేల ఎకరాల భూమి వుంది. 10 వేల మంది కార్మికులు ఆ భూమిలో పని చేస్తున్నారు. కానీ వారిని అక్కడి నుండి గెంటి వేయడం జరిగింది. అక్కడి పరిస్థితులు చాలా ఆందోళనకరంగా వున్నాయి ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించవలసిన అవసరం వున్నది. అక్కడి కార్మికులు జీతాలు లేక, నికృష్ట జీవితం గడుపుతున్నారు. వారు బోధన్ ఫ్యాక్టరీ ముట్టా కూర్చొని నిరాహారదీక్ష చేయడం ప్రారంభించారు. అన్ని రాజకీయపార్టీల వారితోపాటు, కాంగ్రెస్‌పార్టీ ఎక్స్ ఎం.ఎల్.ఏ ముఖ్యపాత్ర వహిస్తున్నాడు కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ యొక్క 10 వేల మంది కార్మికులకు పని కల్పించవలసిన అవసరం వున్నది. 15 వేల ఎకరాల భూమి పడావ్‌గా వుంది. సేద్యం చేస్తే ఫ్యాక్టరీకి లాభం వచ్చే పరిస్థితి వుంది. ఈ మిస్‌మేనేజ్‌మెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకపోతే 10 వేల మంది కార్మికులు నిరాహారదీక్షకు పాల్పడే పరిస్థితి వుంది. అలా దుష్ఫలితాలు ఏర్పడే పరిస్థితి వుంది. చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

చక్కెర, వాణిజ్య శాఖామంత్రి (శ్రీ పి. సాంబశివరాజు):- అధ్యక్షా, నోట్ చేసుకోవడం జరిగింది. చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, కర్నూల్‌లో, ఈ నెల 20వ తేదీ నుండి రోజూ కార్మిక వాడలపైన దాడి చేసి, మా పార్టీ కార్యకర్తలను విచక్షణా రహితంగా అరెస్టు చేస్తున్నారు. దీనికి కారణం రాయలసీమ పేపర్ మిల్ విషయంలో, అది ఆరు సంవత్సరాలుగా మూతపడి 50 మంది కార్మికులు మరణించిన దశలో, ఆత్మహత్యలు చేసుకున్న దశలో అక్కడి కార్మికులు నిరాహారదీక్షలు మొదలుపెట్టడం జరిగింది. ప్రధానమంత్రిగారు అక్కడకు వచ్చిన సందర్భంలో కార్మికులు తమ ఆకలి చావులను గురించి, మిల్లును తెరి పించడానికి గాను చర్య తీసుకోవలసిందిగా కోరుతూ ప్రధానమంత్రికి మెమోరాండం యివ్వడానికి వెళ్లిన సందర్భంలో జరిగిన విషయాలు ఆధారం చేసుకొని, విచక్షణారహితంగా లాఠీచార్జి చేసి, దౌర్జన్యానికి పాల్పడినట్లుగా కేసులు పెట్టారు. నిజంగా దౌర్జన్యానికి 10
బాధ్యులైన వ్యక్తుల మీద చర్యలు తీసుకుంటే అభ్యంతరం లేదు. నిరసన తెలపడమే 6
దౌర్జన్యం అనే పద్ధతిలో, పరాయి పాలకులు చెప్పే మాటలే వీరు కూడా చెబుతున్నారు. ఈ తరువాత జిల్లా యిన్‌ఛార్జి మంత్రిగారు అయిన చంద్రశేఖర్‌గారు, ముఖ్యమంత్రి కుమారుడు ప్రయాణం చేసే కారు మీద దాడి చేశారనే విషయం మీద కేసుపెట్టారు. ఘెరావ్ చేస్తున్న సందర్భంలో సంఘటన జరిగిన మాట నిజమే. దాన్ని మా పార్టీ నిర్ద్వంద్వంగా ఖండించింది.

Minister for Home (Sri A. Dharma Rao):- Sir, Zero Hour Business pertains to one subject that too the latest one, which is very urgent and very important.

మిస్టర్ స్పీకర్:- లేటెస్టు యిస్యూస్ మాత్రమే తీసుకోవాలి. కానీ వినకపోతే ఏమి చేస్తే బాగుంటుంది?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మేము మాట్లాడకూడదా, చెప్పకూడదా? అక్కడ ఆందోళనకరమైన విషయాలు జరిగాయి. ఆ ఘటనను మా పార్టీ నిర్ద్వంధంగా ఖండించింది. ఇటువంటి దౌర్జన్య చర్యలు మా పార్టీ అంగీకరించదు. ఆ ఘటనలో పాల్గొన్న వారి మీద కేసులు పెడితే మాకు అభ్యంతరం లేదు. దాన్ని ఆధారంగా చేసుకొని విచక్షణారహితంగా దాడులు జరపడం సమంజసం కాదు. ఆ కేసులో ఎవరెవరు వున్నారో చెబితే సరెండర్ చేస్తామని కూడా చెప్పాము. ఆ సందర్భంగా 39 మందిని తీసుకువెళ్లారు. వారు బెయిలు పైన రిలీజ్ అయినారు. 20వ తేదీ నుండి కార్మికవాడల పైన దాడి చేసి, ఆనాటి బందిపోటులను మరిపించే రీతిలో పోలీసులు వ్యవహరిస్తున్నారు. ఇదేమి అన్యాయం అని అడిగితే 'మేము చేసేది చేసేదే' అని అంటున్నారు. కర్నూల్‌లో వున్న మా పార్టీ నాయకులను కాన్‌సెంట్రేషన్ క్యాంప్స్‌లో పెడతారా? దీన్ని ఆపు చేసే విషయంలో మంత్రిగారు సమాధానం చెప్పవలసిందిగా కోరుతున్నాను. పరిస్థితి చాలా ఆందోళనకరంగా వుంది.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో సమాధానం రాదు. మీరు వేరే పద్ధతిలో నోటీసు ద్వారా రండి. మీ ఆందోళన అర్థమైంది. మరో రూపంలో రండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- విచక్షణారహితంగా దాడులు జరుగుతున్నాయి.

శ్రీ ఎ. ధర్మారావు:- దౌర్జన్య చర్యలకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోండని వెంకటేశ్వరరావుగారే చెప్పారు. అల్లర్లు, దౌర్జన్యాలకు పాల్పడిన వారి మీద తప్ప, అమాయకుల మీద ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. అటువంటివి ప్రభుత్వం సహించదని మనవిచేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో ఆన్సర్ అవసరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, బెయిలు మీద రిలీజ్ అయిన వారి మీద చర్యలు తీసుకుంటున్నారు. బయటకు వచ్చాక తిరిగి ఎందుకు అరెస్టు చేశారనేది అడుగుతున్నాను. నిన్నగాక మొన్న, 21వ తేదీ నాడు కార్మిక వాడ మీద దాడి చేసి విచక్షణారహితంగా ప్రజలకు భయకంపితులను చేసి, ఆడ మొగ తేడా లేకుండా అర్ధరాత్రి లాఠీ ఛార్జి చేశారు.

మిస్టర్ స్పీకర్:- మంత్రిగారు నోట్ చేసుకున్నారు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మైకు ఆపుచేశారు. అంటే వెళ్ళిపోవాలనా?

మిస్టర్ స్పీకర్.- చెప్పిందే చెబితే ఆన్సర్ రాదు. మీరు కూడా బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో మెంబర్. మైక్ యివ్వనంత మాత్రాన వెళ్ళిపోతాను మీరు అనకూడదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, నేను నిర్ణయాలకు విరుద్ధంగా ప్రవర్తించ లేదు. అక్కడ దౌర్జన్యకరమైన సంఘటనలు జరుగుతున్నాయి. విచక్షణారహితంగా అక్కడ వారిని చేస్తున్న అరెస్టుల విషయంలో ఆపు చేస్తారా, లేదా? మంత్రిగారిని జవాబు చెప్పమనండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి.- అధ్యక్షా, జంటనగరాలలో నీటి ఎద్దడి రోజు, రోజుకూ పెరుగుతున్నది. ప్రజల ఆందోళన చెందుతున్నారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, జవాబు చెప్పమనండి. ఇంత జరుగుతూ వుంటే జవాబు చెప్పకుండా వ్రాసి యిస్తే, ఎప్పుడో సమాధానం యిస్తారా?

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రిప్లయ్ రాదు. మీరు బిఎసి సభ్యునిగా వుండి కూడా పట్టుపడితే ఎలా?

శ్రీ ఎ. ధర్మారావు:- అరాచకత్వాలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారి మీద చర్యలు తీసుకుంటే అభ్యంతరం లేదన్నారు. అరాచకత్వాలకు దౌర్జన్యాలకు పాల్పడని ఇన్నొసెంట్ పర్సన్స్ మీద చర్య తీసుకోవడం అనేది ప్రభుత్వం సహించదు. ఇన్నొసెంట్ వారి మీద చర్య తీసుకున్న అధికారుల మీద చర్య తీసుకోవడం జరుగుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, జంట నగరాలకు నీటి ఎద్దడి అనేది రోజు, రోజుకు పెరిగిపోతున్నది. ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జలాలను తీసుకు రావడానికి రు. 640 కోట్లు కేటాయించామని గవర్నర్ ప్రసంగంలో చెప్పారు. మరి బడ్జెట్ ప్రసంగంలో ఆర్థికశాఖ మంత్రిగారు కృష్ణా నీటిని తరలించడానికి రు. 640 కోట్ల గురించి ప్రపంచ బ్యాంక్ తోటి చర్చలు కొనసాగిస్తున్నామని చెప్పారు. మరి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు (తెలుగుదేశం ప్రభుత్వం వున్నప్పుడు) 7 సంవత్సరాలు నీటి ఎద్దడి గురించి ఖాళీ కుండలతోటి ప్రదర్శనలు చేసి పోరాడారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వస్తే పోరాటం చేసి కృష్ణా నీటిని సాధిస్తాం అని గొప్పలు చెప్పారు. మరి నాలుగు సంవత్సరాలు అయినా జంట నగరాల ప్రజలకు నీటిని అందించలేని అసమర్థతతో వున్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే వున్నది కాబట్టి రు. 640 కోట్లకు క్లియరెన్స్ ఇచ్చింది. మరి మెగాసిటీ విషయంలో రు. 913 కోట్లలో కూడా దీనికి కేటా యించుకోలేదు. ఇది కేవలం ప్రపంచ బ్యాంక్‌తోని చర్చల ద్వారా తీసుకువస్తామని చెబుతున్నారు. దీనితో మాకు పూర్తి విశ్వాసం కల్పిస్తారా? నమ్మకం వున్నదా, లేదా? హైదరాబాద్ సిటీకి రోజులు 200 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం వున్నది. కానీ మా దురదృష్టం ఏమిటంటే రెండు రోజులకొకసారి 70 మిలియన్ గ్యాలన్ల నీరు మాత్రమే ఇస్తున్నారు. కృష్ణా నీటి పనులు 1990-91వ సంవత్సరంలో ప్రారంభించి 1997వ సంవత్సరంలో పూర్తి చేస్తామని ప్రణాళికను రూపొందించుకున్నారు. కానీ ఇప్పటి వరకు పని పూర్తి కాలేదు. హైదరాబాద్ సిటీకి నీరు ఇవ్వలేని ఈ ప్రభుత్వం తెలుగుగంగకు వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. ఈ బడ్జెట్‌లో రు. 60 కోట్లు కేటాయించడం జరిగింది. నాలుగు సంవత్సరాల నుంచీ ఈ ప్రభుత్వం ద్వారా కోరుతున్నాము. సంవత్స రానికి రు. 100 కోట్లు ఖర్చు పెట్టినట్లయితే 16.5 టి.ఎం.సి.ల నీరు హైదరాబాద్ సిటీకి మూడు దశలలో వచ్చే అవకాశం వుండినది. అయితే ఇప్పటికే 5.5 టి.ఎం.సి.ల నీటిని తీసుకురావడానికి కేవలం రు. 200 కోట్లు ఖర్చు పెట్టమని ప్రాధేయపడుతున్నాం. అయినా ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. కేవలం జనార్ధనరెడ్డిగారు రు. 10 కోట్లు, విజయభాస్కరరెడ్డిగారు రు. 15 కోట్లు అక్కడున్న ల్యాండ్ స్వాధీనం చేసుకోడానికి, అక్కడి జీత భత్యాలకే కొనసాగిస్తున్నారు. పనులు ప్రారంభించకపోవడం వలన హైదరాబాద్ సిటీ ప్రజలకు తగినంత నీరు లభ్యం కావడం లేదు. హిమయత్‌సాగర్, గండిపేట, ఉస్మాన్‌సాగర్ ఎండి పోయాయి. రోజుకు 70 గ్యాలన్ల నీరు అవసరమున్న సిటీలో పవర్ కట్‌తోని కూడా నీరు లేక మురికి వాడలలోని ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ట్యాంకర్స్ ద్వారా నీరు ఇప్పిస్తామన్నారు. డిస్ట్రిక్టు రివ్యూ కమిటీలో ట్యాంకర్స్‌ను పెంచలేదు. బోర్‌వెల్స్ అదనంగా ఇస్తామని చెప్పారు. వున్న బోర్‌వెల్స్ పాడయి పోతే రిపేర్ చేయలేదు. మరి పాత పట్టణంలో రంజాన్ పండుగ సందర్భంగా అక్కడున్న నీటి ఎద్దడి వలన మత కలహాలు చోటు చేసుకునే ప్రమాదం వున్నది. అక్కడున్న వ్యక్తులు

మతతత్వంతోని పని చేస్తున్నారు కాబట్టి ట్యాంకర్స్‌తో నీరు సప్లయ్ చేయకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఏమయినా అంటే పవర్ కట్, లేకపోతే ట్యాంకర్స్ లేవని, బోర్‌వెల్స్ పని చేయడం లేదని అంటారు. రిజర్వాయర్‌లో నీరు లేదంటారు. ఇదేనా సమాధానం అని అడుగుతున్నాను. ఒక దిక్కు మంత్రిగారేమో ప్రతి మీటింగ్‌లోను జూన్ వరకు పూర్తిగా నీరు సప్లయ్ చేస్తామని చెబుతున్నారు. రోజుకు 200 మిలియన్ గ్యాలన్ల నీరు అవసరం వుంటే అందులో 1/3వ వంతు కూడా ఇవ్వలేని ప్రభుత్వాన్ని ఏమనాలి?

మిస్టర్ స్పీకర్:- జె.కె. రెడ్డిగారు మాట్లాడండి. 20 నిమిషాలు చెప్పిన తరువాత కూడా మరల చెప్పడం మంచిది కాదు. బాల్‌రెడ్డిగారికి ఇచ్చినంత సమయం ఎవ్వరికి ఇవ్వ లేదు. చెప్పినదే నాలుగుసార్లు చెబుతూ వున్న సమయం అంతా తీసుకుంటే ఇక నేను ఏమీ చెప్పలేను. నరసింహారెడ్డిగారిని రిప్లయ్ చెప్పమని నేను చెప్పను. ఒకవేళ ఆయన రిప్లయ్
-20 చెబితే నాకు ఎలాంటి అబ్జెక్షన్ లేదు. బాల్‌రెడ్డిగారికి ఇచ్చినంత సమయం ఎవరికీ ఇవ్వ లేదు. చెప్పిందే 4 సార్లు చెబుతున్నారు. ఉన్న సమయం అంతా ఆయనే తీసుకుంటున్నారు I won't ask Sri Narasimha Reddy to reply. But if he replies, I have no objection.

శ్రీ ఎం. నరసింహారెడ్డి:- ఐ విల్ ఎనౌన్స్ సమ్ థింగ్. ఇప్పుడు బాల్‌రెడ్డిగారు మెగాసిటీ, తెలుగుగంగ, కృష్ణా జలాలు ఒక దానికి ఒకటి లింకు పెట్టి మాట్లాడుతున్నారు. దేనికి సంబంధం లేదు. వారికి రిప్లయి వ్రాసి పంపిస్తాను. తరువాత మెంబర్లందరికి నేను చెప్పేదేమంటే ఒక్కో మెంబరుకు 10, 10 బోర్లు చొప్పున వారి కాన్‌స్టిట్యుయన్సీలో ఎక్కడ అవసరం ఉంటే ఎక్కడ వేయదలచుకుంటే అక్కడ వేయడానికి లిస్ట్ ఇవ్వండి.

శ్రీ జె.కె. రెడ్డి (నెల్లూరు):- అధ్యక్షా, రోడ్లు, భవనాల శాఖామాత్యులకు సంబంధించిన విషయం. నెల్లూరు, ప్రకాశం రెండు జిల్లాలకు కలిపి నేషనల్ హై వే సర్కిల్ నెల్లూరులో ఉంది. రెండు జిల్లాలకు సంబంధించి ఎన్.హెచ్. 5 సూపర్ వైడ్ చేస్తున్నారు. చాలా అధ్వాన్నమయిన రహదారని పేరు పొందింది. మా దురదృష్టం ప్రభుత్వం వారు ఆ యొక్క సర్కిల్‌ను తొలగించి వేరే చోటకు తరలించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిసింది. నెల్లూరు, ఒంగోలు ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మంత్రిగారు పరిశీలించి నెల్లూరు నుంచి తొలగించడం లేదని హామీ ఇస్తే ప్రజలకు చెప్పు కోవడానికి ఉంటుంది. రేపు ప్రజలలోకి వెళ్ళి చెప్పుకోవలసిన అవసరం ఉంది. అక్కడ వారు ఆందోళన చేస్తున్నారు. జీరో అవర్ అని మంత్రిగారు అనకుండా స్పష్టంగా హామీ ఇస్తే మంచిది.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి, చెప్పారు కదా.

శ్రీ జె.కె. - మా దురదృష్టం సర్. అన్ని రంగాలలో మా జిల్లా చిన్న చూపు చూడబడుతోంది.

మిస్టర్ స్పీకర్:- అందరూ హోమీ ఇప్పించండి అంటే ఎట్లా? అందరూ ద్వజులే అసలుది మాయమయింది అన్నట్లు ఉంది.

శ్రీ జె.కె. రెడ్డి:- నీటిపారుదల రంగంలో అన్యాయం జరిగింది. అద్ అండ్ బి కూడా అన్యాయం చేయతలపెట్టింది. పురుషోత్తమరావుగారు పరిశీలించండి. సర్ వారితో ఒక మాట చెప్పించండి.

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. మీరు కూర్చుంటే వారు చెబుతారు.

శ్రీ టి. పురుషోత్తమరావు:- నోట్ చేసుకున్నాను.

శ్రీ జె.కె. రెడ్డి:- హోమీ ఇవ్వండి. సర్ నోట్ చేసుకుంటే కాదు.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో హోమీలు ఉండవు. వేరే నోటీసు ఇవ్వండి. ఇంతకు ముందు విద్యాసాగరరావుగారు అడిగారు. ఏ రూపంలోనయినా రమ్మని చెప్పాను. ఎక్కువ తెలిసిన వాళ్ళకు ఏమీ చెప్పలేము.

శ్రీ జె.కె. రెడ్డి:- నరసింహారెడ్డిగారు రిప్లయి చెప్పలేదు. మేము లేనిది కోరలేదు.

మిస్టర్ స్పీకర్:- డెఫినెట్లీ టేక్ యాక్షన్. రెండుసార్లు ఉండదు. మీరు కూర్చోండి. దయచేసి కూర్చోవాలి. He will look into the matter and definitely take action. Please resume your seat. నేను సమాధానం చెప్పండి అనను. చెప్పించను. వారు చెబుతున్నా వద్దు అంటున్నాను. వారేమో చెబుతున్నారు వినండి.

శ్రీ టి. పురుషోత్తమరావు:- నోట్ చేసుకున్నాను.

Sri Mohd. Virasat Rasool Khan (Charminar):- Sir, the Government of Andhra Pradesh is claiming that they are spending a lot of money on modernisation of police force, such as for purchase of Special Equipment for forensic laboratories, for wireless sets, for purchasing new Maruthi Vehicles, for creating new force like Grey Hounds and Commandos etc., etc., etc.,

Sir, it is really unfortunate, that in all Police Stations Telephone Connections have been disconnected due to non-payment of Telephone Bills. Suppose, if a crime is committed in twin cities, it is taking more than half-an-hour

time to inform it to the concerned Police Station. For example, Sir, if we have to dial to Police, we have to dial the No. 230191. First of all, it will be engaged. After repeated dialing if you get the connection, you will get the response, and the operator from that side will say - "Police Exchange". Suppose, if you ask the operator to give connection to Begum Bazar Police Station, the operator will get you connection to Begumpet Police Station. Sir, in the same way, instead of Habibnagar you will get Hayatnagar and for Chandrayana gutta you will get Charminar. Sir, suppose, after lot of dialing if you get direct telephone connection, the telephone will the engaged.

Sir, it is really unfortunate, that all the direct telephone connections of all the police stations in the twin cities have been disconnected for non-payment of telephone Bills. I hope the Home Minister will not say - "Yes I noted". Atleast in this case, he will understand and say as to why the telephone connections in the police stations in twin cities have been disconnected.

Mr. Speaker:- The most unfortunate thing is how the Home Minister can answer for all the things. I do not understand.

Sri Mohd. Virasat Rasool Khan:- Sir, all the police stations come under the Home Department and the Hon'ble Minister for Home is sitting here. Sir, the unfortunate thing is that all the DCPs, ACPs, Commissioners, DIGs and DGPs have got free telephones in their offices. But the police stations do not have the direct telephone connections. After a crime is committed, atleast it is taking half-an-hour to inform the concerned police station. It is very very important.

శ్రీ ఎ. ధర్మారావు:- ఎకానమీ మెజర్స్ క్రింద హోమ్ డిపార్టుమెంటు, పోలీసు డిపార్టుమెంటు మెయిన్‌టెయిన్ చేస్తున్న మాట నిజమే. ముఖ్యమయిన వాటికి డైరెక్టు కనక్షన్స్ అవసరమే. డిస్‌కనెక్టు చేసినవి ఉంటే చూసి వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్ (నర్సంపేట):- అధ్యక్షా, ఇది రెవిన్యూ మినిష్టరుగారికి సంబంధించిన సమస్య. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం, గచ్చిబౌలి ఏరియా ఉంది.

అక్కడ అంజయ్యనగర్ కాలనీ గవర్నమెంటు వారు కట్టించారు. కొన్ని వందల ఇళ్ళు క్లాస్-4 వాళ్లకు కట్టించబడ్డాయి. కాని వాటిలో కొద్దిమంది మాత్రమే ఉంటున్నారు. కొంతమంది మధ్యదళారీలు కొన్ని అమ్ముకున్నారు. గత 20 సంవత్సరాల నుంచీ అక్కడ ఆశ్రయం ఏర్పరచుకుని ఉన్న వారు ఉన్నారు. రెవిన్యూ డిపార్టుమెంటు వారు ఎం.ఆర్.ఓ గారు వారినందరినీ ఖాళీ చేయమంటున్నారు. గుండాలు మరొక వైపు నుంచి వత్తిడి చేస్తున్నారు. అక్కడి ప్రజలు కోరేది ఏమంటే ఎవరయితే అక్కడ ఇండివిడ్యుయల్‌గా ఇచ్చారో వాళ్ళు అక్కడ వచ్చి ఉంటే ఫర్వాలేదు కాని అక్కడ మధ్యదళారీలు చేస్తున్న మోసాలకు అవకాశం ఇవ్వకుండా ఉండడానికి నిజమైన అర్హత కలిగిన వాళ్ళు ఎవరయితే ఉన్నారో మాకు ఇళ్ళు వేయండి అని వారు అడుగుతున్నారు. ఒకవేళ అలాట్ చేయకపోతే ప్రత్యామ్నాయంగా వారికి స్థానం చూపించమంటున్నారు. ఎస్.సి., ఎస్.టి., బి.సి.లు, ముస్లిం మెనారిటీలు ఇళ్ళు లేని నిరుపేదలు చాలా మంది 60 రోజులు నుంచి శేరి లింగం పల్లి మండల కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నారు. పరిస్థితి చాలా ఉద్రిక్తంగా 10-30 వున్నది. ఈ విషయంలో ఎం.ఆర్.ఓ.గారు స్పందించి 600 మందికి సర్వే నెంబరు 135లో ఉ. ప్లాట్స్‌ను అలాట్ చేసి ఇళ్ళు కట్టాలని రెకమెండ్ చేయడం జరిగింది. కలెక్టర్ ఈ విషయంలో ఎంత త్వరగా చర్య తీసుకుంటే అంత త్వరగా పూర్తి అవుతుంది. దయచేసి మంత్రిగారికి విజ్ఞప్తి చేసేది ఏమంటే వెంటనే చర్య తీసుకుని కలెక్టర్ త్వరగా దానిని పరిష్కరించి ఎం.ఆర్.ఒ.గారు రెకమెండ్ చేసిన ప్రకారంగా ఇళ్ళు కట్టించి ఇవ్వడం మంచిది. ఇప్పుడున్న ఇళ్లలో ఒరిజినల్ మైనారిటీస్‌కు రాని పక్షంలో ఇప్పుడు నివశిస్తున్న పేదలకే వారి పేరున రీ అలాట్ చేయండి. ఈ విషయంలో తగు హామీ మంత్రిగారు ఇవ్వాలని కోరుతున్నాను.

రెవిన్యూ శాఖామంత్రి (శ్రీ కె. రాంరెడ్డి):- అసెంబ్లీ సెషన్ లోపలే ఒక మీటింగ్ పెట్టి ఆ మీటింగ్‌కు వారిని కూడా ఆహ్వానించి డిస్కస్ చేసి సాల్వ్ చేస్తాము.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- కరీంనగర్ జిల్లాలోని 23 మండలాల్లో జనవరి, ఫిబ్రవరి నెలలో సాగునీటి సంగతి దేవుడెరుగు కానీ కనీసం మంచి నీరు చేద బావులలోను, మున్సిపాలిటీ, పంచాయత్లు త్రవ్వించిన బోర్‌వెల్స్‌లోను నీరు లేదు. శాశ్వత మైన కరువుకాటకాలకు నిలయమై పోయింది. వీటి గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఎస్.ఆర్.ఎస్.పి. ఫ్లడ్‌ఫ్లో కెనాల్ జూన్ 30వ తేదీన గౌరవనీయ ప్రధానమంత్రి శంకుస్థాపన చేసిన కాలువను మెట్ట ప్రాంతం గుండా పోవాలని ప్రజలు ఆందోళన చేస్తున్న విషయం తమరికి కూడా తెలుసు. అక్కడి నుంచి వేల మంది ప్రజలు వలస పోతున్నారు. వీరి గురించి ప్రభుత్వం వెనువెంట స్పందించి మెట్ట ప్రాంతం అయిన 23 మండలాలకు నీరు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె. రాంరెడ్డి:- నోటు చేసుకున్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (వినుకొండ):- అధ్యక్షా, నా నియోజకవర్గం వినుకొండ టౌన్‌లో విష్ణుకొండ నగరి వున్నది. అది రేపల్లె ప్రాంతానికి చెందిన నా తోటి

శాసనసభ్యురాలు సీతారామమ్మ ప్రాంతమే. అక్కడ 20 రోజుల క్రితం గల నెల 23-1-94న తెల్లవారుజామున చెరకుపల్లి గ్రామానికి చెందిన దాసరి రమేష్ భార్య కనకదుర్గ గౌరవ కుటుంబానికి చెందిన వాళ్ళు, నా నియోజకవర్గంలో బ్రతుకుతెరువు కోసం వచ్చి భార్యా భర్తలు ఇరువురు సుఖంగా కాపురం చేసుకుంటున్న తరుణంలో ఒక నరరూప రాక్షసుడు గత కొన్ని మాసాలుగా కజిన్ నరసమ్మ ఇంటిలో వుండి బలాత్కరించడం జరుగుతూ వున్నది. ఈ విషయం ఆ అమ్మాయి చుట్టు ప్రక్కల వారికి, భర్తకు కూడా చెబుతూ వస్తున్నది. ఒకరోజున ఈ అమ్మాయి బహిర్భూమికి వెళ్ళినప్పుడు 23వ తేదీ రాత్రి ఆ అమ్మాయిని మానభంగం చేశాడని తెలిసింది. నన్ను మానభంగం చేశాడని ఆ అమ్మాయి భర్తతోను, చుట్టు ప్రక్కల వారితోను చెప్పి ఏడ్చింది. నర్సయ్య మానభంగం చేశాడు, నర్సయ్య అక్క ప్రోత్సహించిందని చెప్పినప్పుడు మరుసటి రోజు 24వ తారీఖున అక్కడున్న నూదెండ్ల మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుర్రపునాయుడు పాలెం సొసైటీ ప్రెసిడెంట్ చెన్నయ్య అనే తెలుగుదేశం పార్టీ కార్యకర్త 24వ తారీఖున వాళ్ల అధ్యక్షుడు గుంటూరు వస్తున్నారని ప్రయాణమై వెళ్లబోయే సమయంలో జండా కట్టుకున్న జీపుతో ఆ ఇంటి ముందుక వచ్చి తనతో కూడా బాలయ్య అనే తెలుగుదేశం నాయకుడు అలాగే హనుమయ్య అనే ఇంకో నాయకుడిని వెంటబెట్టుకుని వచ్చి 'ఏమిరా, నా బావమర్ది గురించి మాట్లాడావట, ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ వుండి మా కుటుంబం మీద చెబుతావా? ఇది బైటకు వచ్చినా, పోలీసు రిపోర్టు ఇచ్చినా, నిన్ను అంతు చూస్తా' నని బెదిరించి నాలుగు దెబ్బలు కొట్టి, ఆ అమ్మాయి మానభంగం జరిగిందని లోపల కుళ్ళి, కుళ్ళి ఏడుస్తూ వుంటే బండబూతులు తిట్టి ఆ మానభంగం చేయబడిన అమ్మాయి భర్తతోటే వాడు కాళ్ళు పట్టించుకుని, దౌర్జన్యం చేసి వెళ్ళిపోయిన సంఘటన వినుకొండ పట్టణంలో సంచలనం సృష్టించింది. ఆ తరువాత ఆ అమ్మాయి మరణించింది.

మిస్టర్ స్పీకర్:- బ్రీఫ్ చూడండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఇది ఒక మహిళా శాసనసభ్యురాలి నియోజక వర్గం విషయంలో తెలుగుదేశం పార్టీ దురాగతాలు జరిపిన విషయంలో, ఒక మహిళ దారుణంగా చంపబడింది. అంటే ఆ అమ్మాయి ఎలా చంపబడిందనే ఫోటోలు తమరికి పంపిస్తాను. ఎంత దారుణంగా చంపబడిందో, ఈ ఫోటోలు చూస్తే తమరికే అర్థం అవుతుంది. మొత్తం శరీరం అంతా కాలిపోయి చచ్చిపోయింది. పోలీసు రిపోర్టు ఇచ్చినప్పుడు నాకు తెలిసినప్పుడు నేను వెళ్ళాను. అక్కడ తెలిసిందేమంటే మరుసటి రోజు వాళ్ళే లోపలకు వచ్చి ఆ అమ్మాయి గొంతు పిసికి కిరసనాయిల్ పోసి చంపారని చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకుందని కొన్ని వర్గాలు చెబుతున్నాయి. ఏది ఏమయినా ఈ విధంగా జరిగిన దానికి నేను వెంటనే హోం మంత్రిగారికి, ముఖ్యమంత్రిగారికి చెప్పడం జరిగింది. వారు వెంటనే స్పందించి నర్సయ్యను అరెస్టు చేశారు. సి.బి.సి.ఐ.డి. విచారణ చేయించమని అడిగితే అంగీకరించారు. బి.సి. నాయకులు అందరు ఉద్యమం చేశారు. బాలాగౌడ్ వాళ్ళంతా వచ్చారు. దురదృష్టం ఏమిటంటే ఆ ప్రాంతానికి చెందిన మహిళా శాసనసభ్యురాలు సీతారామమ్మ కానీ, తెలుగుదేశం పార్టీ వారు కానీ పేపర్లో చూసి కూడా ఆ ప్రాంతాలకు రాలేదు. సానుభూతి చూపించలేదు. అధ్యక్షా, ఈ సంఘటన

ఫోటోలు, బి.సి. నాయకులు పెట్టిన రిప్రజెంటేషన్స్ మీద 200 మంది మహిళలు సంతకాలు పెట్టిన కాగితాలు తెలుగుదేశం పార్టీ నాయకుడు ఎన్.టి. రామారావుగారికి, సి.పి.ఐ. నాయకుడు నాగేశ్వరరావుగారికి, సి.పి.ఎం. నాయకుడు బోడేపూడి వెంకటేశ్వర రావుగారికి, బిజెపి. నాయకుడు విద్యాసాగరరావుగారికి, మస్కతి అందరికి కూడా నేను పోస్టులో పంపించాను. కొంతమందికి నా పి.ఎ. ద్వారా ఇంటికి స్వయంగా పంపించాను. ఇంతకు ముందే తమరి ముందు నాగేశ్వరరావుగారిని అడిగాను. కాగితాలు అందిన మాట వాస్తవం అని, ముఖ్యమంత్రిగారికి కూడా ఉత్తరం రాశాను అన్నారు. చాలా సంతోషం. ముఖ్యమంత్రిగారు ఈ విషయంలో సి.బి.సి.ఐ.డి. విచారణ పెట్టారు. వాళ్లను అరెస్టు చేశారు. ఆ ఇన్సిడెంట్ మానక ముందే 20 రోజులు కాక ముందే మొన్న ఉదయం తెల్లవారుజామున మరల నూదెండ్ల మండలంలో కొలకనూరు గ్రామంలో దూదేకులకు చెందిన మస్తాన్ భార్య అదంబీ అనే 20 సంవత్సరాల స్త్రీని, ముగ్గురు పిల్లల తల్లిని...

మిస్టర్ స్పీకర్:- టైమ్ చూడండి అమ్మా.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, టైమా? అమరావతి సంఘటన మీద గంటల తరబడి అసెంబ్లీలో గొడవ చేస్తున్నారు. తమరు ఆ సీటులోనే వున్నారు. వీళ్లంతా అమరావతి సంఘటన పార్లమెంట్‌కు తీసుకువెళ్లిన సంఘటన పేపర్లో చూశాము. ఒక మహిళా శాసనసభ్యురాలిగా నా నియోజకవర్గంలో ఇద్దరు మహిళలను తెలుగుదేశం కిరాతకులు మానభంగం చేస్తే, అన్నగారి చిట్టి తమ్ముళ్లు మానభంగం చేస్తే టైమ్ చెబుతారు ఏమిటి? నా గుండెమంట ఆవేదనను చెప్పుకోనియ్యండి.

మిస్టర్ స్పీకర్:- వినాలి. టైమ్ అన్నప్పుడు టైమ్ చూసుకుని మాట్లాడాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ఆ ఊరిలో నేను ఇప్పుడు అడుగు పెట్టలేదు. కొలకలూరి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కిరాతకుడే మరల ఒక అమ్మాయిని మూడు రోజుల నాడు మానభంగం చేశాడు. జనరల్ ఆసుపత్రికి వెళ్లి చూసి వచ్చాను. ముఖ్యమంత్రిగారి దృష్టికి, హోమ్ మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చాను.

మిస్టర్ స్పీకర్:- నా ద్వారా వారు వింటారు. వారు సమాధానం చెబుతారు. అర్థ గంటా, గంట తీసుకుంటే ఎలా? ఇదంతా లా అండ్ ఆర్డర్ మీద చర్చకు వచ్చినప్పుడు చెప్పండి. చీఫ్ విప్పే జీరో అవర్‌లో ఇంత సమయం తీసుకుంటే మిగతా వారికి ఏమి చెబుతారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- కనుకదుర్గ కేసులో తగు చర్య తీసుకుంటు న్నందుకు ముఖ్యమంత్రిగారికి, హోమ్ మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 10-ఉ.
ఇక్కడ చీఫ్ విప్ కాదు. జీరో అవర్ కాదు. రూల్స్ కాదు. మాట్లాడుతున్నది వినండి.

మిస్టర్ స్పీకర్:- జీరో అవర్‌లో రూల్ ప్రకారం మాట్లాడండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఇందాక అంతసేపు వారు మాట్లాడితే మీరు ఏమి చేశారండి? ఇద్దరు మహిళల మర్డరు గురించి, మానభంగాలు చేయబడిన బలహీనవర్గాలకు చెందిన మహిళల గురించి చెప్పుతుంటే, బలహీనవర్గాల మీద ప్రేమ కారిపోతున్నది అని చెప్పే వాళ్లకు, మాన, ప్రాణాలకు రక్షణ లేదు ఈ ప్రభుత్వంలో అని ఘోషించే వాళ్లను నేను అడుగుతున్నాను - ఎందుకు, ఈ ప్రతిపక్షం వాళ్లు, మిత్రపక్షాల వారు నేను ఉత్తరాలు వ్రాసినా చలించలేదు, నా నియోజకవర్గానికి వచ్చి ఎందుకు సందర్శించలేదని, ఎందుకు సానుభూతి చెప్పలేదని. అదే ఆనాడు అమరావతి విషయాన్ని పార్లమెంట్ దాకా తీసుకొనివెళ్లాడే. ***

Mr. Speaker:- It does not go into the record.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ***

మిస్టర్ స్పీకర్:- అవి అన్నీ రికార్డులోనికి పోవు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- మాకు అధికారం ఉంది కాబట్టి, ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించింది కాబట్టి, మా ముఖ్యమంత్రిగారు స్పందించారు కాబట్టి మేము వెంటనే.....

మిస్టర్ స్పీకర్:- *** పేరు తీసి చెప్పినది రికార్డులోకి పోదు. సమావేశం సక్రమంగా జరిపించవలసిన రెస్పాన్సిబిలిటీ గవర్నమెంట్ మీద ఉంది. మీరు చెప్పిన తరువాత హోమ్ మినిష్టర్‌గారు చెప్పుతారు. మీరు కూడ ఈ విధంగా క్వశ్చన్స్ నడవవద్దు, డిమాండ్స్ నడవవద్దు అని అంటే నేనేమీ చేయలేను. మీకు నేను టైనింగ్ ఇవ్వదలచుకోలేదు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా ... వినండి ... వాళ్లు మళ్లీ ఆరోపణలు తీసుకొని వచ్చి, ఇష్టం వచ్చినట్లుగా స్టేట్‌మెంట్లు ఇవ్వడం కాదు. నేను వాస్తవ రూపంలో చెపుతున్నాను. ఒక నియోజకవర్గ శాసనసభ్యురాలిగా ఇద్దరు మహిళలకు జరిగిన అన్యాయం గురించి చెప్పుతున్నాను.....

మిస్టర్ స్పీకర్:- ఇప్పుడు మీరు ఆగుతారా లేక నేను.....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- తెలుగుదేశం నాయకులకు నా నియోజకవర్గమే దొరికిందా? ఎవడి పెళ్లాన్నో ఎత్తుకొనివెళ్లడానికి, ఎవడి పెళ్లాన్నో రేప్ చేయడానికా నా నియజకవర్గమే తేరగా దొరికిందా? నేను ఎంతో ఆవేదనతో చెప్పుతున్నాను అధ్యక్షా... ఈ ప్రభుత్వం ద్వారా నేను నా నియోజకవర్గాన్ని అభివృద్ధిపరచుకొంటున్నాను. వెనుకబడిన ప్రాంతమైన నా నియోజకవర్గంలో నేను ఎన్నో మంచి కార్యక్రమాలు చేసుకొంటూంటే, ఈ విధంగా స్త్రీల మీద అత్యాచారాలు చేస్తున్నారు.....

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఇక లాభం లేదు.... యాక్షన్ అని అనాలి ... హోంమినిస్టర్ విల్ రిప్లై ... మీరు కూర్చోండి ... మీరు కూర్చోండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- నేను లెటర్స్ వ్రాసినా, ఫోటోలు పంపించినా, నా నియోజకవర్గానికి వాళ్లు ఎందుకు రాలేదని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- చీఫ్ విప్ అలా మాట్లాడితే ఎలా? మీరు కూర్చోవాలి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- వాళ్ల నాయకుడు చేసిందే వాళ్ల తమ్ముళ్లు అనుసరిస్తున్నారు.

మిస్టర్ స్పీకర్:- *** అన్నదానిని రికార్డుల నుండి తొలగిస్తున్నాను ... మీరు *** పేరు పెట్టి పొడిగించి మళ్లీ మీరే ఎందుకండి.... మీరు హోమ్ మినిష్టర్‌కు చెప్పండి యాక్షన్ తీసుకొంటారు....

(ఈ దశలో శ్రీ కె. విద్యాధరరావు, శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు మరియు శ్రీ బి. వెంకటేశ్వరరావు లేచి నిలబడి ఉన్నారు)

మీరు (శ్రీమతి నన్నపనేని రాజకుమారినుద్దేశించి) అందరి పేరు తీసి, వారందరు మాట్లాడటానికి అవకాశం ఇచ్చారన్నది వాస్తవం.

శ్రీ ఎ. ధర్మారావు:- జరిగిన ఇన్సిడెంట్ మీద ప్రభుత్వం తగు చర్య తీసుకొంటుంది

(ఈ దశలో శ్రీ కె. విద్యాధరరావు లేచి మాట్లాడడానికి ప్రయత్నిస్తుండగా...)

మిస్టర్ స్పీకర్:- నేను మిమ్మల్ని ఆన్సర్ ఇవ్వమనలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- నా పేరు ఎత్తింది కాబట్టి నేను చెప్తున్నాను.

మిస్టర్ స్పీకర్:- (శ్రీమతి నన్నపనేని రాజకుమారినుద్దేశించి) మీకు ఇచ్చిన జీరో అవర్‌ను జీరో అవర్‌గా వాడుకోమంటే, మీరు ఒకటి రెండు, రెండుకు మూడు ఎత్తితే, మీకు ట్రైనింగ్ ఇచ్చేందుకు రాలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అక్కడ అంతసేపు ఎందుకు ఇచ్చారండి?

మిస్టర్ స్పీకర్:- నేనే అంటున్నా *** ఏదో జరిగింది అనే భావన ఏది అయితే చెప్పారో అది అంతా రికార్డుల్లోకి పోదని చెప్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ....

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ఇంకా ఎంతసేపు మాట్లాడుతారండీ. మీరు కూర్చోండి. జీరో అవర్‌లో పేర్లు తీసుకొని, టైమ్‌ను పొడిగించి, విధి లేకుండా వేశారు అని మళ్లీ చెప్పు తున్నాను. మీరు ఇచ్చిన నోటీసు ముట్టకపోవచ్చు. నోటీసు ముట్టినా వారు ఏమి చేస్తారు? వారికేమి సంబంధం ఉంటుంది? హోమ్ మినిస్టర్ విల్ టేక్ యాక్షన్. పేర్లు తీసి మళ్లీ మొదలు పెట్టించారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఓహో...

మిస్టర్ స్పీకర్:- ఓహో లేదు, ఆహా లేదు ... మీరు కూర్చోండి. మీరు పేర్లు తీసారు కాబట్టి రూల్ ప్రకారం వాళ్లకు ఇవ్వాలి. మీరు ఒకసారి రూల్ పుస్తకం చదువు కోండి. మిమ్మల్ని పేర్లు ఎవరు తీయమన్నారు? మీకు అర్థం కాదమ్మ ... నేను ఏమి చెప్పాలి? రూల్స్ పుస్తకం పంపుతాను... కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ....

మిస్టర్ స్పీకర్:- మీకు లెటర్ ఇచ్చాను అని చెప్పింది కాని మీ పేరు తీయలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ***

(Interruptions)

Mr. Speaker:- I do not allow all these things.

Sri K. Vidyadhara Rao:- Why Sir? She made an allegation against us. అధ్యక్షా, ఆ సంఘటనతో తెలుగుదేశం పార్టీకి ఏ రకమైన సంబంధం లేదని చెప్పి మేము స్పష్టంగా ప్రకటన చేయడమే కాకుండా, అనేక రకాలైన కరపత్రాలను కూడ రిలీజ్ చేయడం జరిగింది.

(శ్రీమతి నన్నపనేని రాజకుమారి అభ్యంతరం చెప్పుతూ ఉండగా తెలుగుదేశం పార్టీ గౌరవసభ్యులు శ్రీ బి. సత్యనారాయణమూర్తి, మరియు శ్రీ యం.పెద్దరత్తయ్యలు కూడా అభ్యంతరం తెలియజేయసాగారు)

మిస్టర్ స్పీకర్:- (శ్రీమతి నన్నపనేని రాజకుమారినుద్దేశించి) కనీసం మీరు అయినా కూర్చోవాలని చెప్పాను కదా! వాళ్లను కూర్చోమని మీరు అనలేదు.

(శ్రీ ఎ. రాంబాబు లేచి మాట్లాడటానికి ప్రయత్నించారు)

నేను ఏమి చేయాలి? జీరో అవర్‌లో పేరు తీసారు. ఇబ్బంది పెట్టి పాడేశారు.

శ్రీ కె· విద్యాధరరావు:- అధ్యక్షా, కనుకదుర్గను హత్య చేసిన నేరస్థులను వెంటనే···

మిస్టర్ స్పీకర్:- మీరు సమాధానం చెప్పే పని లేదు·

Sri K. Vidyadhara Rao:- She has made an allegation against the TD Party where they are in themselves involved in it. అధ్యక్షా··· కనకదుర్గను హత్య చేసిన నేరస్థులను వెంటనే అరెస్టు చేయాలని ఒక డిమాండ్‌తోనూ, తెలుగుదేశంపార్టీకి ఎటువంటి సంబంధం లేదని, చర్య తీసుకోవాలని చెప్పుతూ మేము కరపత్రాలు వేయడం జరిగింది· అందులో మేము డిమాండ్సను స్పష్టంగా చెప్పడం జరిగింది· "కుల రాజకీయాలను ఖండించండి", "శవ రాజకీయాలను ఆపండి", "పోలీసులు వెంటనే అనుమానిత నిందితులను విచారించి, కఠినమైన శిక్ష విధించండి" అని మేము ఆ రోజే కరపత్రాలను విడుదల చేయడం జరిగింది· రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి ఏ విధంగా ఉందో, మహిళలకు ఈనాడు రక్షణ లేదంటూ ఆమే స్పష్టంగా చెప్పింది· ఒక ప్రభుత్వ ఛీఫ్ విప్ ఆ విధంగా ····

(Interruptions)

I am not telling it, she has said. అధికార పార్టీ చీఫ్ విప్పే ఈ రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని చెప్తుతుంటే ఈ రాష్ట్రంలో పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో అద్దం పట్టినట్లుగా ఉంది· ఈ ప్రభుత్వం వారిది, అధికారంలో ఉంది కాంగ్రెస్ పార్టీ· వారి పార్టీ చీఫ్ విప్పే జీరో అవర్‌లో ఆ విధంగా ఆరోపణలు చేస్తూ, తెలుగుదేశం పార్టీ శవ రాజకీయాలను నడుపుతున్నదని అనడం ఎంతవరకు సమంజసమని నేను డిమాండ్ చేస్తున్నాను·

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు 'షేమ్' అన్నారు·)

మరొకసారి డిమాండ్ చేస్తున్నాను – మీకు ధైర్యం ఉంటే, మీకు చిత్తశుద్ధి ఉంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ ఆర్డరు వేయండి· నేరస్థులను గట్టిగా శిక్షించండి·

(తెలుగుదేశం పార్టీ సభ్యులు బల్లలను చరిచారు)

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా ···· అధ్యక్షా····

శ్రీ కె· విద్యాధరరావు:- మహిళలకు రక్షణ లేదని, ఏదో మేము శవ రాజకీయాలను నడుపుతున్నామని చెప్పారు· ఈ చౌకబారు విధానానికి స్వస్తి పలకమని మరొక్కసారి హెచ్చరిస్తున్నారు·

శ్రీ కె· రోశయ్య :- అధ్యక్ష··· ఒక మాట·· రాజకీయాలలో రాజకీయ పార్టీలు, రాజకీయ కార్యక్రమాలు అవి ఎప్పుడు జరుగుతూ ఉండేవే· సరే···

విద్యాధరరావుగారిలాంటి పెద్దలు, పెద్దలయినటువంటి వారు కూడ మాట్లాడుతూ "దమ్ముంటే", "గుండె ఉంటే", "మీకు కలేజా ఉంటే" ...

(తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అభ్యంతరం చెప్పారు.)

అధ్యక్షా, మీరు చూడండి... ఇందాక వారే చెప్పారు – ఛైర్ దగ్గరకు వచ్చి ఏదో ఒత్తిడి చేస్తున్నారని. ఇప్పుడు ఎవరు ఒత్తిడి చేస్తున్నారో చూడండి. మెంబర్స్ పనికి రావని వారే చెప్పుతూ, రెండు చేతులు ఎంత పొడుగుగా ఉంటే అంత పొడుగునా చూపిస్తూ మాట్లాడుతున్నారు. సభ అంతా చూస్తున్నది. తమరు కూడ అర్థం చేసుకోండి....

(శ్రీ కె. విద్యాధరరావు మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా.....)

అదిగో చూడండి అధ్యక్షా ... అధ్యక్షా ... చూడండి. అధ్యక్షా ... చెప్పేది వేరు, ఆచరించేది వేరు. అధ్యక్షా ఒక్కటే మాట – వారు శవరాజకీయాలన్నారు. We will leave it to the people. ఎవరు శవరాజకీయాలు నడుపుతున్నారు అనే మాట వారికే వదులుతున్నాను. అధ్యక్షా .. ఈ శాసనసభలోనే ఇదివరలో కొన్ని సంఘటనలు జరిగినప్పుడు, ఎంతో దూరం తీసుకొనివెళ్ళి చర్చ చేస్తూ, అధికారంలో ఉన్న పార్టీలపైన దుమ్మెత్తిపోయడానికి ఎవరు ప్రయత్నించారో వార్ని ఒకసారి గుర్తుచేసుకోమని కోరుతున్నాను. అయితే అధ్యక్షా ... వారు అలాంటి పని చేశారు కాబట్టి, కాంగ్రెస్ పార్టీ కూడ అలా చేస్తుందనే మాట మేము ఎప్పుడు చెప్పడం లేదు. మేము ఆ రకమైన
10-50 ఉ. పద్ధతుల్లో లేము. చీఫ్ విప్ గారు తన నియోజకవర్గంలో జరిగిన రెండు సంఘటనల గురించి మీ ద్వారా సభ దృష్టికి తేవడానికి ప్రయత్నం చేశారు. ఆమెగారు ఎంతవరకు అంగీకరిస్తారో తెలియదు. గాని నేను శాసనసభ చూచే మంత్రిగా తమకు మనవి చేసేది, మా పార్టీ తరఫున తెలుగుదేశం పార్టీ వారు ఫలానా అమ్మాయిని రేప్ చేయండని చెప్పారని తీర్మానం చేసి ఆరోపణ చేసే దిక్కుమాలిన, నీచమైన స్థితికి మేము రాలేదు. కాని ఈ దుష్కృత్యానికి పాల్పడిన వారు కాంగ్రెసు పార్టీవారైనా, తెలుగుదేశం పార్టీ వారైనా, ఏ పార్టీకి చెందిన వారైనా కావచ్చు. అంతమాత్రాన ఫలానా పార్టీకి చెందిన వారంటేనే, దాన్ని తీవ్రమైన విషయంగా తీసుకుని యింత ఆవేదన పడ్డారే, మరి మీరు ఆరోపణ చేసినప్పుడు మిగతా వారు పడరా? ప్రభుత్వం పైన మంచి హోం మంత్రిగారు చెప్పారు, మేము తగు విచారణ చేసి ఏ పార్టీవారైనా సరే న్యాయపరమైన చర్య తీసుకుంటామని. కాబట్టి నేను యింతటితో ఈ విషయాన్ని వదలి వేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు:– అధ్యక్షా, దురదృష్టకరమైన సంఘటనలు రాష్ట్రంలో జరుగుతున్నాయి. వాటిని మీ ద్వారా సభ దృష్టికి తీసుకురావడం తప్పు కాదు.

మిస్టర్ స్పీకర్:– వారేదో లెటర్ మీకు పంపించామని అన్నారు.

శ్రీ పి. నాగేశ్వరరావు:– రాజకుమారిగారు నెలరోజుల క్రితం జరిగిన ఒక సంఘటన గురించి మాకు రాశారు. మేము కూడా ప్రభుత్వానికి రాశాం. There is nothing wrong. I am requesting, through you, to the Home Minister, to

take appropriate action. రోశయ్యగారు చెప్పినట్లు ఏ పార్టీ కూడా తీర్మానం చేసి చెప్పదు. ఈ అత్యాచారాలు చేసినవారు ఏ పార్టీ వారైనా వారిపై నిర్దాక్షిణ్యంగా చర్య తీసుకోవడానికి ఎవరూ అడ్డు చెప్పరు. గవర్నమెంటు వారి చేతిలో వుంది. వారు ఎంక్వయిరీ చేయవచ్చు. కఠినమైన శిక్ష వేయడానికి మేము కూడ సహకరిస్తాం. ఎంక్వయిరీ చేయించండి. వారు లెటరు రాస్తే మేము స్పందించలేదనడం కాదు. ఎవరు అక్కడ ఆడవారి మీద అత్యాచారం చేసినా దానిమీద ఖచ్చితమైన ఎంక్వయిరీ చేసి చర్య తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎవరూ చెప్పే అవసరం లేదు. దీని మీద మరల క్లారిఫికేషను కూడా అవసరం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఈ విషయంలో ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీమతి వన్నపనేని రాజకుమారిగారి ఆందోళనలో నేను పాలు పంచుకుంటున్నాను. ఎవరూ మాట్లాడలేదనడం వాస్తవం కాదు. నిందలు వేయడం సరికాదు. ఎవడు తప్పు చేసినా, ఏ పార్టీవాడు చేసినా, ఎంతటి గొప్పవాడైనా ఆ పనిని సమర్థించడం కంటే మరి నేరం లేదు. వాళ్ళ మీద చర్య తీసుకోవాలి. శ్రీమతి రాజకుమారిగారు నాకు చెప్పిన వెంటనే నేను ఎస్.పి. గారిని ఫోను చేసి మాట్లాడాను. మా పార్టీ స్పందించింది. నిర్ద్వంద్వంగా ఖండించింది. దోషులు ఎంత గొప్పవాళ్ళయినా వారిని కఠినంగా శిక్షించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, వాళ్ళ స్పీచి అంతా అనుమతించారు. రాజకుమారిగారు ఆ అంశం మాకు చెప్పారు. మేము ఒక నోటీసు యిచ్చాం. మహిళలపై వారికి వున్న అభిమానంతో గళమెత్తి ఆమె శాసనసభలో చెప్పారు. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. తన నియోజకవర్గంలో జరిగిన ఈ అన్యాయాలు గురించి ఒక పార్టీని ఆపాదించడం జరిగింది. అంతే కాకుండా వారికి నా నియోజకవర్గమే దొరికిందా ఈ రేపు చేయడానికి, మర్డర్ చేయడానికి అన్నారు. అంటే వారి ఉద్దేశ్యం, వారి నియోజకవర్గంలో తప్ప మిగిలిన నియోజకవర్గాలలో చేయవచ్చుననా? ఒకవైపు తెలుగుదేశంవారికి మరక పెట్టి రోశయ్యగారు యింతటితో చాలించండి అన్నారు. రాజకుమారిగారి చేత అనర్గళంగా 15 నిముషాల పాటు ఉపన్యాసం యిప్పించి, ముగించాలనడం సమంజసం కాదు. మరి హోం మంత్రిగారి సంగతి ఏమిటి? Whether any case has been booked against the TDP workers, that the Home Minister should say.

మిస్టర్ స్పీకర్:- విద్యాసాగరరావుగారూ, యింక కూర్చోండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, నేను చిన్నతనం నుంచే కూర్చోవడం నేర్చుకున్నాను. శాసనసభను మీరు హుందాగా కంట్రోల్ చేయండి. రికార్డుల్లోకి వేటిని పోనివ్వకండి. రాజకుమారిగారు చెప్పినట్లు ప్రభుత్వం గాని, హోం మంత్రిగారు కానీ సరైన వివరణ యిచ్చి, తగు చర్య తీసుకోకపోతే రాజకుమారిగారి వెంట మేము కూడ వుండి ఉద్యమం నడపడానికి మేము సిద్ధంగా వున్నాం. ప్రభుత్వ వైఫల్యం జరిగినప్పుడు,

ఒక రాజకీయపార్టీ కార్యకర్తలపై అభియోగాలు వేయించి హోంమంత్రిగారు నిశ్శబ్దంగా వుండటం మంచిది కాదు. రాజకుమారిగారు 'టియర్ గ్యాస్' పేల్చినంత నిశ్శబ్దంగా హోం మంత్రిగారు వున్నారు. వారు లేచి జవాబు చెప్పడం వేయలేదు. ప్రభుత్వపరంగా పొందాగా లేదు. ఒక అభియోగం వచ్చినప్పుడు క్లారిఫై వేయండి.

మిస్టర్ స్పీకర్:– హోం మినిష్టరుగారు చెప్పారు, కూర్చోండి.

శ్రీ కె. విద్యాధరరావు:– ఆ నేరం చేసింది తెలుగుదేశం వారో, బి.జె.పి.వారో ఎంక్వయిరీ చేయించండి. జుడిషియల్ ఎంక్వయిరీ వేయండి. We are demanding judicial enquiry మాకు సంబంధం లేదని తెలుగుదేశం పార్టీ ఆ రోజునే ఒక కర పత్రం విడుదల చేసింది. జుడీషియల్ ఎంక్వయిరీ వేయండి.

శ్రీ ఎ. ధర్మారావు:– అధ్యక్షా, విద్యాసాగరరావుగారు నారదపాత్ర పోషించు తున్నారనడం సమంజసం. ఈసారి కల్చరల్ యాక్టివిటీస్‌లో నారద పాత్ర వారికివ్వండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– హోం మినిష్టరుగారు చేసిన పాపాల విముక్తికి నా పాత్ర బాగా ఉపయోగపడుతుందంటే నా పాత్ర నేను పోషిస్తాను.

Mr. Speaker:- In Zero Hour, reply can't be expected. Irrespective of Parties, action has to be taken.

శ్రీ ఎ. ధర్మారావు:– లోగడ చెప్పాను. తగిన చర్య తీసుకోవడం జరుగుతుంది. ఏ పార్టీకి చెందిన వ్యక్తి అయినా స్పేర్ చేసే ప్రసక్తి లేదు. పార్టీ ప్రసక్తి లేదు. తప్పని సరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, నేను ఈ నెల 17వ తేదీన తమకు ఒక ప్రివిలేజ్ నోటీసు పంపించాను. దానిలో నేను పేర్కొన్నది – ఎన్.టి. రామారావుగారు ప్రతిపక్ష నాయకునిగా ఫిబ్రవరి 5వ తేదీన ఒక పత్రికావిలేకరుల గోష్టిలో మాట్లాడిన మాటలు ఫిబ్రవరి 6వ తేదీన పత్రికలలో వచ్చాయి. వారు అన్న మాటల వివరాలలోకి పోను, చాలా క్లుప్తంగా చెబుతాను. "నేను ఏమీ చేశానని సస్పెండు చేశారు? అసలు నేను ఆ రోజు మాట్లాడనే లేదు. లేవనే లేదు. అయినా నన్ను సస్పెండు చేశారు. నా పాత్ర ఏమీ లేకుండానే నన్ను సస్పెండు చేశారు". అంటూ ఆయన బాధను వ్యక్తం చేశారు. 13–8–1993న తెలుగుదేశం సభ్యులను సస్పెండు చేసిన సందర్భంలో.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాయింటాఫ్ ఆర్డర్ సార్. ఏ రూలు కింద వారు ప్రస్తావిస్తున్నారు? ఎజండా ప్రకారం సబ్జెక్టు వున్నాయి. కాదని పోతే .....

శ్రీ కె. రోశయ్య:– వారికి నోటీసు నేను యివ్వనక్కర లేదు, అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్:- లెజిస్లేటివ్ మినిష్టరుగారికి పర్మిషను యివ్వబడింది.

శ్రీ కె. రోశయ్య:- నేను మాట్లాడే ప్రతి మాటకు గౌరవనీయులు విద్యాసాగర రావుగారికి నోటీసు యివ్వాలని, యిచ్చి ఫలానా సెక్షను ప్రకారం మాట్లాడతానని చెప్పి కొత్తగా నేను పాఠం నేర్చుకోలేదు. వారికే ఈ సభలో హక్కు వున్నట్టూ, ఎప్పుడు పడితే అప్పుడు దేనిమీదనైనా, ఎన్ని గంటలైనా మాట్లాడుతూ, *** వాటిని నిర్వహించవచ్చా? నేను తమ పర్మిషను తీసుకుని మాట్లాడి ప్రివిలేజ్ మోషను గురించి ప్రస్తావన చేస్తున్నాను. పర్మిషను తీసుకోకుండా మాట్లాడే అవకాశం లేదు. దయచేసి విద్యాసాగర రావుగారు ఈ రకమైన అభ్యంతరాలు చేయడం మంచిది కాదు.

మిస్టర్ స్పీకర్:- మరి మీ 304 పోతోంది. ఆయనకు నేను పర్మిషను యిచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ పర్మిషను లేకుండా ఎవరు మాట్లాడినా నేను ఈ పాత్రల గురించి మాట్లాడలేదు. వారు బడ్జెటు ప్రసంగంలో నిన్న వారి *** ఎవరి పర్మిషనూ లేకుండానే బ్రహ్మాండంగా మాట్లాడారు.

మిస్టర్ స్పీకర్:- మీ యిద్దరి ఫలోక్తులు నేను రికార్డులోనికి పోనివ్వను.

శ్రీ కె. రోశయ్య:- శాసనసభలో సభ్యుడిగా, ఆర్థిక మంత్రిగా నేను బడ్జెటు ప్రవేశ పెట్టే సమయంలో నా హక్కుల పరిమితి లోపల మాట్లాడాను గాని అధిగమించి నేను తమకు ఆగ్రహం తెప్పించేలా మాట్లాడలేదు.

అధ్యక్షా, నేను ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను. నా పాయింట్ ఒకటే. సింపుల్ ఈ శాసనసభ చేసిన తీర్మానం పైన, ఏ సభ్యుడు కానీ వ్యాఖ్యానం చేయడం సబబు కాదు. ఈ విషయం తమకు ప్రత్యేకంగా మనవి చేయవలసిన అవసరం లేదు. దానికి అనేకమయిన ఉదాహరణలు వున్నాయి. ప్రత్యేకంగా అధ్యక్షా, I am quoting from Kaul and Shakdar: "It is breach of privilige and contempt of the House to make speeches or to print or publish... "Speeches which reflection on House, it is a breach of privilege and contempt of House to make speeches or to print or publish anything reflecting on the character or proceedings of the House, or its committees or on any Member of the House or relating to his Character or conduct as a Member of Parliament." నేను మనవి చేసేది ఒకటే. మనకున్న ఎస్టాబ్లిష్మెంట్ ప్రొసీజర్ ప్రకారం సభ నిర్ణయం చేసిన తరువాత దానిని వ్యక్తిగతంగా ఇష్టం వున్నా లేకపోయినా, ఉచితమయినా, అనుచిత మయినా, దానిపైన వ్యాఖ్యానం చేసే హక్కు ఎవరికీ లేదు. అట్లా చేసినప్పుడు అది సభా హక్కుల ఉల్లంఘన క్రిందకు వస్తుంది. కాబట్టి నేను తమకు పంపించిన ప్రివిలేజ్మోషన్ మీద చర్చ తీసుకోవాలి. నేను కేవలం పత్రికలలో వచ్చినవాటిపై ఆధారపడి ప్రివిలేజ్మోషన్

ఇవ్వడం, మాట్లాడడం ఉచితం కాదని అనుకొంటున్నాను. ఇదివరలో వారికి చెప్పాను, ఇప్పుడు నాకు కూడా అదే వర్తిస్తుంది. దీనిని ఆధారం చేసుకొని నోటీసు ఇవ్వలేదు. శాసన సభ హక్కుల తీర్మానం ప్రీవియస్‌గా పెట్టే సందర్భం వస్తుంది. దీనిని దానిని కోర్టు ద్వారా ఎదుర్కోవలసిన సందర్భం కూడా వస్తుంది. అటువంటి చర్య జరిగినప్పుడు మరల తిరిగి ఈ శాసనసభ చర్చ చేసుకోవాలి. శాసనసభను తీసుకువెళ్ళి న్యాయస్థానంలో కుదువపెట్టడం ఎంతవరకు సబబు? వారు రియాక్టు అయినంత మాత్రాన నేను రియాక్టు అయి మాట్లాడ దలచలేదు. అటువంటి పరిస్థితే వచ్చినప్పుడు మనం మాట్లాడదాము అని మనవిచేస్తూ, నేను పంపించిన ప్రివిలేజ్ మోషన్ మీద చట్టపరమయిన చర్య తీసుకోవాల్సిందిగా కోరు తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ అంశం మీద రూలింగ్ ఇచ్చారు. దాని మీద సమరసింహారెడ్డిగారు మూవ్ చేశారు. సభకు రాకుండా కామెంట్స్ చేయడం గురించి. వారు చెప్పిన అంశం ఇందులో ఉంది. మీరు స్పెసిఫిక్‌గా రూలింగ్ ఇచ్చారు. కాబట్టి దాని మీద బ్రీచ్ ప్రివిలేజ్ నోటీసు ఇవ్వడం సమంజసం కాదు. స్పీకర్ రూలింగ్ ధిక్కరించినట్లు అవు తుంది.

మిస్టర్ స్పీకర్:- వారు నాకు చెప్పారు. మీకు కాదు.

శ్రీ కె. రోశయ్య:- దానికి, దీనికి సంబంధం లేదు. ఈ హౌస్ చేసిన తీర్మానం పైన వారు కామెంట్స్ చేశారు కాబట్టి ఆ అంశంపైన ప్రివిలేజ్ మోషన్ ఇచ్చాను తప్ప మరొకటి కాదు.

మిస్టర్ స్పీకర్:- మీరిచ్చిన తరువాత, ఏ యాక్షన్ తీసుకోవాలి, ఎవరికి నోటీసు ఇవ్వాలి, ఏ నోటీసు ప్రకారం, ఏ నిబంధన ప్రకారం పోవాలనేదానికి అభ్యంతరపెడితే రెయిజ్ చేయాలి.

శ్రీ ఎ. ధర్మారావు:- ఇక్కడ రోశయ్యగారు ఇచ్చిన నోటీసులో నేను కూడా ఒక ..

శ్రీ కె. విద్యాధరరావు:- రూలింగ్ ఇచ్చిన తరువాత ఇంకా దేనిమీద చర్చ?

శ్రీ ఎ. ధర్మారావు:- అబ్జర్వేషన్ తప్ప రూలింగ్ ఇవ్వలేదు.

శ్రీ కె. విద్యాధరరావు:- రోశయ్యగారు ఇచ్చిన ప్రివిలేజ్ నోటీసు మీద చెప్పారు. ధర్మారావుగారు తాను కూడా సిగ్నేటరీ అంటున్నారు. నోటీసు యిచ్చారు. అందులో క్లారిఫికేషన్స్‌కు ఎలో చేస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్:- అబ్జర్వేషన్ ఉంటే చెప్పండి. క్లారిఫికేషన్స్ లేవు. Everything pertaining to that Notice has been disposed of by the

Speaker. If it is further discussed, then it becomes the property of the House, and we will also participate.

శ్రీ ఎ. ధర్మారావు:- నాకు అర్ధం అయినంతవరకు తమరు అబ్జర్వేషన్ ఆఫ్ క్లారిఫికేషన్ ఇచ్చారని అభిప్రాయపడుతున్నాను తప్ప రూలింగ్ కాదని నా అభిప్రాయం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సార్.

మిస్టర్ స్పీకర్:- నా మాట వినండి. పాయింట్ ఆఫ్ ఆర్డర్ దేనిమీన? నేను రూలింగ్ ఇచ్చాక పాయింట్ ఆఫ్ ఆర్డర్ వుంటుంది. నేను ఎలో వేయడం లేదు కూర్చోండి. I have said, "I have to take action according to Rules.

## రూలు - 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: వేతనాలు, సంక్షేమ పథకాలువంటి, రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యలను గూర్చి

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి బీడీ కార్మికులకు సంబంధించిన అంశం. బీడీ కార్మికులకు జరుగుతున్న.....

మిస్టర్ స్పీకర్:- ఒక విషయం 15 నిముషాలలో మనం ఈ రెండు పూర్తి చేస్తే మరో విషయానికి పోవచ్చు. బడ్జెట్ మీద డిస్కషన్ వున్నాయి. త్వరగా క్లోజ్ చేయండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఈ సబ్జక్టు బీడీ కార్మికుల గురించి. వీరు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో అత్యధికంగా వున్నారు. ఇందులో ముఖ్యంగా అదిలాబాదు, నిజామాబాదు, కరీంనగర్, వరంగల్, మెదక్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలోనే కాకుండా నెల్లూరు తదితర జిల్లాలలో కూడా బీడీ కార్మికులు వున్నారు. ఈ సమస్య గురించి అవగాహన చేసుకోవడంలోనూ, పరిష్కరించడంలోనూ ప్రభుత్వం విఫలం అయింది. బీడీ కార్మికుల సమస్యల గురించి ప్రతిపక్షంలో ఎందరో శాసనసభ్యులకు అవగాహన లేక పోవచ్చు. శాసనసభలో బీడీ తాగనివాళ్ళు వుండవచ్చు. రోశయ్యగారి సంగతి నాకు తెలియదు. చాలామంది తాగరు. ఏది ఏమయినా ప్రపంచవ్యాప్తంగా మన భారతదేశంలో, మన ఆంధ్రరాష్ట్రంలో నేను చెప్పిన ఈ జిల్లాలలో తయారవుతున్న బీడీలు ప్రపంచవ్యాప్తంగా అమ్ముడుపోతున్నాయి. ఎంతో ధనం వస్తోంది. మధ్యదళారీలు కోట్ల రూపాయలు సంపాదించుకోవడమే కాకుండా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు పన్నుల ద్వారా ఎక్సయిజ్ డ్యూటీ ద్వారా డబ్బు వస్తుంది. అయినా బీడీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో చాలా అలసత్వం చూపిస్తున్నారు. బీడీ కార్మికుల సహాయంకోసం వున్న సంస్థలు, లేబర్ డిపార్ట్‌మెంట్, హౌసింగ్ డిపార్ట్‌మెంట్, వెల్‌ఫేర్ ఫండ్ డిపార్ట్‌మెంట్, ప్రావిడెంట్ ఫండ్ డిపార్ట్‌మెంట్ సెంట్రల్ ఎక్సయిజ్ తదితర డిపార్ట్‌మెంట్ వున్నాయి. ఇవన్నీ కూడా కార్మికుల సమస్యలను అవగాహన చేసుకొని, వారికి వున్న అధికారాలు ఉపయోగించి వారి పురోభివృద్ధికి

పాటుపడాలి బీడీ చేసే కార్మికులు ఒక్కొక్క చోట 150 నుండి 200 వరకు ఉంటారు. ఆ ప్రాంతాలు అపరిశుభ్రంగా వుండడమే కాకుండా బీడీచేయడం, పొగాకు వాసన ప్రతిరోజు పీల్చడం దానివలన క్యాన్సర్, టిబి వంటి అనారోగ్యాలతో బాధపడుతున్నారు.

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ఈనాడు రాష్ట్రంలో ఈ బీడీ కార్మికులు ఎంతమంది ఉన్నారు? ఇందులో ఛైల్డ్ లేబర్ కూడా బీడీలు చేస్తున్నారు. మరి సాంస్కృతికపరమైన మన కుటుంబ వ్యవస్థలో పని చేస్తున్న ఈ ఛైల్డ్ లేబర్‌ను కొంతవరకు ఈ లేబర్ డిపార్టుమెంటు వారు కూడా చూసి చూడనట్లు ఊరుకుంటున్నారు. ఎందుకంటే, కుటుంబానికి ఆదాయం వస్తుంది కదా అని. ఎన్ని లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు, ఎన్ని లక్షల మంది బీడీ కార్మికుల హక్కులు కాలరాయబడుతున్నాయని ఇంతవరకు స్పష్టం కాలేదని మనవిచేస్తున్నాను.

ఈనాడు రాష్ట్రంలో వివిధ లేబర్ కమీషనర్ల వారి కార్యాలయంలో వచ్చిన లెక్కలను చూస్తే, దాదాపు 8 లక్షల మంది బీడీ కార్మికులు మన రాష్ట్రంలో ఉన్నారు. 8 లక్షల నుండి బీడీ కార్మికులు ఉంటే, ప్రభుత్వపరంగా నమోదు చేసిన లెక్కలు కేవలం 3.92 లక్షలు మాత్రమే అని మనవిచేస్తున్నాను. ఇది వాస్తవ విరుద్ధంగా ఉంది. 8 లక్షల మంది బీడీ కార్మికులకు సరియైన ఎన్యూమరేషన్ చేసి, ఏ ఏ కార్ఖానాలలో, ఎంతెంతమంది బీడీ కార్మికులు ఉన్నారో ఐడెంటిఫై చేయడంలో విఫలం అవడం జరిగింది, కేవలం 3.92 లక్షల మంది కార్మికులు ఉన్నారని మాత్రమే నమోదు చేయడం జరిగింది. విచిత్రమేమి టంటే, కేవలం వారు గుర్తించిన బీడీ కార్మికులకు అనుగుణంగా ఈ సంక్షేమ కార్య క్రమాలు చేపడుతున్నారు. 8 లక్షల మంది బీడీ కార్మికులు రాష్ట్రంలో ఉన్నప్పటికీ, వారు గుర్తించిన బీడీ కార్మికులకు అనుగుణంగానే సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇది ఒక అంశం. బీడీ కార్మికుల లెక్కలు తీసుకోవడంలో ఒక శాస్త్రీయమైన విధానం లేదు. ఆంధ్రప్రదేశ్ బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ యాక్టులోని 40వ రూల్ ప్రకారంగా సంబంధిత మునిసిపాలిటీలలోని లేక గ్రామ పంచాయతీలలోని అధికారులు ఆ ప్రాంతంలో ఎంతమంది బీడీ కార్మికులు నమోదు అయ్యారని ఆ మస్టర్ల, రోల్స్ ఆధారంగా లెక్కలు తీసుకోవాలి. కాని రాష్ట్ర వ్యాప్తంగా బీడీ కార్మికులు ఎంతమంది ఉన్నారో ఆ విధంగా లెక్కపెట్టబడలేదు సంబంధిత గ్రామ పంచాయతీ మునిసిపాలిటీల లోని అధికారులు ఈ సమాచారాన్ని సేకరించడంలో విఫలం కావడంవల్ల దాదాపు 8 లక్షలమంది బీడీ కార్మికులు ఈనాడు రాష్ట్రంలో గుర్తింపు లేకుండా పోతున్నారని మీకు మనవిచేస్తున్నాను. ఈ బీడీ కార్మికులు 8 లక్షల మంది ఉంటే, కొన్ని బీడీ కంపెనీలు చట్టబద్ధంగా నడుస్తున్నాయి, కొన్ని చట్టానికి అతీతంగా నడుస్తున్నాయి! కేవలం కొన్ని లక్షల బీడీలను మాత్రమే మేము ఉత్పత్తి చేస్తున్నాము, కాబట్టి మేము చట్టం పరిధిలోకి రామని కొన్ని బీడీ కంపెనీలు అనాథరైజ్డ్‌గా నడుస్తున్నాయి. ఇందులో కూడా లక్షలాది మంది బీడీ కార్మికులు

ఉన్నారు. ఇవి చట్టబద్ధంగా లేవు. కాబట్టి ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ కార్యక్రమాలను వారు పొందే పరిస్థితిలో లేరు. ఇటువంటి అనాధరైజ్డ్ బీడీ కంపెనీలను కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించడంలో విఫలం కావడంవల్ల లక్షలాదిమంది బీడీ కార్మికులు ఈ సౌకర్యాన్ని పొందడం లేదు. బీడీ కార్మికులకు ఐడెంటిఫికేషను కార్డులు ఇచ్చే వసతి కూడా వుంది. ఏ బీడీ కార్మికురాలైనా ఐడెంటిఫికేషను కార్డు కలిగి వుంటే, ఆమె హౌసింగ్ స్కీమ్ కాని, లేక ఇతర సంక్షేమ కార్యక్రమాలకు కాని అర్హురాలు. ఈ చట్టం యొక్క 32 ఆఫ్ సెక్షన్ 66 ఉంది. ఈ చట్ట ప్రకారంగా ఒక కంపెనీలో 90 రోజులు బీడీలు చేస్తున్నట్లుగా నమోదు అయితే, ఆ బీడీ కార్మికురాలికి ఐడెంటిటీ కార్డు ఇవ్వవలసిన అవసరం ఉంది. 90 శాతం మంది బీడీ కార్మికులు స్త్రీలే ఉన్నారు కాబట్టి వివాహం అయిన తరువాత ఒక ఊరు నుండి మరొక ఊరు వెళ్ళడమో, లేక ఆ ఊరిలో కంపెనీ మారడమో, కొన్ని సందర్భాలలో మారు మూల ప్రాంతాలలో, విడాకులు తీసుకోవడమో, స్థానచలనము కావడం వల్లనో 90 రోజుల పాటు కంటిన్యూయస్‌గా ఒకే కంపెనీలో బీడీలు చేసే అవకాశం ఉండదు కాబట్టి లక్షలాది మంది బీడీ కార్మికులు నిత్యం బీడీలు చేస్తున్నప్పటికీ, 10, 15 సంవత్సరాలు బీడీల తయారీలో గడిపినప్పటికీ చట్టబద్ధంగా ఐడెంటిటీ కార్డు ఇవ్వడంలేదు. ఈ ఇబ్బందిని గుర్తించి తల్లితండ్రుల ద్వారానో, పెళ్ళి ద్వారానో, విడాకుల ద్వారానో, గ్రామాలు మారినపుడు ఆమెను గుర్తించి, ఆమెకు ఐడెంటిటీ కార్డు ఇచ్చే పద్ధతి లేదు. అందువల్ల కొన్ని లక్షలమంది బీడీ కార్మికులు, తమకు కావలసిన లాభాన్ని పొందలేకపోతున్నారు. ఆ అంశాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉంది. ఈనాడు రాష్ట్రంలో 8 లక్షల మంది బీడీ కార్మికులు ఉండగా, లేబర్, డిపార్టుమెంటులో ఉన్నటువంటి లెక్కలు చూస్తే, కేవలం 2.4 లక్షల మందికి మాత్రమే ఐడెంటిటీ కార్డులు ఇవ్వబడ్డాయి. ప్రభుత్వం ఇందులో ఇచ్చిన జవాబులో కూడా చాలా భేదం ఉంది. ఇన్ని లక్షల మంది బీడీ కార్మికులకు ఐడెంటిటీ కార్డులు ఇవ్వకపోయినా, ఇన్ని సంవత్సరాల నుంచి సంబంధిత యూనియన్ నాయకులు పోరాడుతున్నా కాని ఒక్కసారి కూడ ప్రభుత్వానికి ఆలోచన వచ్చి, వీరికి ఐడెంటిటీ కార్డు ఇచ్చే ప్రయత్నం చేయలేదని మనవిచేసున్నాను. ఈ బీడీ కార్మికులు తమకు వస్తున్న వివిధ రోగాలతో బాధపడుతున్నారని మీకు చెప్పడం జరిగింది. బీడీ కార్మికుల సంక్షేమంకోసం ప్రతి 1000 బీడీలకు 30 పైసల చొప్పున సెస్ వసూలు చేస్తున్నారు. దీనిని బీడీ సెస్ అంటారు. సెంట్రల్ ఎక్సైజ్ ద్వారా వసూలు చేసే ఈ సెస్ కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉంది. కేంద్ర ప్రభుత్వం ఈ నిధుల నుంచి వెల్ఫేర్ ఫండ్ ద్వారా ఈ బీడీకార్మికుల సంక్షేమం కోసం మన రాష్ట్రంలో ఖర్చు పెడుతుంది. ఇది ఎవరికి జవాబుదారీ కాదు. బీడీ కార్మికులకు సంబంధించిన వివిధ సంస్థలు మన రాష్ట్ర ప్రభుత్వానికి జవాబుదారీగా లేవని మనవిచేస్తున్నాను. 1000 బీడీలకు 30 పైసల చొ.న వసూలు చేస్తున్న కొన్ని కోట్ల రూపాయల డబ్బు కేంద్ర ప్రభుత్వం దగ్గర ఎక్యూమలేట్ అయి ఉంది. గత తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మేము ఉత్తరాలు వ్రాయడం జరిగింది. ఈ రాష్ట్రంలో 95 శాతం ఉన్న మహిళలకు చెందిన సొమ్ము కొన్నికోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం దగ్గర లెక్కలు

లేకుండా పడిపుంటే, రాష్ట్రప్రభుత్వంలోని సంబంధిత అధికారులు ఈ సొమ్ము కేంద్రం నుంచి తీసుకువచ్చి, వెల్ఫేర్ ఫండ్ ద్వారా కాని, హౌజింగ్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా కాని బీడీ కార్మికులకు ఖర్చు పెట్టడంలో విఫలం అయ్యారని మనవిచేస్తున్నాను. బీడీ వెల్ఫేర్ ఫండ్ ద్వారా కొన్ని మొబైల్ క్లినిక్స్ 10 వరకు ఇక్కడ పని చేస్తున్నాయి. కాని వాటిలో ఒక్కటి కూడా పని చేయడంలేదు. దానిలో వారు నిర్దేశించిన రూల్స్ ఏమిటి అంటే, ఒక బీడీ కార్మికురాలు రు. 2/- కన్నా ఎక్కువ ట్రీట్‌మెంట్ తీసుకోవడానికి వీలు లేదు. ఈ రు. 2/- లకు ఒక స్వీట్ పిల్ కూడా రాదు. దానిని ఎక్కువ చేయడం లేదు. ఈ రు. 2/- బెనిఫిట్ తీసుకోవడం కోసం 60, 70 కిలోమీటర్ల దూరం వచ్చి ఈ సౌకర్యం పొందే అవకాశం ఉంది. మన రాష్ట్రంలో ఉన్న దాదాపు 10 మొబైల్ క్లినిక్స్ మారు మూల ప్రాంతాలకు వెళ్ళడంలేదు, బీడీ కార్ఖానాలు సందర్శించడం లేదు. ఏ బీడీ కార్మికులను పరీక్ష చేసి, క్షయ రోగం ఉందా? క్యాన్సర్ రోగం ఉందా అని పరీక్షించిన ఒక్క సంఘటన కూడా నేను చూడలేదు. ఈ మొబైల్ వ్యాన్ ఇంటింటికీ తిరిగి, సదుపాయాలు కల్పించిన సందర్భం నేను చూడలేదు. ఈ మెడికల్ యూనిట్స్ సంబంధిత జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో కాని, డి.ఎం. అండ్ హెచ్.ఒ. అధ్వర్యంలో కానిలేవు. ప్రభుత్వ పరంగా ఉన్న మన డాక్టర్లకు కాని, డి.ఎం. అండ్ హెచ్.ఒ.కు కాని బీడీ వెల్ఫేర్ ఫండ్ అధ్వర్యంలో ఎటువంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నదీ, ఎవరికి ఏ రకమైన మందులు ఇస్తున్నారో కూడా తెలియదు. Because they are not answerable to the respective district administration. ఇది రెండవ ప్రధానమైన అంశం. ఇందులో డాక్టర్లు లేరు, సరియైన మందులు కూడా లేవు. చాలీచాలని డబ్బులు ఇస్తున్నారు. వీరికి మెటర్నిటీ బెనిఫిట్ కూడా ఉంది. ఈ వెల్ఫేర్ ఫండ్ ద్వారా, గర్భిణీ స్త్రీ ప్రసవించిన తరువాత ఆమె భర్త ఐడెంటిటీ కార్డు పెట్టుకోవడం, సంబంధిత లేబర్ ఆఫీసర్‌తో ఐడెంటిటీ కార్డులు సంతకం చేయించుకోవడం, ఏ కంపెనీలో అయితే ఆమె పని చేస్తున్నదో, ఆ కంపెనీ అధికారి సర్టిఫికెట్ తీసుకోవడం. ఈ మూడు సర్టిఫికెట్స్ ఉంటేనే, ఆ మహిళ రు. 250/- బెనిఫిట్ పొందడం జరుగుతుంది. బీడీ కార్మికులలో చాలా మంది నిరక్షరాస్యులే ఉన్నారు. తమ అజ్ఞానంవల్ల, నిరక్షరాశ్యతవల్ల ఇవి అన్ని తెలియక పోవడంవల్ల ఈ మెటర్నిటీ బెనిఫిట్ బీడీ కార్మికులు పొందలేకపోతున్నారు. ఈ సంక్షేమ కార్యక్రమాలు వివిధ పద్ధతులలో ఇస్తున్నప్పటికీ, 1990-91 సంవత్సరంలో వెల్ఫేర్ ఫండ్ ద్వారా బెనిఫిట్ పొందిన కార్మికులు కేవలం 406 మంది. 8 లక్షల మంది బీడీ కార్మికులు ఉంటే, కేవలం 406 మంది మాత్రమే ఈ బెనిఫిట్ పొందినారు. 1991-92లో 1797 మంది బీడీ
11-20 కార్మికులు మాత్రమే లాభం పొందడం జరిగింది. దీనిని బట్టి చూస్తే ఈ సంస్థలు ఎంత
ఉ. నిర్వీర్యంగా మారినాయో తెలుస్తుంది. అధ్యక్షా, రాష్ట్రంలో కేవలం ఎనిమిది లక్షల మంది బీడీ కార్మికులుంటే నేను చెప్పిన ప్రకారం, 1,797 మందికి బెనిఫిట్ అయితే, ఈ సంవత్సరంగానీ, భవిష్యత్తులోగానీ వీరికి సహాయం ఎక్కువగా చేయాలనే ఆలోచనకోసం సంబంధిత అధికారులు ఒక్కసారి కూర్చొని ఆలోచించలేదని మనవిచేస్తున్నాను. బీడీ వర్కర్స్ వెల్ఫేర్ ఫండ్ యాక్టు 1976 ప్రకారంగా ఈ బీడీ వర్కర్ చనిపోతే రు. 6,000/- లు

ఇచ్చే సౌకర్యం ఉంది. కానీ బీడీ వెల్ఫేర్ ఫండ్ చట్టం ప్రకారం రాష్ట్రంలో ఎంత మందికి ఇలా ఇచ్చారనే సంవత్సరవారీ లెక్కలు చూడాలంటే లెక్కలు దొరికే అవకాశం లేదు. ఎంత డబ్బు దీని మీద స్పెండ్ చేస్తున్నారు. దీనికి ఎవరు జవాబ్దార్ అనే విషయంలో లేదని మనవిచేస్తున్నాను. వీరికోసం హౌజింగ్ స్కీమ్ ఉంది. ఒకసారి జనార్ధనరెడ్డిగారు 10,000 గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సంవత్సరం అదనంగా మళ్లీ 10,000 గృహాలు తీసుకున్నామని అన్నారు. ఇది కేంద్రం నుండి రాష్ట్రానికి, రాష్ట్రం నుండి జిల్లావరకూ ఈ ఫైల్ పోవడం జరిగింది. లేబర్ డిపార్ట్మెంట్, హౌజింగ్ డిపార్ట్మెంట్ కలిసి చేసే అవసరం ఉంది. హౌజింగ్ డిపార్ట్మెంట్లో ఫలానా గ్రామంలో ఒక చోట బీడీ కార్మికులకు ఇళ్లు నిర్మించాలంటే సంబంధిత లేబర్ ఇన్స్పెక్టర్ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సంతకం చేయాలి. అలా చేయాలంటే ఆ బీడీ కార్మికురాలు ఆ కంపెనీలో 90 రోజులు పని చేసిందా లేకపోతే ఆ కంపెనీలో పని చేస్తుంది అనే అంశం మీద బీడీ కార్మికులు ముందుకు వచ్చినా, ప్రభుత్వంవారు ఇళ్లు ఇవ్వడానికి ముందుకు వచ్చిన వీరు స్వంత భూములు కొనుకున్నప్పటికీ, హౌజింగ్డ డిపార్ట్మెంట్వారు ముందుకు వచ్చినప్పటికీ కేవలం ఈ లేబర్ ఆఫీసర్స్ సంతకం చేయడంలో వారు వీరిని ఐడెంటిఫై చేయడంలో జరుగుతున్న అవకతవకల వల్ల ఈనాడు ఈ గృహనిర్మాణాలు పూర్తి కావడం లేదని మనవిచేస్తున్నాను. ఈ బీడీ కార్మికురాలు దరఖాస్తు మారుమూల ప్రాంతం నుండి మండలానికి, అక్కడ నుండి జిల్లాకు, జిల్లానుండి హైదరాబాదుకి, ఇక్కడ నుండి ఢిల్లీ వరకూ పోతుంది. వారు అక్కడ నుండి క్లారిఫికేషన్ కోసం పంపుతారు. అంటే ఈమె 500, 600 బీడీలు చేస్తుందా అనే అప్లికేషన్ గ్రామస్థాయివరకూ పోయి క్లారిఫికేషన్ తీసుకుంటారు. దీనివల్ల కొన్ని సంవత్సరాలు జాప్యం జరుగుతుంది. ఈ జాప్యం లేకుండా చట్టప్రకారంగా మునిసిపల్ అధికారులుగానీ, గ్రామపంచాయితీ సర్పంచులుగానీ సర్టిఫై చేస్తే ఈ స్కీమ్ తీసుకోవడానికి పర్మిషన్ లభిస్తే బాగుంటుంది. లేకపోతే మనము ఆశించిన విధంగా ఈ స్కీమ్ సఫలీకృతమయ్యే అవకాశం లేదని మనవిచేస్తున్నాను. మొత్తం ఈ జిల్లాలో బీడీ సెస్ మీద రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని సంవత్సరాల నుండి ఎన్ని కోట్ల రూపాయలు ఈనాడు కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉందనే అంశాన్ని 8 సంవత్సరాల నుండి నేను తెలుసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాను. సంబంధిత అధికారుల తప్పు లేదు. ఈ వ్యవస్థలో లోపం ఉంది. బీడీ సెస్ పేరుతో దాదాపు రు. 50 కోట్లు బీడీ కార్మికులకు సంబంధించి రాష్ట్రంలో వసూలు చేశారు. ఇది సంక్షేమ కార్యక్రమాల పేరిట బీడీ కార్మికులకు చెందవలసినది కానీ వీరు ఎంత డబ్బు వసూలు చేశారో, ఎంత డబ్బు ఖర్చు పెట్టారో ఎవరికీ పొంతన లేదు. ఒకరు ఒకరికి జవాబ్దారీకాదు. రు. 50 కోట్ల సంగతి ఏమిటి అని వీరయినా కూడా వారిని అడగాలి. అసలు ఎవరిని అడగాలి. రాష్ట్రప్రభుత్వం పరిష్కారం చేస్తుందా? లేదా కేంద్ర ప్రభుత్వం పరిష్కారం చేస్తుందా అనేది తెలియని దుస్థితి ఈనాడు రాష్ట్రంలో ఉంది. ముఖ్యంగా మినిమం వేజెస్ వీరికుంది. డియర్నెస్ ఎలవెన్స్ మీద హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దానికి సంబంధించి ఏ బీడీ కార్మికులు పని చేస్తున్నారో వారి అటెండెన్స్తో బాటు తప్పకుండా ఆమెకు బెనిఫిట్ రావాలి. హైకోర్టు తీర్పుకు అనుగుణంగా వెంటనే రాష్ట్రంలో

ఉన్న ప్రతి బీడీ కార్మికులకు చెందవలసిన డబ్బులు చెల్లించవలసిందిగా ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. అదేవిధంగా మినిమం వేజెస్ రు. 17/-, రు. 18/- ఉంది జోన్ 1, 2 అని. జోన్ ఒకటి, రెండు అనేది సరయిన పద్ధతి కాదు. ప్రస్తుతం మారుతున్న జనాభాకు అనుగుణంగా అంటే పంచాయితీలు మేజర్ గ్రామపంచాయితీలయ్యాయి. మేజర్ గ్రామపంచాయితీలు మున్సిపాలిటీలు అయ్యాయి. కాబట్టి జోన్ 1, 2 కాకుండా కేవలం ఒక జాన్ చేసి కనీసం బీడీ కార్మికురాలికి రు. 30/- చేయాలని మనవిచేస్తున్నాను. దానితోటాటు ఏక గవాక్ష పద్ధతి చేయాలని, అది లేకపోతే వెల్ఫేర్ ఫండ్గానీ, ప్రావిడెంట్ ఫండ్గానీ, లేబర్ డిపార్టుమెంటుగానీ, హౌజింగ్ డిపార్ట్‌మెంట్‌గానీ ఎవరికి వారు ఆలోచిస్తూపోతే ఏ అంశమూ రాదు. ఎవరి ఫైల్ వారు చూసుకుంటారు. కాని ఒకరికి ఒకరు కలవడం లేదు. ఈ లేబర్ డిపార్టుమెంటు, ఈ హౌజింగ్ డిపార్టుమెంటు, వెల్ఫేర్ ఫండ్ డిపార్టుమెంటు, ప్రావిడెంటు ఫండు డిపార్టుమెంటు అదేవిధంగా సెంట్రల్ ఎక్సైజ్ డిపార్టుమెంటు ఈ ఐదు కలిసి ఒక సింగిల్ విండో సిస్టమ్ చేస్తే, ఈ బీడీ కార్మికులకు సహాయంచేసే అవకాశం ఉంది. కాబట్టి ఈ సింగిల్‌విండో సిస్టమ్ అమలుచేయాలని మనవిచేస్తున్నాను. రాష్ట్రవ్యాప్తంగా ఈ బీడీ కార్మికుల సమస్యలను తెలుసుకోడానికి, సంక్షేమ కార్యక్రమాలతోటాటు వారిని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే విషయం అంటే మెడికల్ ఫెసిలిటీస్ కానివ్వండి, మిగతా విషయాలను పర్యవేక్షించడంకోసం లేబర్ యూనిట్స్ ఉన్నాయి. ప్రతీ జిల్లాలో లేబర్ యూనిట్స్ ఉన్నాయి. వారి పద్ధతిలో వారు ప్రయత్నాలు చేస్తున్నారు. రాజకీయ పార్టీలతో వారిని ఇన్‌వాల్వ్‌చేసి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని రాష్ట్రంలో నియమిస్తే ఈ సమస్యలు పరిష్కారమయ్యే మార్గాలు లభిస్తాయని మనవి చేస్తున్నాను. నేను అడిగింది ఒకటి సింగిల్‌విండో సిస్టం ఈ 5 డిపార్ట్‌మెంట్స్‌తో కలిసి కావాలి, రెండవది ఒక ఉన్నత స్థాయీ సంఘం కావాలి, మూడవది రాష్ట్ర వ్యాప్తంగా కేంద్రంలో. ఈ బీడీ సెస్ ఎంత డబ్బు జమ అయింది. ఎంతవరకూ ఖర్చు పెట్టారు అనే విషయాన్ని రాష్ట్రప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తారని మనవిచేస్తున్నాను. ఒక స్పెసిఫిక్ ఇన్సిడెంట్ చెప్తాను. సిరిసిల్లా, కృష్ణయ్యగారి నియోజకవర్గంలో లేబర్ కమీషనర్, హౌజింగ్ మినిస్టర్ ఎంతో సహాయం చేశారు. 100 ఇండ్లు మంజూరు చేశారు. శ్రీపాదరావుగారు పునాదిరాయి వేసినప్పటికీ, కృష్ణయ్యగారూ, నేనూ కలిసి పార్టీల విభేదాలు మరచి ఎంతో ప్రయత్నం చేసినాకూడా బీడీ కార్మికులు ఇళ్లు కట్టించే పరిస్థితి లేదు. ఎందుకంటే వారిని ఐడెంటిఫై చేయాలి. నేను ఇందాక చెప్పినట్లు ఒక గ్రామంలో ఉండవచ్చు, మరొక గ్రామంలో చేయవచ్చు. 90 రోజు కంటిన్యుస్‌గా ఒక కంపెనీలో లేకపోవడం, ఆ కంపెనీ రిజిష్టర్డ్ కాకపోవడం, ఈ టాక్స్ అవాయిడ్ చేయడంకోసం ఎన్నో కంపెనీలు ఇన్‌కమ్ తక్కువ చూపుతున్నారు. ఐడెంటిటీకార్డ్ ఇస్తే టాక్స్ పే చేయవలసిన అవసరం ఉంది కాబట్టి వారు డెలిబరేట్‌గా ఐడెంటిటీకార్డ్ ఇవ్వడం లేదు. వారు ఇవ్వకపోతే గ్రామంలో తరతరాలుగా బీడీ కార్మికురాళ్లు అక్కడ పనిచేస్తున్నప్పటికీ ఈ హౌజింగ్ స్కీమ్‌లో ఆమె బెనిఫిట్ పొందడం లేదు. సర్టిఫై చేయాలంటే లేబర్ ఆఫీసర్ చేయాలి. కాబట్టి దీనిని మార్చండి. ఈ హౌజింగ్ స్కీములో షేరు ఇచ్చేది రు. 10,000/- లు.

కాబట్టి సంబంధిత గ్రామ సర్పంచ్‌లు, వీరికి బీడీ కార్మికురాలిగా సర్టిఫై చేస్తే మిగతా బెనిఫిట్స్ కాకుండా అంటే ప్రావిడెంట్ ఫండ్ కాక రాష్ట్రప్రభుత్వం ఈ హౌజింగ్ స్కీమ్స్‌మీద ఎన్నో తీసుకుంటుంది. దానికి, దీనికి తేడా లేదు. కాబట్టి బీడి కార్మికురాలికి సర్టిఫికేషన్ గ్రామ సర్పంచ్ చేస్తే ఈ పర్మిషన్ వస్తుంది. అప్పుడు హౌజింగ్ స్కీమ్ మంజూరవుతుంది. స్పెసిఫిక్‌గా నేనొక ఉదాహరణ చెప్తాను. నాగారం (గ్రామం), కోనరావుపేట (మండలం), ఖరీమ్‌నగర్ జిల్లాలో 100 గృహాలు మంత్రిగారు ఇచ్చినప్పటికీ సంబంధిత కార్మిక శాఖామంత్రి ఒప్పుకున్నప్పటికీ గృహాలు కట్టించలేని పరిస్థితి ఉంది. స్పెషల్ ఎగ్జాంపుల్‌గా రాష్ట్రంలో వెంటనే ఇబ్బందులను తొలగించడానికి ప్రయత్నం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా బీడీ కార్మికులకు ఈ సదుపాయాలు కల్పించడంలో స్పష్టమైన ఆలోచన రాష్ట్రప్రభుత్వం చేయాలని మనవిచేస్తున్నాను.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల) :– అధ్యక్షా, ఈ బీడీ కార్మికుల సంఘానికి నేను అధ్యక్షుడిగా చాలా కాలంగా ఉంటున్నాను. లక్షల మంది బీడీ కార్మికులు ఈ మొత్తం మహబూబ్‌నగర్, రంగారెడ్డి, అదిలాబాద్, ఖరీమ్‌నగర్, నిజామాబాద్, మెదక్, వరంగల్, నల్గొండ మొత్తం తెలంగాణా ప్రాంతాలు ఉన్నాయి. సర్కారు జిల్లాల్లో ప్రకాశం, నెల్లూరు ఉన్నాయి. రాయలసీమలో చిత్తూరు, కర్నూలు ఉన్నాయి. మొత్తం దాదాపు పదమూడూ, పద్నాలుగు జిల్లాల్లో ఎనిమిది లక్షల మంది బీడీ కార్మికులు పని చేస్తున్నారు. ఎనిమిది లక్షల మంది బీడి కార్మికులు పని చేస్తున్నారు కనీసం మూడు 1–: లక్షల రూపాయల కంటే ఎక్కువ రాలేదు దానిని బట్టి ప్రభుత్వం, లేబర్ డిపార్టుమెంటు మ ఎంత బాధ్యతగా వ్యవహరిస్తోందో దీనిని బట్టి మనకు అర్థమౌతోంది, బీడి కార్మికులకు 30–3–1992 వ తేదీన కనీసవేతనముల చట్టము ప్రకటించారు కానీ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కార్మికులకు కనీస వేతనాలు సవరించాలని స్టాట్యుటరీ రైట్ ఉంది. దురదృష్టం ఏమంటే మనము ఇప్పుడు ఫిబ్రవరి చివరిలో ఉన్నాము, ఇప్పటి వరకు దీనికి సంబంధించి చిత్తు జి. ఓ. రాకపోతే ప్రభుత్వం కళ్ళు మూసుకొని నిద్రపోతున్నదా అని అడుగుతున్నాను. దీనికి నా తీవ్ర నిరసన తెలియజేస్తున్నాను. వెంటనే 30–3–94 నాటికి కనీస వేతన చట్టాన్ని సవరించి ప్రకటించిన తేదీ నుంచి అమలు జరపవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పైన కార్మిక శాఖపైన ఉందని మనవిచేస్తున్నాను. బీడి కార్మికులకు రా మెటీరియల్ కూడా సక్రమంగా అందించడంలేదు. ఈ విషయమై వెంటనే స్పందించి రా మెటీరియల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అనేక లక్షలాది అనేక సంవత్సరాలుగా పోరాడి "వేరియబుల్ డియర్‌నెస్ అలవెన్సు తెచ్చుకొన్నప్పటికీ వారికి 30–3–92 వి.డి.ఎ. ప్రకటించినా ఇంతవరకు దీనిని అమలు జరగనీయకుండా కోటీశ్వరులైనటువంటి బీడి యజమానులు హైకోర్టుకి వెళ్ళి స్టే తెచ్చి అమలు జరగనీయకుండా చేస్తే మేము వెకెట్ చేయించాము, ఈ విషయములో ప్రభుత్వ చిత్తశుద్ధిని నేను శంకిస్తున్నాను. నేను

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము : వేతనాలు, సంక్షేమ పథకాలువంటి, రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యలను గూర్చి.

అధ్యక్షునిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ బీడి వర్కర్స్ యూనియన్ తప్ప మిగిలిన యూనియన్‌లన్నీ యజమాన్యానికి అమ్ముడు పోయినాయని మీద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాదు కరువు భత్యం వచ్చింది, జీరో మొదలుకొని 25 రూపాయల వరకు ఎవరికైతే వేతనము వస్తుందో వారికి 1-4-1992 వ తేది నుంచి మూడు రూపాయల నలభై అయిదు పైసలు వస్తుంది, తరువాత ప్రతి ఆరు నెలలకు ఈ కరువు భత్యం సవరించాలి. 1-10-92 నుంచి అయిదు రూపాయల ఇరవై అయిదు పైసలు, 1-4-93 నుంచి ఏడు రూపాయల ఇరవై అయిదు పైసలు జీరో మొదలుకొని 25 రూపాయలు వస్తుంది అలాగే 50 నుంచి 75, 75-100, ఇలాగే రెండు వేల రూపాయల వరకు కూలీలకు వేతనాలు వస్తాయి. ఇది ప్రభుత్వమే నిర్ణయించింది, దీనికి నా హృదయపూర్వకమైన సంతోషం తెలియజేస్తున్నాను, దీనిని అయలు పరవడం లేదు హైకోర్టు స్టే వెకేట్ చేసినది వెంటనే అమలు చేయాల్సిన బాధ్యత కార్మిక శాఖపై ఉంది. నాలుగు నెలసరి వాయిదాలలో ఈ బకాయిలను 1-4-1992 నుంచి హైకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం అమలు చేయాలని కోరుతున్నాను. ఒక్కొక్క కార్మికునికి మూడువేల రూపాయలు రావాల్సి ఉంది ఆ ప్రకారంగా అమలు పర్చాలని కోరుతున్నాను. కార్మికశాఖమంత్రి గారిని అడుగుతున్నాను 1-10-93 నుంచి కరువు భత్యం రావాలి అది ఎందుకు ప్రకటించలేదని. కన్స్యూమర్ ప్రయిస్-ఇండెక్స్ మీరే ప్రకటించాలి కాని ప్రకటించలేదు 1-4-94 నుంచి ఇంకొక్క నెలకు కరువు భత్యం రావాల్సి ఉంది దాని విషయంలో కూడా మీరు సైలెంటుగా ఉన్నారు. 1-10-93 న ఏదైతే ఉందో దానిని ప్రకటించలేదు కారణం అడుగుతున్నాను.

బీడి కార్మికులు ఇండ్ల స్థలాల గురించి విద్యాసాగర్‌రావు గారు చెప్పారు ఈ ఇండ్లు చాలా మందికి రాలేదు. ఈ విషయంలో కొన్ని చిక్కులు ఉన్నాయి హౌజింగ్ మంత్రిగారు, లేబర్ మంత్రిగారు ఇద్దరు సమన్వయంగా దీనిని పరిష్కరించవలసి ఉంది. ముఖ్యంగా ఈ బీడి కార్మికులు ఎస్.సి. ఎస్.టి. బి.సి.లు అగ్ర కులాల వారు కొద్ది మంది ఉన్నారు కాబట్టి వారికి ఇండ్ల స్థలాలు చూపించాల్సిన బాధ్యత మీపై ఉంది అలాగే వారికి ఇచ్చే 16 వేల రూపాయలు పెంచేట్లు చేయాలని కోరుతున్నాను.

బీడి కార్మికులు అనేక రకాలైన రోగాలకు గురౌతున్నారు, వారు నిత్యం పొగాకు, తంబాకులు చుట్టి చుట్టి వారి చేతులు ముడతలు పడిపోతున్నాయి ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం ఆరు గంటల వరకూ కష్టపడుతూ వారి పిల్లలకు పాలు ఇచ్చే సమయం లేనటువంటి పరిస్థితి వస్తోంది. అలాగే వారికి టి.బి., సిరికాస్, క్యాన్సర్ మొదలైన జబ్బులు వస్తున్నాయి కాబట్టి ప్రతి వెయ్యి మందికి ఒక ఆసుపత్రి కట్టాలి, అని కోరుతున్నాను. ప్రతి నెలకు ఒకసారి డాక్టర్ వెళ్ళి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకోవాలి అవసరమైన సలహాలు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. ఈ విషయంలో కార్మిక శాఖ మంత్రి గారు వెంటనే ఆలోచించాలని కోరుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఇప్పుడు రెండు జోన్‌లు పెట్టారు, ఇది అన్యాయం అండీ. హైదరాబాదు రెండవజోన్, ఇక్కడ వేతనాలు తక్కువ ఇస్తున్నారు, అంతేకాదు మహబూబ్‌నగర్, అదిలాబాద్ జిల్లా కేంద్రం కూడా ఆ రకంగా రెండవ జోన్‌లో పెట్టారు ఈ జోన్ సిస్టమ్ రద్దు చేయాలి, ఒకటే జోన్ ఉండాలి. మిగిలిన జోన్‌లను కలపాలని ప్రత్యేకంగా లేబర్ మినిస్టర్ గారికి విజ్ఞాపన చేస్తున్నాను. మన హైదరాబాదులో బీడీ కార్మికులు కొన్ని వేల మంది ఉన్నారు, అయినా ఒక్క చట్టం కూడా అమలు జరగడంలేదు, స్టాచుటరీ రూల్స్ లేవు, అయిడెంటిటీ కార్డులు లేవు, హైదరాబాదులో మొత్తం ఉండి బీడీ కార్మికులకు ఒక అడవి లాగా ఉంది కాబట్టి లక్ష్మీనారాయణగారు అంతకు ముందున్న శ్రీ పి. జనార్ధన రెడ్డిగారు అంతకు ముందున్న శ్రీ చిత్తరంజన్ గారు చాలా ప్రయత్నాలు చేశారు, అయినా ఆ ప్రయత్నాలు నేటివరకు సఫలీకృతం కాలేదు వేలాది మందికి కనీస వేతనాలులేవు గుర్తింపు కార్డులు లేవు, ముఖ్యంగా ఇక్కడ ముస్లిమ్ లేడీస్ ఉన్నారు వారు బయటకు రారు, అందువల్ల ఇటువంటివి సక్రమంగా చేయాలి స్టాచుటరీ రైట్స్‌ని హైదరాబాద్‌లో అమలు జరుపవలసినదిగా కోరుతున్నాను. అంతేకాదు ఈ రోజు బీడి కార్మికుల పిల్లలకు 11-
చదువులు చెప్పిస్తాం అంటున్నారు. ఎంత మందికి చెప్పిస్తారు? ఎంతవరకు చెప్పిస్తారు? ఉ.
ఏదో 250 రూపాయలు వాళ్ల ముఖాన పారవేసినంత మాత్రాన సరిపోతుందా? మీరు ఎంత సెస్సు వసూలు చేస్తున్నారు? యాజమాన్యం దగ్గర నుండి, బీడీ కార్మికులనుండీ కోటాను కోట్ల రూపాయలు సెస్సు వసూలు చేస్తున్నారు. కనుక కార్మికులు పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత మీ మీద వుంది. అదీ వాళ్ళు ఎంత వరకు చదువుకుంటే అంతవరకు, ఎంతమంది చదువుకుంటే అంతమందికీ, ఏ రకం చదువు కోరుకుంటే ఆ చదువూ చెప్పించవలసిన బాధ్యత మీకు ఉంది. ఎందుకంటే బీడి కార్మికులు చాలా మంది యస్.సి., యస్.టి., బి.సి., మైనారిటీ వర్గానికి చెందిన ముస్లిములు వున్నారు. వారందరికీ చదువు చెప్పించవలసిన బాధ్యత మీ మీద వుంది. ఈ బీడి కార్మికులు మన దేశంలో ప్రధానంగా తెలంగాణా ఏరియాలో చాలామంది వున్నారు. వ్యవసాయం తరువాత రెండవ జీవనాధారం ఈ బీడిల తయారీ. దీని మీద లక్షలాది ప్రజలాధారపడి వున్నారు. ఇది ఒక కుటీర పరిశ్రమగా రూపొందింది. తెలంగాణాలో దీనిని జీవనాధారంగా చేసుకున్న కార్మికులు 5, 6 లక్షల మంది వున్నారు. కనుక దీని మీద ప్రత్యేక శ్రద్ధ ప్రభుత్వం తీసుకోవలసివుంది. నా డిమాండ్స్ మీ ముందు వుంచుతున్నాను. ఈ విషయమై శ్రద్ధగా ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. వెయ్యి బీడీలు చుట్టడానికి 18.60 పైసలు ఈ రోజు వుంది. అదీ 30-3-1992 ప్రకారం చెల్లిస్తున్నారు. దానిని ముప్పై రూపాయలకు పెంచండి. వెయ్యి బీడీలు చుట్టడానికి సరిపోయే ఆకు, తంబాకు, రామెటీరియల్ వారికి సప్లై చేయండి. ప్రభుత్వం ప్రకటించిన వి.డి.ఏ వారికి యివ్వండి. 1.3.94 తేదీనుంచీ రాష్ట్రహైకోర్టు ప్రకటించిన ప్రకారం 300 కోట్ల రూపాయలు బీడీ కార్మికుల బకాయిలూ చెల్లించవలసిందిగా కోరుతున్నాను. (1.10.1993) 1.10.1993 తేదీన ప్రభుత్వం

ప్రకటించిన ప్రకారం వి డి ఎ వారికి యివ్వండి. 1.4.94న కూడా వారికి వి.డి.ఎ. రావాల్సి వుంది. అది కూడా ప్రకటించవలసిందిగా కోరుతున్నాను. తరువాత బీడి కార్మికులకు ఇళ్ళు కట్టుకునే అవకాశం కల్పించాలి. ఏదో 5 వేలో 10 వేలో కార్మికులకో కాకుండా మొత్తం బీడి కార్మికులకు ఈ అవకాశం కల్పించాలి. ఇళ్ళు కట్టుకునేందుకు జాగాలు కూడా ప్రభుత్వమే యివ్వాలి. తరువాత బీడీ కార్మికుల పిల్లలకు చదువు చెప్పించడం, వారెంతవరకూ చదువుకుంటామంటే అంతవరకూ చదివించడం, వస్త్రాలూ, ఆహారం, పుస్తకాలూ యిప్పించాలి. ప్రసూతి సౌకర్యములు 3 నెలల పాటు నెలకు 700 రూపాయల చొప్పున ఖచ్చితంగా వేతనం వారికి యిప్పించాలి. అంతేకాకుండా వెయ్యిమంది బీడీ కార్మికులకు ఒక హాస్పిటల్ ఏర్పాటు చేయాలి, కార్మికులకేకాక వారి కుటుంబంలోని వారికి కూడా వైద్య పరీక్షలు ప్రతినెలా చేయించడం, అవసరమైన సలహాలు యివ్వడం, మందులు యివ్వడం కూడా చేయాలి. కోనరావుపేట మండలం నాగారం గ్రామం, అది విద్యాసాగరరావు గారి వూరు. అది నా నియోజకవర్గానికి ప్రక్కనే వుంది. నాగారం గ్రామానికి 100 యిళ్ళు యిస్తాం అని హౌజింగ్ మినిస్టర్ వాగ్దానం చేశారు. వాటిని వెంటనే యివ్వవలసిందిగా కోరుతున్నాను. నేడు బీడి కార్మికుల పరిస్థితి చాలి దారుణంగా వుంది. ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

కార్మిక ఉపాధి కల్పనశాఖమంత్రి (శ్రీ కన్నాలక్ష్మీనారాయణ):– అధ్యక్షా, మన రాష్ట్రంలో రిజిస్టరయిన బీడి పరిశ్రమలు 6735 వున్నాయి. వాటిలో 3.92 లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారు. బీడి పరిశ్రమలు రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తరాది జిల్లాలో అంటే ఆదిలాబాదు, నిజామబాదు, కరీంనగరు, వరంగల్లు, మెదక్, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాలలో ఉన్నాయి.

బీడి కార్మికులకు కనీస వేతనాలను 5–2–1992 తేదీగల మహిళాభ్యుదయం శిశు సంక్షేమం, కార్మిక (కార్మిక–11) శాఖ ఎం.ఎస్.నెం. 22 జి.ఓ. లో నిర్ణయించారు. అది 30.3.92 తేదీనుండి అమలులోకి వచ్చాయి. 1వ జోనులో 1000 పెద్ద రకం బీడీలు చుట్టడానికి 18 రూపాయల 65 పైసలు చొప్పున, 1000 మధ్య రకం బీడీలు చుట్టడానికి 17 రూపాయల, 85 పైసలు చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నారు. 1వ జోనులోని 12 జిల్లాలలో 46 ప్రకటిత ప్రాంతాలు ఉన్నాయి. 1వ జోను క్రిందికిరాని మిగతా ప్రదేశాలు ఉన్న 2వ జోనులో, 1000 పెద్ద రకం బీడీలు చుట్టడానికి 17 రూపాయల, 85 పైసలు, 1000 మధ్య రకం బీడీలు చుట్టడానికి 16 రూపాయల 70 పైసలు చొప్పున కనీస వేతనాలు చెల్లిస్తున్నారు. నైపుణ్యంలేని, నైపుణ్యంగల ఇతర ఉద్యోగులకు నెలకు రూ. 750/– ల నుండి రూ. 1950/– ల వరకు వేతనాలను చెల్లిస్తున్నారు.

అదే జి.వో.లో వ్యత్యాసంతో కూడిన కరువు భత్యం అంశం వుంది. యాజమాన్యం వారు నెం. 8715/92, 7867/92 మొదలైన రిట్ పిటిషన్సులో ఈ కరువు భత్యాన్ని సవాలు చేశారు. ఆ రిట్ పిటిషన్లు పెండింగులో ఉండగా యాజమాన్యంవారు ఉద్యోగుల సంఘంతో ఒప్పందం కురుర్చుకొని ఆ ప్రకారం చెల్లింపులు చేస్తున్నారు. హైకోర్టు నెం. 9248/91 మరియు బ్యాచి రిట్ పిటిషన్లను విచారించి 29-1-1994 తేదీ గల తమ ఉత్తరువులలో ఆ రిట్ పిటిషన్లను కొట్టివేసింది. యాజమాన్యాలు ప్రస్తుత సంవత్సరపు ఉగాదితో ప్రారంభించి నాలుగు సమాన వాయిదాలలో వ్యత్యాసంతో కూడిన కరువు భత్యాన్ని చెల్లించవాల్సివుంది, 1000 బీడీలకు 30 పైసల చొప్పున వసూలు చేసిన బీడీపన్ను సంవత్సరానికి సుమారుగా మొత్తం రెండు కోట్లు వుంటుంది.

అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలు క్రింది విధంగా వున్నాయి.

(1) వైద్య సౌకర్యం.,
(2) ప్రసూతి సౌకర్యం.,
(3) బీడి కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్పులు.,
(4) పాఠశాల పిల్లలకు యూనిఫారంలు సరఫరా.,
(5) వినోద సౌకర్యాలు, గృహ నిర్మాణానికి సహాయాన్ని సమకూర్చడం.

ప్రభుత్వం 18-2-1992 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, కార్మిక (కార్మిక-III) శాఖ ఎం.ఎస్.నెం. 28 జి.ఓ.లో 10,000 గృహాల నిర్మాణాన్ని ఆమోదించింది. ఈ కార్యక్రమాలను హైదరాబాదులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ అమలు చేస్తుంది. ఈ కార్యక్రమానికి సంక్షేమనిధి నుండి రూ. 5,000/– సబ్సిడీ, ఆర్థిక సహాయ ఏజెన్సీల నుండి రూ. 4,750/– రుణం, లబ్ధిదారు నుండి రూ. 250/– లు విరాళం రూపంలో ఆర్థిక సహాయం లభిస్తుంది. రుణాన్ని పెయిర్ గ్రోత్ హౌసింగ్ ఫైనాన్సు లిమిటెడ్, ఇండియన్ హౌసింగ్ ఫైనాన్సు లిమిటెడ్, ఆంధ్రాబ్యాంకు హోం ఫైనాన్సు లిమిటెడ్ నుండి తీసుకోవడం జరిగింది. మన రాష్ట్రం ఈ కార్యక్రమాన్ని అమలు పరచడంలో ఇతర రాష్ట్రాల కంటే అగ్రగామిగా ఉంది.

వీటికి అదనంగా, ప్రభుత్వం 7-2-94 తేదీగల మహిళాభ్యుదయం, శిశుసంక్షేమం, కార్మిక (కార్మిక-III) శాఖ ఆర్.టి.నెం. 315 జి.ఓ. లో మరో 10,000 గృహాలను మంజూరు చేసింది. ఒక్కొక్క ఇంటి ఖర్చును రూ. 15,000/– లుగా సవరించారు. దీనికోసం సంక్షేమనిధి నుండి రూ. 7,500/– సబ్సిడీ, ఆర్థిక సంస్థలనుండి రూ. 6,500/– ల రుణం, లబ్ధిదారు నుండి రూ. 1000/– లు విరాళం రూపంలో ఆర్థిక సహాయం అందుతుంది.

రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము . వేతనాలు, సంక్షేమ పథకాలువంటి, రాష్ట్రంలోని బీడీ కార్మికుల సమస్యలను గూర్చి.

ఈ ఇండ్ల నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించేందుకు చర్య తీసుకోవడం జరుగుతున్నది ఇపేగాక గౌరవసభ్యులు విద్యాసాగరరావుగారు కృష్ణయ్యగారూ ఈ బీడి కార్మికుల గుర్తింపు విషయంలోగానీ, సంక్షేమ విషయంలోగానీ మన రాష్ట్రం ఇతర రాష్ట్రాలకన్నా చాలా తక్కువ నిధుల్ని పెడుతున్నదనీ, సెస్సు వసూలు మాత్రం చాలా ఎక్కువగా తీసుకుంటున్నదనీ అంటున్నారు కానీ 1991–92 నుంచీ, 1992–93 నుంచీ మనం ఈ సెస్సు ట్యాపింగ్ విషయంలో ఇతర రాష్ట్రాలకన్నా ఎక్కువగా యిస్తున్నాం. 1992–93లో 2.1 కోటి రూపాయలు సెస్సు కలెక్టు చేస్తే, సెంట్రల్ గవర్నమెంటు ద్వారా 3.5 కోట్లు రూపాయలు మనం ట్యాప్ చేశాం అలాగె సంక్షేమ కార్యక్రమాల విషయం తీసుకుంటే స్కాలర్‌షిప్స్ ఏ 10, 300 మందో మాత్రమే బెనిఫిట్ పొందారన్న మాట మాత్రం అబద్ధం స్కాలర్‌షిప్స్ విషయానికి వస్తే 1993–94 సంవత్సరానికి 34 లక్షల రూపాయలు విలువచేసే ఎమౌంటును దగ్గరదగ్గర 10 వేల మంది బెనిఫిట్సు పొందేటటువంటి అవకాశం లభించింది అలాగే యూనిఫారం విషయానికి వస్తే 6.25 లక్షల రూపాయల ఖరీదు చేసే యూనిఫారం 5 వేల మంది తీసుకోవడం జరిగింది. మెటర్నటీ బెనిఫిట్ దగ్గర దగర 3,664 మంది. 9.16 లక్షల రూపాయలు దీనికి అందచేయడం జరిగింది. స్పోర్ట్సు కండక్టు చేయడం కోసం 10 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. రిక్రియేషన్ కోసం ఒక కలర్ టి వి ఇవ్వడం జరిగింది. 1994 ఏప్రియల్ రివైజ్డు వేజస్ ఇవ్వవలసిన అవసరం ఉందని చెప్పారు దానికి సంబంధించిన రిట్‌పిటీషన్ హైకోర్టులో వేయడం వల్ల దానికి తగిన చర్యలు ప్రభుత్వ పరంగా తీసుకోబడుతున్నాయి. సింగిల్ విండో విషయానికి వస్తే గౌరవసభ్యులు విద్యాసాగర్ రావుగారు చెప్పినట్లు సర్వంచి గుర్తించిన బీడీ కార్మికులకు ఇళ్లు ఇవ్వాలనే విషయానికి మరి గవర్నమెంటు గ్యారంటీకి మేనేజ్‌మెంటు రావాలని, సర్పంచి గ్యారంటి రావాలని దానిని ఐడింటిఫికేషన్‌కి దీనికి కుదరడంలేదు. ఈ స్కీమ్ సెంట్రల్ గవర్నమెంటు స్కీమ్ మొన్న ఢిల్లీ వెళ్లినప్పుడు సెంట్రల్ మినిష్టర్ శ్రీ సంగ్మాగారిని కలిసాను భారతదేశం మొత్తంలో ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ఇళ్లను టేక్‌అప్ చేసిందని ఏ రాష్ట్రం తీసుకోలేనటువంటి పరిస్థితులలో మేము చేస్తున్నామని కాబట్టి దీంట్లో ఉన్నటువంటి రిలాక్సేషన్ ఇవ్వాలని వారిని అడిగాను. డ్రాపు అవుట్సు విషయంలో కాని లేకపోతే ఫస్టుస్టేజ్ పూర్తి అయ్యే దాకా లింటల్‌స్థా దాకా వచ్చే ఫస్టు ఇన్‌స్టాల్‌మెంటు పద్ధతి కాకుండా ఫస్టు స్టేజిలో కొంత ఇన్‌స్టాల్‌మెంటు ఇవ్వాలనేది అడగడం దానికి సంగ్మాగారు ఒప్పుకున్నారు ఎక్కువ టేక్‌అప్ చేస్తున్నాము కాబట్టి డిక్లేటుచేసేటటువంటి పరిస్థితులలో మన ప్రభుత్వం సెంట్రల్ గవర్నమెంట్‌ను కన్విన్సు చేసేటటువంటి ఉద్దేశ్యంతో నేషనల్ లెవెల్ సెమినార్ ఆంధ్రలో పెట్టడం జరిగింది. చాలా టీమ్సు కూడా రాష్ట్రానికి వచ్చి ఆ రాష్ట్రాలలో జరిగే విధంగా చూస్తున్నారు. బీడీ కార్మికులకు తీసుకొనేటటువంటి సంక్షేమ కార్యక్రమాల కోసం సభ్యులు చేసినటువంటి సూచనలు, కొన్ని మంచి సూచనలుకూడా ఉన్నాయి దానిని పరిశీలిస్తానని వారికి తెలియపరుస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, బీడీ కార్మికుల సమస్య మంత్రిగారికి గాని లేకపోతే సంబంధిత అధికారులకు చిత్తశుద్ధి లేదని కాని వ్యతిరేకం కానీ కాదు. ఆ విధానాలను అవలంభించే ఆలోచన, దీనికి సంబంధించినటువంటి సంస్థల మధ్యన సమన్వితం లోపించింది. దీనికి ఏకగవాక్ష పద్ధతి లేకపోతే ఇది సఫలీకృతం కాదని ఆలోచించండి. ఎన్యూమరేషన్ గురించి 8 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారు అంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం 3 లక్షల మంది అన్నారు. మెటర్నిటీ బెనిఫిట్ మంత్రిగారి లెక్కల ప్రకారం కేవలం 300 మందికి మాత్రమే. ఈ రాష్ట్రంలో బీడీ పరిశ్రమ గుర్తించినప్పటినుంచి భారతప్రభుత్వం ఎంత జమపెట్టింది. వెల్ఫేర్‌ఫండు ఎంత డబ్బును ఖర్చుపెట్టిందో చెప్పగలుగుతారా అని మనవిచేస్తున్నాను. నేను 8 సంవత్సరాలు ప్రయత్నంచేశాను ఆఫీస్ లొకేట్చు చేసేదానికి, ఎన్నో రోజులు తిరిగాను. ఇది చెప్పలేనటువంటి పరిస్థితి ఇది. ఉన్నత స్థాయి సంఘాన్ని నియమించి కనీసం నాన్ అఫీషియల్స్‌ను సెంట్రల్ గవర్నమెంటు స్కీమ్ కాబట్టి కొంచెము ఇబ్బంది. కనీసం రాష్ట్ర ప్రభుత్వపరంగా ఉన్నత స్థాయి సంఘాన్ని శాసన సభ్యులతోను అధికారులతోను నియమించమని కోరుతున్నాను. 90 రోజులు బీడీ కార్మికులు ఒక కండిషన్‌లో బీడీలు చేస్తే ఐడెంటిఫై కార్డు వస్తుంది. కంపెనీ ట్యాక్స్ ఎవాయిడ్ చేయడానికి ఎన్నో పార్సల్ కంపెనీలు నడుస్తున్నాయి. ఇప్పుడు నేను చెప్పిన గ్రామం నాగారంలో, కృష్ణగారికి కూడా తెలుసు. బీడీ కార్మికురాలు బీడీలు చేస్తుంది కేవలం టెక్నికల్ గ్రౌండ్స్ ద్వారా బెనిఫిట్సుకు అవకాశం లేకుండా చేశారు. మీ లేబర్ డిపార్టు వాళ్లను చూడమనండి. హైదరాబాదులో ఉన్నటువంటి రికార్డ్స్ చూడండి ఆమె బీడీలు చేస్తున్నట్లు; మీరు వెంటనే స్కీములో అవకాశం కల్పించే దానికి ఆలోచన చేస్తారా అని మనవిచేస్తున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా, రాష్ట్ర స్థాయిలో ఒక బాడీ ఉంది. కార్మికుల సంక్షేమం చూడడానికి ఒక బాడీ ఉన్నది. నేను మంత్రిని అయిన తరువాత కూడా దీనిని మీటింగుకు పిలిచి రెవ్యూచేయడం జరిగింది. వర్కర్సు ఐడెంటిఫికేషన్ వాస్తవం అయినప్పటికి ఈ మధ్య ఇన్‌ఫోర్సుమెంటు ద్వారా జరిగినటువంటి సర్వే 3.2 నుంచి 3.94 దాకా రావడం జరిగింది. ఇంకా సర్వే జరుగుతుంది. సింగిల్ విండో సిస్టములో దానిని గురించి పరిశీలిస్తాను.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, బీడీ కార్మికుల సమస్యలు ఎన్నో వున్నాయి. ఇందాక విద్యాసాగరరావుగారు అన్నట్లు 8 లక్షల మంది కార్మికులలో, సగం మంది బాల కార్మికులే ఉన్నారు. ఈ సమస్యలు ఐడెంటిఫై చేయడానికి కనీసం ఇవి అన్నీ గుర్తించడానికి అన్ని పార్టీలతో మీటింగు ఏర్పాటుచేయండి. సమస్యలు కొన్ని బయటకు వస్తాయి. మనం వర్కుఔటు చేయవచ్చు. వైద్య సౌకర్యాలు గురించి కొన్ని మొబైల్ డిస్పెన్సరీలు ఉన్నాయి. డిస్పెన్సరీలు ఓపెన్ చేశారు. కాని కంటెమ్పరుగా వర్కర్సు రోలు

చేయడంవల్ల ఎన్నో డిసీజెస్ వాళ్లను వస్తున్నాయి. టి.బి. కొలికొసెస్ అనేటటువంటి క్రానిక్ డిసీజెస్ వస్తున్నాయి. ఇక్కడ డిస్పెన్సరీస్‌లో 2 రూపాయల వర్తు వరకు మాత్రమే మందులు ఇస్తున్నారు. వాళ్ల ప్రాణానికి క్రానిక్ డిసీజెస్ వస్తున్నాయి. వీళ్లకు డబ్బులేదు. ఆర్థిక సహాయం చేయాలి. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు జిల్లాకు ఒకటి చొప్పున ఏర్పాటుచేసి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసేదానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. మీ దగ్గర సెస్ ఉంది. కేంద్ర ప్రభుత్వం దగ్గర సెస్ ఉంది. దాని నుంచి ట్యాప్ చేసి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుచేయడానికి నిర్ణయం తీసుకోండి. అదే విధంగా సమస్యలు ఐడెంటిఫై చేయడానికి ఈ సమస్యలు కూలంకషంగా చర్చించడానికి అన్ని పార్టీల సభ్యులతో మీటింగు ఏర్పాటుచేయండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- అధ్యక్షా! అన్ని పార్టీల సభ్యులతో మీటింగు పెట్టడానికి నాకు ఏమీ అభ్యంతరం లేదు. క్రానిక్ డిసీజెస్ విషయంలో టి.బి. కేసులలో దగ్గర దగ్గర 307 మందిని కొనుగొన్నాము 4.5 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడం జరిగింది. కాన్సర్ 3 కేసులు ఐడెంటిఫై చేశాము. లెప్రసీ ఒక కేసు ఐడెంటిఫై చేశాము. క్యాన్సరుకి దగ్గర దగ్గర 17,216 రూపాయలు ఖర్చుపెట్టాము. లెప్రసీకి 900 రూపాయలు ఖర్చు పెట్టాము. ఈ క్రానిక్ డిసీజెస్ విషయంలో కూడా వెల్ ఫండు ఖర్చుపెట్టడం జరుగుతుంది.

12-00 మ. డాక్టర్ టి. రాజేశ్వరరావు (వర్ధన్నపేట):- అధ్యక్షా, బీడీలు తయారుచేసే ప్రెమిసిస్‌లు చాలా కంజెస్టెడ్‌గా ఉంటున్నాయి. అక్కడ మినిమం ఎమినిటీస్ కూడా లేవు. లాట్రిన్స్, బాత్‌రూమ్స్ లేవు. అక్కడ అనుకూలమైన వాతావరణం - గాలి, వెలుతురు ఉండటం లేదు. మీరు ఇనస్పెక్షన్సు ఇచ్చి ఆ ప్రెమిసిస్ అనుకూలంగా ఉండేట్లు చూడండి. మినిమం ఎమినిటీస్ మెయిన్‌టెయిన్ చేయడానికి మీరు ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- మీరు చెప్పినటువంటివి అక్కడ ఉన్నాయో లేవో, చూడాలి కదా. అవి లేకపోతే కేసులు పెట్టిస్తాము.

డాక్టర్ టి. రాజేశ్వరరావు:- మీరు టూర్ చేస్తామని అంటే మీతోబాటు ప్రతిపక్ష నాయకులు కూడా వస్తారు. మీరు చూడండి. అక్కడ హారిబుల్ కండిషన్సు ఉన్నాయి. చిన్న రూములో 30, 40 మంది పిల్లలు, పెద్దవారు ఉండి పనిచేస్తూ ఉంటారు. There are horrible conditions. There are not even minimum facilities. I request the Hon. Minister through you to visit a few factories, see the conditions and take a decision.

శ్రీ కాన్నా లక్ష్మీనారాయణ:– నేను విజిట్ చేస్తాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య:– అధ్యక్షా, మంత్రిగారు చాలా ముఖ్యమైన విషయాలు దాటవేస్తున్నారు. 30.3.1994వ తేదీనాటికి మీరు కనీస వేతనాల చట్టం ప్రకటించాలి. ఆ రకంగా మీరు వెయ్యి బీడీలు చుట్టే కార్మికులకు 30 రూపాయలు ప్రకటించడానికి మీరు సిద్ధమేనా? శ్రీ విద్యాసాగరరావుగారు మంచి సూచన చేశారు. లక్షలాదిమంది బీడీ కార్మికులకు కనీస వేతనాల చట్టం లేదు. చట్టపరమైనవి కూడా అమలు జరగడం లేదు. వాటి గురించి ఏమైనా సలహాలు ఇవ్వడానికి, వాటిని అమలుజరిపించడానికి ఒక ఉన్నత స్థాయి సంఘాన్ని అధికారులు, కొంతమంది లెజిస్లేటర్సుతో కలిపి వేయమని చెప్పారు. ఇది ఆచరణయోగ్యమైనది. దానికి మంత్రిగారు ఏరకమైన సమాధానం చెప్పడం లేదు. ఏదో సంఘం ఉందని అంటున్నారు. బీడీ కార్మికుల పిల్లలకు విద్యావకాశాలు ఏర్పాటు చేస్తారా అనేదానికి మంత్రిగారి దగ్గరనుంచి సమాధానం లేదు. లక్షలాదిమంది బీడీ కార్మికులకు 900 రూపాయలు అంటున్నారు. క్యాన్సర్‌కు 1600 రూపాయలు ఖర్చు చేసా మని అంటున్నారు. అది అధికారులు పోయిరావడానికా లేక లెప్రసీ నివారణకా? వెయ్యి బీడీ కార్మికులకు ఒక హాస్పిటలు కావాలని అడిగాము, దానిని గురించి కూడా చెప్పాలి. ప్రతి నెల బీడీ కార్మికులకు వైద్య పరీక్షలు చేయాలి. దానిని గురించి కూడా చెప్పలేదు. ఆకు, తంబాకు వెంటనే ఇస్తారా? యజమానులమీద అటువంటి యాక్షను తీసుకుంటారా? గత 10 సంవత్సరాలనుంచి యాజమాన్యాల మీద చర్య తీసుకోవడం లేదు. ఇప్పుడు తీసు కుంటారా? ఈనాడున్నటువంటి రేట్ల ప్రకారం వెయ్యి బీడీలకు 30 రూపాయలు చొప్పున ఇస్తారా?

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:– శ్రీ కృష్ణయ్యగారు ఎప్పుడూ అడిగేది అడగడమే తప్ప చెప్పేది వినే పరిస్థితి లేదు. నేను చెప్పాను. వేరే వాటితోబాటు మినిమం వేజెస్ కూడా ఒకేదానిలో ఉండి జనవరిలో కోర్టులో కేసులు కొట్టివేయడం జరిగింది. రివైజ్డ్ వేజెస్ గురించి తగిన చర్యలు తీసుకొంటున్నామని చెప్పాను. దానితోబాటు కలిసి ఉంది డి.ఎ. రివైజ్డ్ మినిమం వేజెస్ ఇవ్వడానికి ప్రభుత్వపరంగా చర్యలుతీసుకొంటున్నాము. అది ఇందాక చెప్పాను. అది మీరు వినలేదు. ఏదో స్థాయి కమిటీ ఉందని అన్నారని అంటున్నారు. స్టేట్ లెవెల్‌కు సంబంధించిన బాడీ ఉంది. దానిలో వెల్ఫేరు డిపార్టుమెంటు, మినిస్టరు, అన్ని పార్టీలకు సంబంధించినటువంటి వారు, రీజనల్ ప్రావిడెంటు ఫండు కమీషనర్సు, కలెక్టరు, సెంట్రల్ ఎక్సయిజ్ అధికారులు – వీరందరితో కలిపి కమిటీ ఉంది. ఈ సమస్యలు తీసుకొనడానికి ఫ్లోర్ లీడర్స్ అందరితో ఛాంబరులో మీటింగు పెడతారా అని గౌరవసభ్యులు అడిగారు. పెట్టడానికి నాకు అభ్యంతరం లేదని అన్నాను. నేను పెడతాను, ఆ సమస్యల గురించి మాట్లాడడానికి నాకు అభ్యంతరం లేదని చెప్పాను. ఆయన 900 రూపాయలు ఎలాట్ చేసానని అంటున్నారు. 900 రూపాయలు ఖర్చుచేసారు. క్యాన్సర్ యూనిట్‌మీద 17 వేల రూపాయలు ఖర్చుచేసారు. టి.బి. పేషంట్సు మీద నాలుగున్నర

లక్షలు ఖర్చుచేసారు. హెల్తు మీద 8 లక్షలు ఖర్చుచేస్తున్నాము. ఇంకొక 10 యూనిట్స్ కావాలని సెంట్రల్ గవర్నమెంట్‌కు వ్రాయడం జరిగింది. ఆ 10 యూనిట్స్ గురించి మేము పర్స్యూ చేస్తున్నాము. మిగిలిన డిస్పెన్సరీస్ గురించి కూడా వ్రాయడానికి నాకు అభ్యంతరం లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇన్ని లక్షలు ఖర్చు చేసామని మంత్రిగారు చెబుతున్నారు కాని ఎన్ని కోట్లు కలెక్టు చేసారనేది చెప్పడం లేదు. మీరు మన రాష్ట్రంలో బీడీ పరిశ్రమను గుర్తించినప్పటినుంచి సెంట్రల్ ఎక్సయిజ్ పేరిట ఎన్ని కోట్ల రూపాయలు ఎక్యుములేట్ అయినాయి అనే విషయం చెప్పకపోతే ఎలాగ? దీనికి ఉన్నత స్థాయి సంఘం అవసరం. అది నియమిస్తే కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అని కాదు. రాష్ట్రంలో ఇవన్నీ అవగాహన చేసుకొనడం కోసం, ఈ సమస్యలు పరిష్కారం చేసుకొనడం కోసం ఒక ఉన్నత స్థాయి సంఘం అవసరం. ఇన్ని లక్షలు ఖర్చుచేసామని అంటున్నారు కాని ఈ రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సంబంధించిన సొమ్ము ఎన్ని కోట్ల రూపాయలు ఉన్నాయో చెప్పలేక పోతున్నారు.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- నేను ఇందాక చెప్పాను. ఈ సెస్ ద్వారా సంవత్సరానికి 2 కోట్ల రూపాయలు కలెక్షను జరుగుతున్నది. 1992-93లో సుమారు 3 కోట్లు మనం ఖర్చు చేసాము. 1993-94 దగ్గర దగ్గరగా 3 కోట్లు దాటింది. 1984-85లో 58,13,650 రూపాయల సెస్ కలెక్టు అయినది. 16,04,000 రూపాయలు ఖర్చు అయింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచి, బీడీ పరిశ్రమను మీరు గుర్తించినప్పటినుంచి సంవత్సరం వారీగా ఎన్ని కోట్లు వసూలుచేసారు? సమాధానం లేకపోతే మంత్రిగారిని నేను తప్పుపట్టడం లేదు. దురదృష్టవశాత్తు దానికి సంబంధించి అధికారులు చెప్పే పరిస్థితులలో లేరు సమన్వయం లేదు. కనుక దానికి ఉన్నత సంఘం వేస్తే వస్తుంది.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ఇయర్‌వైజ్ కలెక్షన్సు చెబుతున్నాను కదా. 1985-86లో 61,72,673 రూపాయలు కలెక్షను అయితే 17,91,808 రూపాయలు ఖర్చు చేసారు. 1986-87లో 59,76,179 రూపాయలు కలెక్షను అయితే 20,34,467 రూపాయలు ఖర్చు చేసారు. 1987-88లో రూ. 1,86,92,718.27 పైసలు కలెక్షను అయితే రూ. 25,17,516 లు ఖర్చు చేయడం జరిగింది. 1988-89లో రూ. 2,10,31,774 లు కలెక్షను అయితే, రూ. 37,58,425 లు ఖరు చేయడం జరిగింది. 1989-90లో రూ. 2,10,50,684 లు కలెక్షను అయితే రూ. 75,75,000 లు

ఖర్చు చేయడం జరిగింది. 1990-91లో ఒక కోటి 96 లక్షల రూపాయలు కలెక్షను అయితే 50 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 1991-92లో, 2 కోట్ల 16 లక్షల రూపాయలు కలెక్షను అయితే 80 లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది. 1992-93లో 2.1 కోట్ల రూపాయలు కలెక్షను అయితే 3.5 లక్షలు ఖర్చు చేయడం జరిగింది. 1993-94లో దగ్గర దగ్గరగా 3 కోట్లు పైన మనం ఖర్చు పెడతామని ఎక్స్‌పెక్టు చేస్తున్నాము.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సభను టీ బ్రేక్ కోసం 10 నిముషములు వాయిదా వేస్తున్నాను.

(సభ మ. 12.09 ని.లకు వాయిదా పడినది)

(సభ తిరిగి మధ్యాహ్నం 12.21 గం.లకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రకటన

Mr. Deputy Speaker:- The second 304 is postponed for tomorrow. 12 మ.

## ఆర్థిక శాఖామంత్రి ప్రకటన

Sri K. Rosaiah:- Sir, with your permission I am to announce to the House that the figures shown in the statement showing A.P. Budget for 1994-95 at a glance in page (1) of the A.P. Budget in brief for 1994-95 volume-VI, shall be taken as Rupees in Lakhs. అధ్యక్షా, రూపాయలు లక్షలలో అని ప్రింటు కాలేదు. ఆ కరక్షనును దయచేసి పరిగణనలోనికి తీసుకుని అట్లాగ అన్వయించుకోవాలని కోరుతున్నాను.

## సభా కార్యక్రమము

Sri K. Yerrannaidu (Harischandrapuram):- Rajaji International Institute of Public Affairs and Adinistration. ఒక ఇన్విటేషను యిచ్చినారు. అందులో డిసిప్లిన్ అండ్ డెకరమ్ ఫర్ మెంబర్స్‌కు క్లాసెస్ అని వుంది. శాసనసభ్యులకు డిసిప్లిన్ అండ్ డెకరమ్ లేదనా వారి ఉద్దేశ్యం. లేని వారు నేర్చుకోవాలని వారి ఉద్దేశ్యము. వారు పెట్టినటువంటి సబ్జెక్టు ఏమీ బాగాలేదు. ఎంతో ఉన్నతమైన సాంప్రదాయాలు కలిగినటువంటి ఈ శాసనసభలో ఉన్నటువంటి శాసనసభ్యులకు డిసిప్లిన్ అండ్ డెకరమ్ గురించి క్లాసెస్ అని పెట్టినారు. యిదివరలో చాలా పెట్టినారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- యిది హౌస్‌కు సంబంధించినటువంటిది కాదు.

Sri K. Yerran Naidu:- Whatever it may be. Regarding discipline in the House. యిది సాంప్రదాయాలకు సంబంధించినటువంటి విషయం.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- రీసెంట్ ప్రిసైడింగు ఆఫీసర్సు కాన్ఫరెన్సుకు వెళ్లాను. దీని మీద చాలా సార్లు డిస్కస్ చేశారు. యిది హౌస్‌కు సంబంధించిన విషయం కాదు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడండి.

## 1994-95 సంవత్సరమునకు బడ్జెటుపై సాధారణ చర్చ

శ్రీ యన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- అధ్యక్షా, మొట్టమొదటగా మీ ద్వారా అందరికి అభినందనలు తెలుపుతున్నాను. మొట్టమొదట రూల్ ప్రకారం ఆలోచించి నట్లయితే బడ్జెట్ ఏద్యైతే మూవ్ చేసినారో 129 రూలు ప్రకారం ఆయన మూవ్ చేయడం జరిగింది. అయితే ఆయన నిన్న ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ ప్రిపేర్డ్ స్పీచ్ కాకుండా, మాకు సర్క్యులేట్ చేసినది కాకుండా, ఆయన కొన్ని చదవడం జరిగింది. అది కూడా పార్ట్ ఆఫ్ రికార్డు అవుతుందా? లేకపోతే మాకు యిచ్చినది మాత్రమే రికార్డు అవుతుందా? ఆయన చెప్పిన దాని మీద - తమరు రూలింగు యివ్వవలసిందిగా కోరుతున్నాను. అది సర్క్యులేట్ చేయవలసిన అవసరం ఉంది. బడ్జెట్ ప్రకారం రేయాక్టు అవ్వమంటారా? ఆయన మాట్లాడినది దాని ప్రకారం రేయాక్టు అవ్వమంటారా? తమరు రూలింగు యిచ్చిన తరువాత మాట్లాడుతాను. కొన్ని కనివెన్సస్ ఉన్నాయి. అసెంబ్లీ చరిత్రలో ఎప్పుడూ జరుగ లేదు. యిది మొట్టమొదటసారిగా జరిగింది. దీని మీద తమరిని రూలింగు యివ్వవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- సర్ తమరు పర్మిషను యిస్తే నేను చెప్పడానికి ... I have got a submission to make.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- నేను రూలింగు యివ్వాలని కోరింది చైరును. మిమ్మల్ని కాదు.. మిమ్మల్ని ఎక్స్‌ప్లనేషను అడుగలేదు.

శ్రీ కె. రోశయ్య:- ఆయన అంత ఆవేశపడనక్కరలేదు. నేను రూలింగు యిచ్చే వాడిని కాదు. అర్హత లేదు. ఆయన అనుమతి యిస్తే ... I have got a submission. వారు అనుమతి లేదంటే నేను కూర్చుంటాను. కావలసినటువంటిది చెప్పడానికి ఆలోచనలో ఉన్నటువంటివి చెప్పడానికి వారు అవకాశం యిస్తే చెబుతాను. రూల్సు చాలా క్లియరుగా ఉన్నాయి. పార్లమెంటు సాంప్రదాయాలు మీకు తెలుసు. బడ్జెటు ప్రెజెంటేషను ఫిగర్సు, స్టాటిస్టిక్స్, ప్రొవైడు చేసిన డాటాను ఆధారము చేసుకుని బడ్జెటు ఎనలైజు

చేసుకుని వారు ఆలోచనలో వారు చెప్పడము జరుగుతుంది. బడ్జెట్ స్పీచ్ అనేది ఈ రకంగా ఉండాలి, ఆ రకంగా ఉండాలని ఎక్కడా ఏ నిబంధనలోనూ లేదు. పార్లమెంటులో చూశాము. బడ్జెట్ స్పీచ్‌లో అనేక సందర్భములలో చెప్పిన విషయం కేంద్ర ప్రభుత్వము గత నాలుగు సంవత్సరాలుగా మన్‌మోహన్ సింగ్‌గారి ప్రవేశపెట్టిన నాలుగు బడ్జెటులలో ఎన్నో ఉన్నాయి. బడ్జెట్ స్పీచ్ ఏద్వైతే ఉందో అది సభ్యుల కన్వీనియన్సు గురించి సర్క్యులేట్ చేసినాము. తమరు రూలు ఒకసారి చూడండి. There is nothing said about it. This is my submission. డాటా ప్రెజెంటెడ్ అట్లాగ ఉండాలి, యిట్లాగ ఉండకూడదు అని, ఎక్కడా లేదు. ఈ విషయాన్ని పరిగణలోనికి తీసుకోవాలి. యిదీ నా సబ్మిషను.

Sri K. Vidyadhara Rao:- There is something which I want to go on record. It is about the decency and decorum of the House. బడ్జెట్ స్పీచ్ నేను ప్రసంగిస్తున్నాను కదా అని సభ్యులకు బడ్జెట్ స్పీచ్ ప్రజంట్ చేసిన తరువాత ఆయన ప్రసంగిస్తూ ఆయన యిష్టము వచ్చినట్లు స్వేడు రిమార్కులు చేసు కుంటూపోవడం అనేది ఏమి సాంప్రదాయమో, అది డిసెన్సీ అండ్ డెకరమ్‌కు అనుకూలంగా ఉందో లేదో తమరే రూలింగు యివ్వాలి. వారు ఏద్వైతే స్వేడు రిమార్కులు చేసినారో it should also be taken as a statement of facts. దాని మీద మాట్లాడే అవకాశం ఉన్నదా? ఉన్నట్లయితే మాట్లాడే అవకాశం యివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- రోశయ్యగారు చెప్పినట్లుగా - వారు ఏమి చెప్పినప్పటికీ- He has got every right. రికార్డ్సులోకి వెళ్తుంది. అది ప్రాపర్టీ ఆఫ్ ది హౌస్. వారి బుర్రకు బట్టతలలో ఉన్న మెదడు ఉపయోగించి చేసినది యిది అని Everything came in the Press. Whether he has used his complete brain or half brain or full brain we can discuss here. నా అభిప్రాయం ఏమి టంటే రోశయ్యగారు అంత ఫుల్ కానిఫిడెన్సుతో ఆయన స్పీచ్ చదివారు కాబట్టి దాని విషయంలో డీవియేట్ కానవసరం లేదు. చంద్రబాబునాయుడుగారు మాట్లాడేటప్పుడు చదివిన దాని గురించి చెప్పవచ్చు. అందులో రాంగ్ ఏమీ లేదు. అల్లాఉద్దీన్ అద్భుత దీపం అనే మాట అన్నారు. ఆ దీపం వస్తుందా? లేదా? People at large will understand what we are discussing.

శ్రీ కె. రోశయ్య:- నేను యింకొక మాట మనవిచేస్తున్నాను. డీసెన్సీ అండ్ డెకరమ్ గురించి విద్యాధరరావుగారు చెప్పిన దానిలో నేను ఏకీభవిస్తున్నాను. బడ్జెట్ స్పీచ్ విషయంలో ఇన్‌డీసెంట్ అని అనుకుంటే - తెలుగుదేశం పార్టీ సభ్యులు హౌస్‌లో ప్రవర్తన, తీరు, చేస్తున్నటువంటి వ్యవహారం, యివన్నీ కూడా సభా గౌరవాన్ని పెంపొందించే విధముగా ఉన్నాయోమో తమరు ఒకసారి ఆలోచించి చూడండి. డీసెన్సీ అండ్ డెకరమ్ అనేవి మీరు చెప్పినా నేను చెప్పినా - People will read about it.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- విద్యాధరరావుగారికి రోశయ్యగారు, పాపము - ఇన్‌డైరెక్ట్‌గా చెబుతున్నాను. నేను డైరెక్ట్‌గా చెబుతున్నాను. సభ్యతలు గురించి, సాంప్రదాయాలు గురించి, పదాలు గురించి చెప్పినారు. ఈ సభకు అట్టల బోర్డులు పట్టుకుని, నల్ల జండాలు పట్టుకుని తీసుకుని రావడంలో వారి ఉద్దేశ్యం ఏమిటో - అది వారి సంస్కృతా? రోశయ్యగారు - ఆయన మాట్లాడినది తప్పు ఏమిటి? ఏమి తప్పు మాట్లాడినాఫు - రోశయ్యగారు మాట్లాడినది అందరూ విన్నారు. నల్ల జండాలు, పట్టుకుని, బోర్డు అట్టలు పట్టుకుని నిలుచున్నారు. అది సభ్యతా, అది సంస్కృతా? వారే తప్పులు చేసి-ఏదో చిన్న దాని గురించి పట్టుకుంటారేమిటి? టైము అంతా వేస్టు చేస్తున్నారు. వాళ్ళ తప్పులు వాళ్ళు తెలుసుకుని మెదలకుండా *** కూర్చోమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- *** అనే మాటలు రికార్డులలోనికి వెళ్ళడం మంచిది కాదు. ఆ మాటలు ఎక్స్‌పంజ్ చేయండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- వాళ్ళే *** కూర్చున్నారు, చెవులు మూసుకుని, కళ్ళు మూసుకుని కూర్చున్నారు, *** కూర్చోండి అని అనడములో తప్పు ఏమిటి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- *** అనే మాటలు it will not go on record.

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఎవరు ఏమి చేస్తున్నారో - పీపుల్ అబ్జర్వు చేస్తున్నారు వారు ఆ విధముగా అనడం మంచిది కాదు. చీఫ్ విప్‌గారు వారు అంతట వారే విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుంది. It is upto her.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- టైము చాలా తక్కువగా ఉంది. చంద్రబాబునాయుడుగారు మాట్లాడండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టినటువంటి బడ్జెట్ మీద చర్చించడం అనేది చాలా ఇంపార్టెంట్. యిది చాలా ఇంపార్టెంట్ బడ్జెట్. రోశయ్యగారు చెప్పినట్లుగా - ఆయన బట్టతల అంతా కూడా - బట్టతలలో ఉన్నటువంటి మేధాశక్తిని అంతా ఉపయోగించి మొత్తం ఆయన బడ్జెట్‌లో పెట్టినట్లుగా ఆయన చెప్పుకోవడం జరిగింది. అంతేకాకుండా ఈ రోజు ఆయన ఒక అల్లాఉద్దీన్ అద్భుత దీపం ఇస్తే మొత్తం అంతా కూడా మెస్మరిజం చేస్తాను, మార్చేస్తాను అని పాపం వారు చాలా బాధపడిపోతున్నారు. ఈ రోజు నేను ఎకనమిక్స్ స్టూడెంట్‌గా నాకు కొంతవరకు ఫండమెంటల్స్ తెలుసు, రోశయ్యగారు ఏమి చదువుకున్నారో నాకు తెలియదు కాని ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ పద్ధతి లేకపోతే ఇందులో ఫాక్ట్స్ అన్ని చూసినట్లయితే అల్లాఉద్దీన్ అద్భుత దీపం కాదు మీకు కావలసింది పాతాళభైరవి పిక్చర్‌లో మాంత్రికుడు

*** Expunged as ordered by the Chair.

ఏ విధంగా మొత్తం అంతా హోక్షఫట్ అన్నాడో ఆ ఫోర్షన్ మీకు ఇస్తే ఈ ఫిగర్స్ అన్నీ మార్చేస్తారని తెలియజేసుకుంటున్నాను.

(ఇంటరప్షన్స్)

బాలనాగమ్మ: కాబట్టి ఇవన్నీ చూసినట్లయితే మాత్రం ఈ రోజు – అయ్యా, అనవలసిన పని లేదు, నీవు పోయి చూసుకోవచ్చు నీకు అంత ఇంటరెస్టు ఉంటే సినిమా చూసుకోవచ్చు. రోశయ్యగారు ఆ పోర్షన్‌కి పనికి వస్తారు. ఈ రోజు రోశయ్యగారు ఇది మొదట సారిగా పెట్టింది కాదు, మూడుసార్లు, మూడు పర్యాయాలు ఈ బడ్జెట్ ప్రతిపాదించారు. ఎప్పుడు మాట్లాడినా, ఆయన ఎప్పుడు మాట్లాడినా అంతా కూడా అభివృద్ధి కార్యక్రమాలు చాలా చేస్తున్నాము, రాష్ట్రాన్ని అంతా అభివృద్ధి చేసేస్తున్నాము అని వారు మాట్లాడడం జరిగింది. నేను ఈ సందర్భముగా వారికి తెలియజేసేది రాష్ట్రం ఏమీ అభివృద్ధి కాలేదు, మీరు అభివృద్ధి చేసినది అవినీతి, లంచగొండితనాన్ని అభివృద్ధి చేశారు. రెండు, అరాచకత్వాన్ని అభివృద్ధి చేశారు. మూడు ఆశ్రితపక్షపాతం ఎంకరేజ్ చేశారు. కులతత్వమును ఎంకరేజ్ చేశారు. అసత్యాలు చెప్పడం ఎంకరేజ్ చేశారు. అంతకంటె ఈ బడ్జెట్‌లో కాని, ఈ ఐదేళ్లల్లో కాని ఏమీ కూడా అభివృద్ధి చేయలేదని మీకు తెలియజేసు కుంటున్నాను. ఏ రంగములో ఏ విధంగా అభివృద్ధి చేశారో అన్నీ మీకు తెలియజేస్తున్నాను మీ ద్వారా అన్ని సభ్యులకు తెలియజేసుకుంటున్నాను. 90 జనవరిలో వైట్‌పేపర్ పబ్లిష్ చేశారు. ఆ రోజు మా పార్టీ కొత్తగా అధికారంలోకి వచ్చింది. మొత్తం వాస్తవాలు అన్నీ చెప్పుకోవాలని బర్త్ డిక్లరేషన్ మాదిరిగా అప్పుడే పుట్టినట్లుగా మొత్తం వాస్తవాలు మీరు చెప్పుకున్నారు, మాకు చాలా సంతోషం. ఈ రోజు మేమందరం డిమాండ్ చేస్తున్నాము. అయ్యా, ఒక వైట్ పేపర్ ఈ రోజు మళ్లీ పబ్లిష్ చేయండి. ఈ నాలుగున్నర సంవత్సరా లలో మీరు చేసిన అవకతవకలు, ఏ విధంగా ఈ రాష్ట్రములో ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేశారో చెప్పమని డిమాండ్ చేస్తున్నాము. ఇది చెప్పే పరిస్థితిలో లేరని మీకు తెలియజేస్తున్నాను. నేను అడుగుతున్నాను – ఈ రోజు పాపం ఉత్సాహంగా బర్త్ డిక్లరేషన్ చేసుకున్నారు కాని ఈ రోజు డెత్ డిక్లరేషన్ చేసుకోవాలంటే మాత్రం భయపడి పోతున్నారు రోశయ్యగారు. కాని మీకు మరణశాసనం ప్రజలు ఎప్పుడో రాసిపెట్టారు. ఆ మరణం తప్పదని కూడా మీకు తెలియజేస్తున్నాను. రేపు జరిగే ఎన్నికలలో తప్పకుండా ప్రజలు మీకు బుద్ధి చెప్పి తీరుతారు. అది గుర్తు పెట్టుకోవలసిందిగా మీకు తెలియ జేస్తున్నాను. ఈ రోజు మీరు చూస్తే వీళ్ల పేపర్, మేము తయారు చేసినది కాదు. 'People's White Paper on the Finances and Economy of Andhra Pradesh' — దక్కన్ క్రానికల్‌లో మొత్తం డిటెయిల్స్ అన్నీ ఇవ్వడం జరిగింది. ఒకసారి రోశయ్యగారిని దీనిని చదవవలసిందిగా నేను కోరుతున్నాను. అంతేకాకుండా ఆ రోజు అయిదు ఆబ్జెక్టివ్స్, అన్నీ మేము చేయాలని చెప్పి అనుకుంటున్నాము, ఈ ఆరున్నర సంవత్సరాలలో ఆర్థిక వ్యవస్థ మొత్తం అస్తవ్యస్థం అయింది కాబట్టి దీనిని స్ట్రెంగ్త్‌న్ చేస్తూ అగ్రికల్చర్ మొత్తం డెవలప్ చేస్తామని, అదే విధంగా ఇరిగేషన్ అండ్ పవర్‌కి పెద్ద కేటాయింపులు ఇస్తామని, అదే విధంగా ఇండస్ట్రియలైజేషన్ చేస్తామని, అదీ కాకుండా

సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ప్రొవైడ్ చేస్తామని, ఇవే కాకుండా డ్రింకింగ్ వాటర్, బెక్‌వర్డ్ ఏరియాస్ అభివృద్ధి చేస్తామని చెప్పుకోవడం జరిగింది. కడాన, సమరి ఇస్యూ After three years these thoughts still remain to be achieved -మూడు సంవత్స రాలలో ఇది ఏమీ మీరు చేయలేదు. ఈ అయిదు సంవత్సరాలలో ఇంకా వరస్ట్ అయింది తప్ప జరిగింది మాత్రం ఏమీ లేదని మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు మీరు ఆలోచిస్తే 94-95 బడ్జెట్ ప్రవేశపెట్టారు సుమారు రు. 2400 కోట్లతో. వీరు ఢిల్లీ ప్లాన్ డిస్ కషన్స్‌కి పోయినప్పుడు ఆ ప్లాన్ డిస్కషన్స్‌లో రు. 800 కోట్లు డెఫిసిట్ ఉంది, ఈ షార్ట్‌ఫాల్ ఉంది, దీనిని ఏ విధంగా అడ్జస్ట్ చేయాలని, అడ్జెస్ట్ చేస్తామని చెప్పడం జరిగింది. ఆ రోజు మీరు ఇది కాకుండా రు. 2130 కోట్ల నుంచి ఈ రోజు బడ్జెట్ రు. 2400 కోట్ల వరకు మీరు పెట్టారు. అంటే రు. 300 కోట్లు పెంచారు. అదీ కాకుండా ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చిన తరువాత ఏదయితే రైజ్ మీద ఉందో, సెంట్రల్ గవర్నమెంట్ ఇచ్చే దానిపైన రు. 300 కోట్లు పెరిగింది. అంటే సుమారు రు. 1400 కోట్లు ఈ రోజు మీరు సోర్సెస్ చూపలేకపోతున్నారు. మీరు ప్లాన్‌లో అంతా కూడా అప్పులు తెస్తాము ఆర్.టి.సి. నుంచి డబ్బులు మొబిలైజ్ చేస్తాము, ఎ.పి.ఎస్.ఇ.బి. నుంచి తెస్తామని చెప్పారు. మీరు ఇచ్చిన డాక్యుమెంట్స్ అన్నీ కూడా చూస్తే రు.1324 కోట్లు మాత్రమే మీరు కమిట్ అయ్యారు. మీ రిసోర్సెస్ కాని అదే విధంగా మీ బొరోయింగ్స్ కాని, ఎయిడ్ ప్రాజెక్ట్స్ కానీ, ఇవన్నీ కలిసి రు. 1324 కోట్లు కమిట్ అయ్యారు. మిగిలింది అంతా అడిషనల్ నెగోషియేటెడ్ లోన్స్ అని సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్స్ అని ఎ.పి.ఎస్.ఆర్.టి.సి., ఎ.పి.ఎస్.ఇ.బి. నుంచి తెస్తారని, మార్కెట్ బారోయింగ్స్ అని, ప్రావిడెంట్ ఫండ్ క్రింద రు. 100 కోట్లు అని, స్మాల్ సేవింగ్స్ క్రింద రు. 100 కోట్లు అని పి.ఎస్.యు బాండ్స్ రు. 200 కోట్లు అని చెప్పి మొత్తం మీరు చెప్పుకున్నారు. దీనిని బట్టి చూస్తే రు. 2400 కోట్లలో మీరు సుమారు రు. 1400 కోట్లు ఏదయితే మీరు పెట్టారో, ఈ రు. 1400 కోట్లు మీకు వచ్చేది కాదు. ఒకవేళ అప్పులు వస్తే టై అప్ చేస్తారు కాని లేకుంటే అది కూడా జరగదని చెప్పి మీకు తెలియజేసుకుంటున్నాను. ఆ విధంగా ఆలోచిస్తే మొత్తం అప్పులు అన్నీ కలిసి వెయ్యి కోట్ల కంటే ఎక్కువ లేదని చెప్పి తెలియజేస్తున్నాను. ఈ సంవత్సరమే కాదు. ఈ ప్రభుత్వం వచ్చి ఇప్పుడు 5వ బడ్జెట్ పెట్టారు. ఈ అయిదు ఒకసారి మీరు చూస్తే 90-91లో మీ రివైజ్డ్ బడ్జెట్ రు. 1450 కోట్లు, 91-92లో రు. 1602 కోట్లు, 92-93 లో రు. 1998 కోట్లు, 93-94 లో రు. 1851 కోట్లు. మొత్తం కలిసి రు. 6,901 కోట్లు. నాలుగు సంవత్సరాల ప్లాన్‌లో మీరు పెట్టారు. అయితే ఈ రోజు మీరు చూపించిన అప్పుల లెక్క ప్రకారం రు. 6500 కోట్లు ఈ నాలుగున్నర సంవత్సరాలలో అప్పులు తెచ్చారు. అంటే మొత్తం కలిసి రు. 500 కోట్లు, రు. 600 కోట్లు మీ రిసోర్సెస్ కాని బయట నుంచి, సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చింది కాని దానిని బట్టి చూస్తే ప్రతి సంవత్సరం మీరు ఖర్చుపెట్టగలిగింది రు. 125 కోట్లు ఏవరేజీన ఖర్చు పెట్టారని మీకు తెలియజేస్తున్నాను. అయితే రోశయ్యగారు ఏదైనా మాట్లాడితే ఎందుకో బాధపడిపోతారు. ఎందుకంటే ఆయనకు ఎక్కువ గొంతు ఉంది. కాబట్టి గట్టిగా

మాట్లాడితే అసత్యాలను కూడా సత్యాలుగా నమ్మించవచ్చని చెప్పి ఆయన అనుకుంటారు. ఈ రోజు నేను అడుగుతున్నాను. మీ అడ్మినిస్ట్రేషన్‌లో మీరు ఏమి అభివృద్ధి చేశారని, టాక్స్ కలక్షన్స్ పెంచారా అని అడుగుతున్నాను. ఈ రోజు మీరు ఇచ్చిన బుక్ మీరు చూసుకుంటే- పేజ్ 8, మేము తయారు చేసింది కాదు, వారే తయారుచేశారు. ఇందులో స్టేట్ టాక్సెస్ అండ్ డ్యూటీస్ 89–90లో 53.25 శాతం ఉంది. అదే 94–95కి 46.25 శాతానికి పడి పోయింది. అంటే సుమారుగా 7 శాతం పడిపోయింది అంటే దీనిని బట్టి మనము లెక్క వేసుకుంటే మూడు వేలు, నాలుగు వేలు ఏవరేజీన లెక్క వేసుకుంటే సుమారు వెయ్యి కోట్ల రూపాయలు రాష్ట్రానికి రావలసిన ఆదాయం పడిపోయింది. దీనికి కారణం మీ అవినీతి కాదా అని అడుగుతున్నాను. ఈ రోజు మీరు ఇచ్చిన కన్సెషన్స్ కాని, మీరు టాక్స్‌లు కలెక్ట్ చేయకుండా పోవడం కాని, మీ అసమర్థత కాని, మీ ఇనెఫిషియన్సీ వల్ల ఈ విధంగా పడి పోయిందని మీకు తెలియజేస్తున్నాను. అదే మాదిరిగా సెంట్రల్ టాక్స్ మీరు చూస్తే 89–90లో 20.15 ఉంది. అదే 94–95కి 22.71 అయింది. అంటే సుమారు రెండున్నర శాతం సెంట్రల్ టాక్స్‌లు పెరిగాయి, దీని వల్ల లోన్స్ కాని ఇవన్నీ వచ్చాయి. ఈ విధంగా మీ డిపెన్‌డన్సీ పెరిగిపోయిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

ఎప్పుడు మాట్లాడినా తెలుగుదేశం ప్రభుత్వం హయాములో అనుఉత్పాదక స్కీము లకు అంతా డబ్బు ఖర్చుపెట్టారు, పేదవారికి అంతా పంచిపెట్టారు, రాష్ట్రం అభివృద్ధి కాలేదని చెప్పి ఈ నాయకులు అందరు మాట్లాడారు. ఈ రోజు నేను అడుగుతున్నాను. మీ పిరియడ్‌లో, మీరు ఇచ్చిన ఫిగర్స్ చూస్తే డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండీచర్ తెలుగుదేశం హయాములో 89–90లో 71.57 ఉంది. మీ పిరియడ్‌లో 94–95కి 67.20 పడిపోయింది అంటే సుమారుగా ఐదున్నర శాతం డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ పడిపోయింది. అదే మాదిరిగా నాన్‌డెవలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ 89–90లో 28.43 ఉంది. ఈ రోజు 32.80కి పెరిగింది. సుమారు నాలుగున్నర పర్సెంట్‌కు పెరిగింది. ఎప్పుడు బడ్జెట్‌ను ప్రవేశపెట్టినా రోశయ్యగారు మాట్లాడుతూ మేము నాన్-ప్లాన్ ఎక్స్‌పెండిచర్‌ను కట్ చేస్తాము, టాక్సేషన్‌ను పెంచుకొంటాము, ఎఫిషియన్సీని పెంచుతామని చెపుతున్నారు. దీనికి ఏం సమాధానం చెపుతారని అడుగుతున్నాను. దీనికి సమాధానం చెప్పే ధైర్యం మీకులేదని కూడా అంటున్నాను. బడ్జెట్ ప్రసంగంలో పాపం రోశయ్యగారే పెట్టారో, లేక వారికి తెలియకుండా ఇంకెవరైనా పెట్టారో తెలియదు కాని వాస్తవాలను మాత్రం క్లియర్‌గా పెట్టారు. ఇందులో చూస్తే 1983లో 2,543 కోట్ల రూపాయల అప్పు వుంటే అది 1989 నాటికి అదనంగా 6,222 కోట్లు పెరిగింది, దీనివల్ల 10,790 కోట్లు అయింది. దీనిపై 1,012 కోట్ల రూపాయలమేరకు వడ్డీ చెల్లించాలి; 330 కోట్ల రూపాయలు ఇన్‌స్టాల్‌మెంట్ కట్టవలసి వుందని అన్నారు. అంటే ఋణాలు తెచ్చేదానిలో ఇప్పటికే 81 పర్సెంట్ రీచ్ అయింది, టోటల్ బడ్జెట్‌లో 119 పర్సెంట్ అయింది, పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే రాబోయే రోజులలో జీతాలు కూడా చెల్లించే పరిస్థితి వుండదేమో, అంతేకాకుండా అప్పులను రీపే చేయడానికి తిరిగి అప్పులు తెచ్చే పరిస్థితి వస్తుందని తామే స్పష్టంగా ఒప్పుకొన్నారు. ఈ రోజు అప్పులు తిరిగి చెల్లించడానికే కాదు, అప్పుల్ని తిరిగి చెల్లించడానికి అప్పులు తెచ్చినా 12.మ

అప్పులు తీరే పరిస్థితి లేదు. ఆ పరిస్థితి మీరు తెస్తున్నారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. దీనికి సమాధానం ఏమి చెపుతారని అడుగుతున్నాను. ప్రజలు మీకు అధికారం ఇచ్చారని మీ ఇష్టప్రకారం చేయడం కాదు, నేను సూటిగా అడుగుతున్నాను, ప్రజలు ప్రజాస్వామ్యంలో మీకు అధికారం ఇచ్చారు. మీరు ఐదేళ్ళు ఉంటారు, ఆ తరువాత ఇంకొక ప్రభుత్వం రావచ్చు, ఈ 5 సంవత్సరాలపాటు మీరు చేసిన అప్పుల ఫలితం తరతరాల పాటు భావితరాలవారు కూడా అనుభవించవలసివస్తుంది. ఈ అప్పుల భారం ప్రతి ఒక్కరి తలపై పడుతుందన్న విషయం మీరు గుర్తుపెట్టుకోవాలని మిమ్ములను నేను హెచ్చరిస్తున్నాను. మీరు ఈ రోజు చేసిన అప్పుల భారం ఇక్కడ వున్న ఎం.ఎల్.ఏ.లపై, అలాగే రాష్ట్ర ప్రజానీకం మొత్తంపై పడుతుంది. ఈనాడు రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై సగటున 1600 రూపాయలు అప్పుతెచ్చారని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఈ విధంగా అప్పులు పెరిగిపోతే రాబోయే రోజులలో అప్పులు ఎలా తీరుస్తారో ఒక్క మాట కూడా చెప్పడంలేదని మీకు తెలియజేస్తున్నాను. ఈ రోజు మీరు ఇన్ని ఉపన్యాసాలు ఇస్తున్నారే కాని పర్‌కేపిటా ఇన్‌కం ఏమైనా పెరిగిందా అని అడుగుతున్నాను. మీరు ఇచ్చిన ఫిగర్స్‌లో కూడా పర్‌కేపిటా ఇన్‌కం పెరిగిందని తప్పు చెప్పారు. కరెంట్ ప్రైసెస్‌లో తీసుకోవడం కాదు, కాన్‌స్టెంట్ ప్రైసెస్‌లో తీసుకొంటే వాస్తవాలు మీకే తెలుస్తాయని మనవిచేస్తున్నాను. నేను వేరే చెప్పడం కాదు, మీ పుస్తకాలలో వున్న ఫిగర్సే చెపుతున్నాను. 1989-90 నాటికి కాన్‌స్టెంట్ ప్రైసెస్‌లో 1840 రూపాయలు వుంటే 1990-91 రివైజ్డ్ వచ్చి 1779 అయింది. 1991-92 కి 1764 అయింది. 1992-93 వచ్చేసరికి 1721 కి పడిపోయింది. 1993-94, 1994-95 లలో ఇంకా డ్రాప్ వుంది. ఈ విధంగా దారిద్ర్యాన్ని పెంచి, ప్రతి ఒక్కరినీ దారిద్ర్యంలోకి నెడుతూ మీరు మాత్రం ఎంజాయ్ చేస్తున్నారు. దీనికి కారణం మీ అవినీతి; అదేవిధంగా మీరు చేసిన ఇన్‌ఎఫిషియంట్ అడ్మినిస్ట్రేషన్ అని కూడా తెలియజేస్తున్నాను. పరిస్థితులు ఈ విధంగా వుంటే పెద్ద బడ్జెట్‌ను ప్రవేశపెట్టానని రోశయ్యగారు సంబరపడిపోతున్నారు. ఈ రోజు పేపర్లు చూస్తే అన్ని పేపర్లు కూడా ఈ బడ్జెట్‌ను ఔట్‌రైట్‌గా కండమ్ చేశాయి. మొన్న ఆయన ప్రవర్తించిన తీరును గురించి అన్ని పేపర్లు వ్రాశాయి, ఆయన జుగుప్సాకరంగా ప్రవర్తించారని కొన్ని పేపర్లు ఎడిటోరియల్స్‌లో కూడా వ్రాశాయని తెలియజేస్తున్నాను. రోశయ్యగారికి ఇది అలవాటే. ఎందుకంటే ఇదే అసెంబ్లీలో మనందరం ఉంటే బయట చెట్టు క్రింద ధర్నాచేసిన ఘనుడు రోశయ్యగారు. ఏదైనా ఉంటే మీతో చెప్పవచ్చు కదా, ఆ విధంగా చెప్పకుండా మంత్రిగా వుంటూ తన బాధ్యతను విస్మరించి, స్పీకర్‌గారి ఆదేశాలను కూడా ధిక్కరించి ఆ రోజు ధర్నా చేశారని మీకు తెలియచేస్తున్నాను. ఇంతవరకూ శాసనసభలో అలాంటి పనులెవరూ చేయలేదని కూడా మీకు తెలియజేస్తున్నాను. అదే విధంగా ఆనాడు శాసనసభకు ఉరితాళ్ళు తెచ్చారు. అయ్యా, ఉరితాళ్ళు ఇక్కడికెందుకు తెచ్చావని ఆ రోజు మేము అడిగితే నేను ఉరి వేసుకొనడానికి తెచ్చానని చెప్పిన ఘనత కూడా రోశయ్యగారికే దక్కింది .....

శ్రీ కె. రోశయ్య:- నేను మీకు అడ్డం కాను, యూ హేవ్ ఎవ్రీ ఫ్రీడం, కాని రికార్డ్సును మాత్రం డిస్టార్ట్ చేయకండి. నేను ఉరితాళ్ళు తెచ్చి నేనే ముందు వేసుకొంటానని

అనలేదు. మీకు ఒకటి, రెండు వేసిన తరువాత నేను వేసుకొంటానన్నాను. రికార్డులో ఉంది. చూడండి. అందువల్ల దయచేసి మీరు కోట్‌చేసేటప్పుడు Don't try to distort the record.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కరెక్టు .....

. శ్రీ కె. రోశయ్య:-ఎగ్జాక్ట్‌గా నేను చెప్పింది మీకు వేసిన తరువాత వేసుకొంటానన్నాన ఐ స్టాండ్ బై ఇట్. నేను ఉరితాళ్లు తెస్తేనే ఇంత గొడవా? ... నేను ఉరితాళ్లు తెస్తేనే వారు ఇంత బాధపడిపోతున్నారే, వారు అట్టలూ, నల్లజెండాలూ తెచ్చి చెమట పోస్తుంటే ఊరుకొన్నారు ... అసలు మొదట నల్లజెండాలు చూసి ఏం ప్రమాదం జరిగిందో, బయట ఎవరికైనా ఏమైనా అయిందేమోనని అనుకొన్నాను. నల్లజెండాలను ఎప్పుడు పట్టుకొస్తారు? నల్ల బ్యాడ్జీలను ఎప్పుడు ధరిస్తారు? నేను ఉరితాళ్లు తేవడం జనం చూశారో లేదో కాని మీ అట్టల ఫోటోలు మాత్రం పేపర్లో బాగా వచ్చాయి, జనం అంతా చూశారు వారు కావలసివచ్చినప్పుడు తీర్పు చెపుతారు. చంద్రబాబునాయుడుగారిని నేను అబ్‌స్ట్రక్ట్ చేయ దలచుకొలేదు కాని, వారికి నా సబ్మిషన్ ఒక్కటే. మీ ఇష్టం వచ్చింది మాట్లాడండి, నేను ఎప్పుడూ అభ్యంతరపెట్టను. కాని రికార్డ్‌ను డిస్టర్బ్ చేయకండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓ.కె., రికార్డ్‌ను స్ట్రెయిట్ చేస్తాను ఇప్పుడు. రోశయ్యగారు కరెక్ట్‌గా చెప్పారు. ఉరితాళ్లు తెచ్చి ఆయన ఉరివేసుకొంటారేమో అని మేము అన్నప్పుడు, లేదు మీకు వేస్తానని ఆయన చెప్పినప్పుడు ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టిన పాపానికి చెన్నారెడ్డిగారికి ఒక తాడు, ఆ రోజున ముఖ్యమంత్రిగా వున్న జనార్ధన రెడ్డిగారికి రెండవ తాడు వేసి, మూడవ తాడు మీరు వేసుకొమ్మని ఆ రోజు చెప్పాం. ఇటీజ్ ఆన్ రికార్డ్....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ, బడ్జెట్‌పై మాట్లాడండి...

శ్రీ కె. రోశయ్య:- రోశయ్యగారు ఉరివేసుకొంటానని చెప్పారని వారు అంటే, అలా కాదు, నేను అన్నదేమిటో రికార్డులో చూడమని నేను సమాధానం చెపితే ఇప్పుడు ఇంకెవరెవరి పేర్లో చెపుతున్నారు. ఇక్కడ సవ్యంగా, రసవత్తరంగా చర్చలు సాగాలి, మీకు అన్నీ ఉన్నాయి. అందువల్ల నా మనవి ఏమిటంటే ఎక్కడో గవర్నరుగా వున్న చెన్నారెడ్డిగారి పేరును ఇక్కడ తీసుకువచ్చి సభను ప్రక్కదారి పట్టించడానికి వారు ప్రయత్నం చేస్తే తిరిగి మేము ఏమైనా అంటే వారు వణికిపోతారు, గజగజలాడతారు. నిన్న ఒకాయన అన్నాడు, నేను శాసనసభలో లేను, నా ప్రస్తావన ఎందుకు అని అన్నాడు చెట్టు క్రింద కూర్చుని...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కావాలంటే రికార్డ్ చూసుకోండి, ఎవరు డిస్టర్బ్ చేశారో తెలుస్తుంది. మీకు ఇష్టంలేకపోతే నేను చెప్పలేను....

శ్రీ కె. రోశయ్య.– అధ్యక్షా, రోశయ్యగారు ఉరివేసుకొంటానన్నారు అని వారు అంటే అలా అనలేదని కరెక్టుచేశాను. ముందు మీకు రెండు తగిలించి మూడవది నేను వేసు కొంటానన్నానని చెప్పాను. అది వదలిపెట్టి మధ్యలో, ఇంకొకరి ప్రస్తావన ఎందుకు, నువ్వూ, నేనూ మాట్లాడుకొందాం. నువ్వు ఇక్కడ లేని వారి గురించి ప్రస్తావిస్తే నేను కూడా అలాగే ప్రస్తావించడం – ఎందుకు ఇదంతా? మన్నటువంటి వారిని గురించి మాట్లాడు కొందాం....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఆ రోజు జరిగింది చెప్పాను నేను ... 'మీకు ఉరి వేస్తానని' అని మీరు అంటే 'మాకు కాదు, మీ వాళ్లకు వేసుకొండి' అని అన్నాము.....

శ్రీ కె. రోశయ్య:– అదే డిస్టార్షన్, అది కరెక్టు కాదు.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారూ, బడ్జెట్‌పై మాట్లాడండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మేము చెప్పింది కూడా రికార్డులో ఉంది, కావాలంటే మీరు చూసుకొండి. అదే మాదిరిగా ఇటీవల మేధావుల్ని అసెంబ్లీకి పిలిపిస్తామని వారు అన్నారు. ఏదో మనందరం మేధావులం కానట్టు, కొత్తగా ఎక్కడినుంచో మేధావులు వచ్చి ఏదో చెపుతారనే విధంగా, ఆయన మేధావుల్ని పిలిపిస్తానని మీ అధికారాల్ని హరించే విధంగా ప్రవర్తించడం జరిగింది. అయితే స్పీకర్‌గారు బాగా చేశారు, ఆయనకు నోటీసు ఇచ్చి ఎక్స్‌ప్లనేషన్ అడిగారు. దానితో మేధావులు రాలేదు కాని రోశయ్యగారి పరువు మాత్రం పోయింది. అదీ జరిగింది.....

శ్రీ కె. రోశయ్య.– మేధావులు ఏమి వ్రాశారో చంద్రబాబునాయుడుగారు బయటకు వస్తే ఒప్పుకోలేడు. 31 మంది నుంచి ఉత్తరాలు వచ్చాయి. 31 మంది నిన్ను గురించి, నీ యాటిట్యూడ్ గురించి ఏమి వ్రాశారో, ఒక్కసారి చూడు .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– 31 మంది మేధావులు ఒక్కటే చెప్పారు, ఈ ప్రభుత్వానికి ధైర్యం వుంటే లైవ్ టెలికాస్టు చేయమన్నారు, ధైర్యం ఉందా మీకు? ...

శ్రీ కె. రోశయ్య:– చంద్రబాబునాయుడుగారికి డజనుసార్లు చెప్పాను, ఊరికే మీసాలు మెలివేయడం, దమ్ముంటే, దమ్ముంటే అని సవాలు చేయడం – ఇవన్నీ మంచివికావు నీ ఆరోగ్యానికి అని చెప్పాను. ఆ తొడలు కొట్టడం వద్దయ్యా అని చెప్పాను. అయినా అది ఆగదండి. ఇలాంటి వాళ్లను చాలామందిని చూశాను. మళ్లీ కొట్టు, ఇంకా కొట్టు. మా బావమరిదిని కొట్టు, మా తమ్ముడిని కొట్టు – ఇదే మాట, దమ్ము, దమ్ము, దమ్ము. దమ్ము ఎందుకు రాజకీయాలలో, సభలో మాట్లాడేటప్పుడు బడ్జెట్ మీద మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడండి, నేను ఒక్కమారు కూడా అభ్యంతరం పెట్టలేదు. కాని

దమ్ముకలూ, గిమ్ముకలూ వద్దు, మామూలు మాటలు మీ ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఓ.కె. అది కూడా అన్‌పార్లమెంటరీ ఏమీ కాదు, అయినా వారు చెపుతున్నారు, చాలా సంతోషం. నేను అనేది మేధావులు ఏమి వ్రాశారో, ఆయనకే కాదు, రాష్ట్రమంతా తెలుసు. మీరు ఎవరో కొంతమందిని సెలక్టు చేసుకొని 12-50 కాంగ్రెస్ మేధావులే మేధావులనుకొంటే తప్పు. మెజారిటీ వారు మీ వాసే వున్నారు. ఎలక్షన్స్ మ. ఉన్నవి. మీకు ధైర్యం వుంటే ఏ విధంగా అయినా సరే - ఎవరు ఏమి చేశారో ప్రజలకు తెలుసు. యిట్ ఈజ్ ఆన్ రికార్డు. నేను ఫిగర్స్ అన్నీ చెప్పాను. నేను యిచ్చిన ఫిగర్స్ కావు. మీరు ప్రింటు చేసినవి. మీకు ఏ మాత్రం కూడా ధైర్యం వుంటే లైవ్ టెలికాస్టు చేయండి? మేము చెప్పింది, మీరు చెప్పింది ఎన్నికలలో వారు గుణపాఠం చెప్పుతారు. దయచేసి ఆలోచించుకోండి. కొంచెం డిగ్నిటీగా ప్రవర్తించడానికి రోశయ్యగారు నేర్చుకోవాలని కోరుతున్నాను. వారు సమర్థులు, వారి సామర్థ్యం నాకు తెలుసు. ఆయన ఎవరు ముఖ్యమంత్రిగా వున్న ఆయన ఉద్యోగం, మంత్రిపదవి మాత్రం పదిలంగా వుంటుంది. ఆయనకు ఆ వాకచక్యం వున్నది. ఎవరు ఎక్కడ వున్న ఎవరిని ఏ విధంగా సమర్థించాలన్నా ఆయన బ్రహ్మాండంగా చేసే నాయకుడు ఆయన.

(ఇంటరప్షన్)

శ్రీ కె. రోశయ్య:- చంద్రబాబునాయుడు చాలా అదృష్టవంతుడు. ఆయన మామగారు ఉన్నారు. ఆయన ఏ పార్టీలోకి అయినా తెల్లవారేవరకు చేరిపోతాడు. మా మామ చచ్చిపోయాడు. మా మామ రాజకీయాల్లో లేడు. నాకు ధైర్యం లేదు. నా శక్తితో నేను బ్రతకాలి ఏమి చేయాలి? చంద్రబాబునాయుడులాగా మామతో పోరాడడానికి మామ లేడు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రోశయ్యగారు చెప్పినట్లు రోశయ్యగారి మామ...

శ్రీ ఎ. ధర్మారావు:- రోశయ్యగారి మామ లేకపోయినా వారికి పుష్కలంగా ఆస్థి యిచ్చిపోయారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- కాంగ్రెసు (ఎస్)లో రోశయ్యగారు వున్నప్పుడు చెన్నారెడ్డిగారిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. "హాస్పిటల్‌లో పుట్టే బిడ్డకు కూడా డబ్బులు యిస్తేనే పుడతాడు" అనేటటువంటి అవినీతి చెన్నారెడ్డి పీరియడ్‌లో పెరిగిపోయింది అన్న మూడవ రోజులోనే కెబినెట్‌లో మంత్రి అయిపోయ్యారు. ఆశ్చర్యం లేదు - తెలుగు దేశం వస్తే ఇక్కడికి వచ్చినా ఆశ్చర్యం లేదు. ఆయనకు ఆ సామర్థ్యం వున్నది. అయినా ఇక్కడ చేర్చుకునే పరిస్థితి ఏ మాత్రం లేదు.

శ్రీ కె. రోశయ్య:– నిన్న చెప్పాను. తెలుగుదేశం వస్తే – ఎక్కడికి వచ్చేది ఏటోగ్లకి? వారు వస్తే, గిస్తే అంటే, నేను అక్కడికి వచ్చి నిన్ను అధిగమించగలనా? పాపం, మీ పార్టీ వారు గోల పెడుతున్నారు. యీ అల్లుడు మాకు దగ్గరికి రానివ్వడం లేదు; మామగారే మంచివాడు అని రోజు అంటుంటే, నీవు నన్ను రానిస్తావా? మీ పార్టీ వచ్చేది ఎప్పుడు? నాకు యిచ్చిన సామర్ధ్యం దేవుడు యిచ్చింది వున్నది. నా శక్తికి నేను గర్వపడుతున్నాను. మామ ఎక్కడ పోటీ చేస్తే అక్కడ నేను పోటీ చేస్తాను అని వారం రోజులు అయింది, అంటే, వారం, వారం కూడా కాదు, ఆ పని తెల్లారేటప్పటికే దిగడం పోయి, పోయి మామ కాళ్ల మీద కూడా కాదు, మామ భుజాల మీద కూర్చున్నారు. రాజకీయాలు నీవా మాట్లాడేది? ఇంకొకరి గురించి మాట్లాడేదా? మంచిది .....

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారికి పెద్ద నోరు వుంటే, నేను అంతకన్నా ఎక్కువ గట్టిగా మాట్లాడగలను. మీ జాతకం ప్రజలకు తెలుసు.

శ్రీ కె. రోశయ్య.– స్పెకిల్‌గాని లేకుండా ... చరిత్ర ఎవరికి వుందో తెలుసు. నీ చరిత్ర, నా చరిత్ర అన్ని చెప్పుతాను. బడ్జెట్ మీద మాట్లాడండి. బడ్జెట్ మీద ఏమి మాట్లాడతారో చెప్పండి? మీకు తెలివితేటలు లేక, అభివృద్ధి గురించి చెప్పడం చేతగాక, రోశయ్యగారు చరిత్ర, రోశయ్యగారు అట్లా అన్నారు; ఇట్లా అన్నారు; రోశయ్యగారు ఆ ఊరు, యిది అంతా ఎవరికి తెలియదండి? నే అంత ధనస్థితి నుంచి రాలేదు. స్పెకిల్, అద్దె స్పెకిల్ కావాలంటే, తొక్కపెడితే తప్ప దిక్కులేని పరిస్థితిలో తిరిగిన వాడిని కాను .....

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– చంద్రబాబునాయుడుగారు బడ్జెట్ మీద మాట్లాడండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– రోశయ్యగారి మాదిరిగా సబ్జెక్టును డీవియేట్ చేయదలచుకోలేదు. నేను సబ్జెక్టు మీద చెప్పుచున్నాను. యీ రోజు రాష్ట్రంలో ఏ విధంగా, రాష్ట్ర ఆదాయం పడిపోవడానికి రాష్ట్రం మొత్తం అప్పుల పాలుకావడం యీ కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతిమయం అయింది. అవినీతి స్కాండల్స్ వల్ల యీ రోజు యీ విధంగా జరిగిందని తెలియచేస్తున్నాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. రికార్డులో ఉన్నది. మహబూబ్ మాన్షన్, బతుకమ్మకుంట, పులిమామిళ్ల – చేము కాదు కాంగ్రెసు వారే, చెన్నారెడ్డిని ముఖ్యమంత్రిపదవి నుంచి దింపడానికి ఓల్డు సిటీలో మత కలహాలు సృష్టించి, కొన్ని వందల మందిని పొట్టన పెట్టుకుని, ముఖ్యమంత్రిని దింపేశారు ఈ విషయం నేను చెప్పడం కాదు, ఆయనే – చెన్నారెడ్డిగారే చెప్పడం జరిగింది. కడప నుంచి, విజయవాడ నుంచి గూండాలను తెచ్చి మనుషులను చంపి నన్ను దింపారని ఆయన అన్నారని మనవిచేస్తున్నాను. రెండవ ముఖ్యమంత్రిగారు......

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు):– బడ్జెట్ మీద లోపాలు, ఇంకొకటి గానీ చెప్పు తాడని అనుకున్నాము. మొట్టమొదట ఆయన గురించి నేను కొన్ని విషయాలు చెప్పుతాను అంటే ఆశపడ్డాము. ఇక్కడ లేని చెన్నారెడ్డి గురించి, బడ్జెట్‌కు సంబంధం లేని దాని గురించి యీ బడ్జెట్ రోశయ్యగారిది కాదు, రాష్ట్రం 8 కోట్ల మందికి సంబంధించినది.

లోపాలు ఏవైనా వుంటే చెప్పండి? దాని గురించి వివరాలు యివ్వడానికి సిద్ధంగా వున్నాము కాని, రోశయ్యగారి గురించి, చెన్నారెడ్డిగారి గురించి చెప్పడం ...

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఎందుకంటే, ఫస్టు నుంచి రెవిన్యూ రిసీట్స్ ఏ విధంగా పడిపోయాయో నేను ఎస్టాబ్లిష్ చేస్తున్నాను. ఎందుకు పడిపోయాయో నేను చెప్పాను. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 57 నుంచి 49.5 కోట్లకు ఎడి పోయింది. దేనికి పడిపోయిందంటే, కరప్షన్ ఛార్జెస్ వల్ల, ఇనిఫిషియెన్సీ వల్ల ఆయన ద్వారా పడిపోయింది జనార్ధన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యారు. ఆయన ముఖ్యమంత్రి అవుతూనె 12 మెడికల్ కాలేజీలకు, 12 డెంటల్ కాలేజీలకు పర్మిషన్ ఇవ్వడం; 3,600 కోట్ల విలువగల గెలాక్సీ గ్రానైట్స్‌కు ఆయన కొడుకుకు యివ్వడం, సేల్స్ టాక్సుకు ఎగ్జంప్షన్ – ఐఎంఎఫ్ఎల్‌లో 162 కోట్లు యిస్తే యిదే అసెంబ్లీలో మేము ఫైట్ చేసి ఆ జీవోను క్యాన్సిల్ చేశాము. వరల్డు బ్యాంకు టెండర్సు సుమారు 140–150 పర్సెంటు అధికంగా వేసి రాష్ట్రాన్ని – రెవిన్యూను కొల్లగొట్టడం జరిగింది. హైకోర్టు కూడా స్ట్రిక్చర్స్ పాసు చేసింది. ఇద్దరు ముఖ్యమంత్రులు పోయారు. ఇద్దరు కూడా, రిటైల్‌గా, స్టార్టు చేసి, హోల్‌సేల్‌గా అవినీతికి పాల్పడ్డారు. మూడవ ముఖ్యమంత్రి వచ్చారు. మేము ఆశపడ్డాము – ఏమి జరిగింది అధ్యక్షా, పరిస్థితి ఫర్దర్‌గా డిటీరియేరేట్ అయిపోయింది. మొత్తం ఆదాయం పడిపోయింది. రెవిన్యూ రిసీట్స్‌పడి పోయాయి. నాన్‌ప్లాన్ ఎక్స్‌పెండిచరు పెరిగిపోయింది. దీనికి కారణం? యీ రోజు రాష్ట్రంలో ఈయన రావడం రావడమె 12 బ్రూవరీస్‌కు, 12 డిస్టిలరీస్‌కు పర్మిషన్ యివ్వడం యీ రోజు మనందరికి తెలుసు. రాష్ట్రం అంతటా కూడా గొప్పగా చెప్పుకుంటున్నారు. అరక్ బాన్ పెడుతున్నామని అంటూ ప్రొహిబిషన్ పెట్టారు. సంతోషమే. తరువాత టోటల్ ప్రొహిబిషన్ గురించి మేము అంతా డిమాండు చేస్తే 12 బ్రూవరీస్‌కు, 12 డిస్టిలరీస్‌కు ఏ విధంగా పర్మిషన్ యిచ్చారని అడుగుతున్నాను. దీనిలో లాలూచీ పేదాయని అడుగుతున్నాను. శ్రీ బాపి రాజుగారిని బలిచేశారు. ఇన్వెస్టిగేట్ చేశారు. సార్టనర్స్ ఉన్నారు వారిపై ఎందుకు ఏక్షన్ తీసుకోలేదు. ఆ విధంగా జరిగింది. అదేవిధంగా యీ రోజె కన్వర్షన్ గురించి మీరు కర్నూలు జిల్లాలో పాణ్యం ఎన్నికలప్పుడు సుమారు 10 కోట్ల విలువ చేసే దాన్ని 6వ తేదీన యీ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు యిచ్చారు. ముఖ్యమంత్రిగారి ఆదేశాల ప్రకారం చార్‌కోల్‌గా కన్వర్షన్ చేశారు. మనమందరం ఎన్విరాన్‌మెంటును కాపాడడానికి చెట్లునాటు తున్నాము. చెట్లునాటడానికి మనం వందలకోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. మంచిదే. హిస్టరీలో ఎప్పుడూ జరగని విధంగా అడవులను చార్‌కోల్‌గా కన్వర్టు చేయడానికి పర్మిషన్ యిచ్చిన ఘనత యీ ప్రభుత్వానికి దక్కింది. ఆనాడు కాంతారెడ్డిగారిని ఛీఫ్ కంజర్వేటర్ 12–00
ఆఫ్ ఫారెస్టు అన్నారు. 12వ తేదీన అప్లికేషన్ వస్తే ఆయన అదే తేదీ నాడు మూవ్ మ.
చేయడం. చార్‌కోల్ కన్వర్షన్‌కు పర్మిషన్ యివ్వడం జరిగింది. కొన్ని కోట్ల రూపాయల ముడుపులు ముట్టాయి. ఆనాడు ఎలక్షన్స్ కొరకు ఆ పని చేశారు. అది వాస్తవమా, కాదా

అని అడుగుతున్నాను. మీ రాజకీయాల కోసం, మీ డబ్బు కోసం అడవులను తాకట్టు పెట్టే పరిస్థితికి వచ్చారంటే, అది ఎంత దారుణమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

కె.సి. కెనాల్ టెండర్స్ విషయం ఈనాడు హైదరాబాదులో మాస్పూనే వున్నాము. ముఖ్యమంత్రి కొడుకులు కాంపిటీషన్ మీద గెస్టుహౌస్‌లో, హోటల్స్‌లో చేస్తున్న పనుల విషయంలో గలాటాలు జరిగి విషయం బయటకు వచ్చిన మాట వాస్తవమా, కాదా? ఈ విధంగా పోస్టుపోన్ కావడం జరిగిందని తెలియజేస్తున్నాను

పవర్ ప్రాజెక్టుల విషయంలో ప్రైవేటు వారికి యివ్వాలనుకున్నారు. ఇంతకుముందు పర్మిషన్ యిచ్చిన వాటిని ఎపియస్‌ఇబీ టేకప్ చేయకుండా ప్రైవేటు వారికి యిచ్చారు. దీనిలో కూడా భారీ ముడుపులు ముట్టిన విషయం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను.

డంకెన్ మెకెన్జీ అనే ఇండస్ట్రియలిస్టు ఒకాయన వచ్చి, ఆయనకు వెయ్యి ఎకరాల భూమి యిచ్చి అందులో 500 ఎకరాల భూమి ఒమిని ఈస్ఫీడ్‌గా పెట్టుకోవడానికి ఈ ప్రభుత్వం ఒప్పుకుంది. ఆయన వైజాగ్‌లో ఒక యిండస్ట్రీ, హైదరాబాదులో ఒక యిండస్ట్రీ పెడతామన్నారు. అతని బ్యాక్‌గ్రౌండ్ అయినా చూసుకున్నారా? అతని మీద క్రిమినల్ కేసెస్ వున్నాయి. యాక్షన్ తీసుకోవలసిందిగా సెంట్రల్ గవర్నమెంట్ డైరెక్షన్ కూడా యిచ్చింది. అతని యాంటిసిడెంట్స్ కూడా వెరిఫై చేయకుండా ఏ విధంగా అనుమతి యిచ్చారు? ఏ మాత్రం శ్రద్ధ, యింటరెస్టు లేకపోతే ఎందుకు చేశారు?

ప్రాజెక్టుల విషయంలో మనం చెప్పవలసిన అవసరం లేదు. టెండర్స్ గోల్‌మాల్ అయినాయి. ఇదే హౌస్‌లో ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చారు తిరుమలలో ఒక ప్రైవేటు వ్యక్తి - తిరుపతి శాసనసభ్యుడు - హోటల్ కడుతూ వుంటే టిడిపి వారు ఆ యిస్యూ రెయిజ్ చేసినప్పుడు, తిరుమలలో ఎవరూ కట్టడానికి వీలులేదు అని చెప్పడం జరిగింది. ఆ హామీ ఏమయింది? ఈనాడు కొండపైన గతంలో ఎవరూ కట్టని విధంగా పెద్ద హోటల్ కట్టడం వాస్తవమా, కాదా అని అడుగుతున్నాను ఈనాడు ముఖ్యమంత్రి కు.. ఎ ప్రకాష్‌రెడ్డి ఏమి చేస్తున్నారు? ఒక బుకింగ్ కౌంటర్ పెట్టి వచ్చిన వారిని ఆయన యింటర్వ్యూ చేసి తరువాత ముఖ్యమంత్రిగారి దగ్గరకు పంపడం వాస్తవమా, కాదా? సమాధానం కావాలని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, ఫర్ వాంట్ ఆఫ్ యాక్చువల్ మెటీరియల్, బోగస్ గ్యాస్ కొడుతున్నారు. మాటకు ఒక సాక్ష్యమా, ఆధారమా, ఏదీ లేదు. ఆధారరహితమైన ఆరోపణలు, వైల్డ్ ఎలిగేషన్స్ చేయడం వల్ల సభాగౌరవం తగ్గడం తప్ప ప్రయోజనం లేదు.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, హౌస్ కమిటీ వేయమనండి. లేదా జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేయమనండి. మేము ప్రూవ్ చేస్తాము. మేము చేసిన ఆరోపణల పైన ధైర్యం వుంటే జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేసి దర్యాప్తు చేయించండి.

(సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

మిస్టర్ స్పీకర్:- వ్యక్తిగతమైన ఆరోపణలు విడిచిపెట్టండి.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, ముఖ్యమంత్రిపైన, మంత్రుల పైన లేదా సభ్యుల పైన ఆరోపణలు చేయదలచుకుంటే, తగిన నోటీసు యిచ్చి, తమ అనుమతితో ఆరోపణలు చేయడం పద్ధతి స్ట్రెయిట్ అనే అవకాశం వున్నది కదా అని మాట్లాడడం, అటువంటి ఆరోపణలు చేయడం ఏ మాత్రం సబబు కాదు. అధ్యక్షా, తమరికి మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి కొడుకులు ఆయన యింట్లో కౌంటర్ పెట్టారు అన్న మాట రికార్డులోకి వెళ్లడం సబబు కాదు. నేను మనవి చేసేది ఏమంటే స్పెసిఫిక్‌గా ఏదైనా వున్నప్పుడు .... Let him give notice. Nobody prevents him.

శ్రీ యస్. చంద్రబాయునాయుడు:- అధ్యక్షా, యిదే హౌస్‌లో డిస్కస్ చేసిన విషయం రికార్డులలో వుంది. వెరిఫై చేసుకోండి.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్ట్ మాట్లాడండి.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- రెవిన్యూ రిటర్న్స్ ఎందుకు పడిపోయాయి? నేను ఎస్టాబ్లిష్ చేస్తున్నాను. ఎందుకుపడిపోయిందో చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- కన్‌స్ట్రక్టివ్‌గా వుండే క్రిటిసిజం కావాలి.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- రాష్ట్ర ఆదాయం మొత్తం పడిపోయింది. ఎవరో చేసిన పాపానికి మీ పైన కూడా రూ. 1,600 అప్పు వుంది.

శ్రీ ఎ. ధర్మారావు:- అధ్యక్షా, రోశయ్యగారు చెప్పే దాకా కూడా ఆగలేకుండా వున్నారు. వారి టైమ్‌లో ప్రొడక్షన్ యిన్‌వెస్ట్‌మెంట్ పెట్టలేదు. ఇప్పుడు పెట్టారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అప్పుడు 8.7 వుంటే, యిప్పుడ 1.1 కి పడిపోయింది.

శ్రీ యస్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ప్రొడక్టివిటీ విషయం కూడా చెబుతాను.

మిస్టర్ స్పీకర్:- అప్పులో నా భాగం వుంటే తీర్చుతాను. మీ భాగం విషయం సరి చేద్దుకొని చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ముఖ్యమంత్రిగారు సుమారు 40 పర్యాయాలు ఢిల్లీకి వెళ్ళారు. సుమారు 150 రోజులు ఢిల్లీలో స్టే చేశారు. హైదరాబాదు నుండి ఆయన మిసెస్ ఒక లెటర్ వ్రాసింది. 'ప్రియమైన మిమ్మల్ని చూడక చాలా రోజులు అయింది. ఇంట్లో వస్తువులు నిండుకున్నాయి. ఎప్పుడు వస్తారా అని ఎదురు చూస్తున్నాము. పిల్లలు బెంగపెట్టుకున్నారు....

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. న్యూస్ పేపర్ చదవడానికి అనుమతిస్తారా?

మిస్టర్ స్పీకర్:- న్యూస్‌పేపర్ చదవకుండా చెప్పండి.

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, చదవకుండానే చెప్పాను. పేపర్ కటింగ్ తమరికి పంపుతున్నాను.

శ్రీ కె. రోశయ్య:- న్యూస్ పేపర్‌లో వచ్చిన కార్టూనులో ఈ విధంగా వుంది అని చెబితే ప్రాపర్‌గా వుంటుంది. ముఖ్యమంత్రిగారి భార్య ఉత్తరం వ్రాసింది అని అంటే ఏమి అభిప్రాయం వస్తుంది అధ్యక్షా ఒక విషయాన్ని ప్రెజెంట్ చేసే పద్ధతి యిదా? ఈనాడు నన్ను గురించి ఏదో వచ్చింది, తలకు నూనె రాయవద్దు అని 'ఐ ఎంజాయ్ యిట్' మీ గురించి వచ్చినా ఎంజాయ్ చేస్తున్నాము. కార్టూన్‌లో వచ్చింది అని చెబితే యిట్ విల్ బి ప్రాపర్. ఆయన భార్య వుత్తరం వ్రాసింది అని చెబితే డిస్టార్షన్ కాదా?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- ఇది కార్టూన్ లోది అనే విషయం రోశయ్యగారికి కూడా తెలుసు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, వారు యిందాక చెప్పిన మాట చూడండి. కార్టూన్‌లో వచ్చింది అని వారు చెప్పలేదు. ఆయన భార్య ఉత్తరం వ్రాసింది అని అన్నారు. బయట వారికి, లోకానికి ఏమి యింప్రెషన్ వస్తుంది? డిస్టార్షన్ వద్దు. ఫ్యాక్ట్స్ మాట్లాడండి. మీరు నాలుగు కార్టూనులు తెస్తే మా పాలడుగు వెంకట్రావు చేసే 400 తెచ్చి చూపుతారు. దానికి ఏమి వుంది?

శ్రీ యన్. చంద్రబాబునాయుడు:- కార్టూన్‌కి అంతగా రియాక్ట్ అయితే నేనేం చేస్తాను? 40 పర్యాయాలు ఢిల్లీకి వెళ్ళి సుమారు 150 రోజులు స్పెండ్ చేసి రాష్ట్రం డబ్బంతా ఖర్చు చేయడం వల్ల అదనపు భారం పడుతోంది. వారు ఎన్ని ప్రాజెక్టులకు క్లియరెన్సు తేగలిగారో చెప్పమనండి. చాలా మందికి చాలా అనుమానాలు వున్నాయి.

పెండింగ్ ప్రాజెక్టుల కొరకు కాకుండా మరెందుకో ఢిల్లీకి వెడుతున్నారనే అనుమానాలు వస్తున్నాయి· ఈ విధంగా రాష్ట్ర ధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెడుతూ, రాష్ట్ర సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు· రాష్ట్రాన్ని గాలికి వదలిపెట్టారు· తద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం కావడమే కాకుండా అడ్మినిస్ట్రేషన్ కూడా లేకుండా వుందనే విషయం తెలియజేస్తున్నాను·

మా రాష్ట్రంలో ప్రొహిబిషన్ పెట్టామని చాలా గొప్పగా చెప్పారు· అరక్ బ్యాన్ పెట్టాము అని అన్నారు· అది వీళ్ళు చేసిన ఘన కార్యం కాదు· రాష్ట్రంలో ఆడపడుచులు I–I ఆందోళన చేస్తే, అన్ని పార్టీలు డిమాండ్ చేస్తే, విధిలేని పరిస్థితులలో బ్యాన్ పెట్టారు· మ· కానీ రాష్ట్రంలో బ్యాన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్తీ సారాను అమ్మడం వాస్తవం కాదా అని అడుగుతున్నాను· 'నాసా, టాడా' ల క్రింద అవసరమైతే యాక్షన్ తీసుకోమంటే ఎంతవరకూ చర్య తీసుకున్నారు? మైదుకూరు సంఘటనలో రఘీందా్ర రెడ్డిగారికి ఇన్‌వాల్వ్‌మెంట్ ఉందని ముఖ్యమంత్రిగారు ఇన్‌డైరెక్ట్‌గా చెప్పారు· దీనిపై ముఖ్యమంత్రిగారు జ్యుడిషియల్ ఎంక్వయిరీ వేస్తే వాస్తవాలేమిటో కమిషన్ చెప్పాలి కానీ ముఖ్యమంత్రిగారు దివాకరరెడ్డిగారికి సంబంధం లేదని క్లీన్ చిట్ ఇచ్చారు· ఇది మర్యాద కాదు· ఎంక్వయిరీ వేసిన తరువాత, వాస్తవాలు చెప్పనివ్వకుండా, సి·ఎం·గారు ఎంక్వయిరీని పారలైజ్ చేసే విధంగా, ఇన్‌ఫ్లుయెన్స్ చేసే విధంగా ప్రవర్తించారు· అల్వాల్‌లో కల్తీ సారా వల్ల 15 మంది చనిపోయారు· అట్లాగే వేరువేరు ప్రాంతాలలో జరిగింది· కర్నూలు నుండి ప్రధాన మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు రిప్రజెంట్ చేస్తున్నారు· రెండు, మూడు రిక్వెస్ట్స్ తెచ్చాము· పేరు పేరున వచ్చింది· ఒక ప్రధాన మంత్రి, ఒక ముఖ్యమంత్రి ఉండే జిల్లాలో కల్తీ సారా కంట్రోల్ చేయ్యలేని ప్రభుత్వం, రాష్ట్రం మొత్తం మీద ఏం కంట్రోల్ చేస్తుందని అడుగుతున్నాను· సమాధానం చెప్పే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు· మరొక విషయం· ఈ రోజున టోటల్‌గా ప్రొహిబిషన్ పెడతామని అంటున్నారు· అది పెట్టే ముందు మంత్రులు కానీ, సి·ఎం· కానీ ఎంత వరకూ సిన్సియర్‌గా ఉన్నారు అని అడుగుతున్నాను· *** డైరెక్ట్‌గా అడుగుతున్నాను·

మిస్టర్ స్పీకర్:– ఆ విధంగా అనరాదు· ఎంతమంది అంటే మనం కూడా దానిలో ఉంటేనే తెలుస్తుంది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:– ఎంతమంది ఉన్నారన్నది ఆత్మవిమర్శ చేసుకోవాలని అంటున్నాను· మనమందరం సిన్సియర్‌గా మానేసి, రాష్ట్రానికి ఆదర్శవంతంగా ఉండాలి· కనుక ఎం·ఎల్·ఎ లందరూ మానేసి, ఆ తరువాత టోటల్‌గా ప్రొహిబిషన్ పెట్టాలి· 15·1·1994న హనుమంతరెడ్డిగారు – దివాకరరెడ్డిగారి మేనల్లుడు హిందూపూర్‌లో ·····

(ఇంటరప్షన్స్)

*** Expunged as ordered by the Chair.

శ్రీ మహమ్మద్ షకీర్ (కదిరి):- పులికుంటప్ప గురించి చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చెబుతాను. రాజకీయ కక్షల వల్ల చేశారు. ఏ యాక్షన్ తీసుకున్నా సిద్ధంగా ఉన్నాము. యాక్షన్ తీసుకోమని డిమాండ్ చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, సభలో, ఎవరు మాట్లాడినా గ్లాసు పెట్టుకోవచ్చా? సి.ఎం.గారిని, మెయిన్ అపోజిషన్ లీడర్ పెట్టుకోవచ్చనే ఉంది. ఎవరయినా పెట్టుకోవచ్చా? గొంతు ఎండిపోతున్నా ఎప్పుడూ మేము పెట్టుకోలేదు.

మిస్టర్ స్పీకర్:- తీసుకురావచ్చు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అట్లాగయితే టిఫిన్ కూడా తెప్పించుకుంటారేమో?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, ....

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అది మంచినీరా? ఇంకేదయినా ద్రవమా? మాకు అనుమానం వచ్చింది. కనిపించకుండా స్టీల్ గ్లాసులో పెట్టుకున్నారు. గాజు గ్లాసు అయితే తెలుస్తుందని.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్:- ఇది పద్ధతి కాదు. నిర్మాణాత్మకమైన విమర్శ ఏమీ లేదు. ఇది దురదృష్టం. మంచి క్రిటిసిజం చెయ్యండి.

శ్రీ మహమ్మద్ షకీర్:- పులికుంటప్ప తెలుగుదేశం . పార్టీవాడే. చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి. ఇదేం స్పందించడం? కన్‌స్ట్రక్టివ్‌గా ఉండాలి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- పులికుంటప్ప కాంగ్రెస్ పార్టీ నుంచే మా పార్టీకి వచ్చాడు. కాంట్రాక్టరు. మా పార్టీలో చేరారు కనుక ఫాల్స్ కేసు పెట్టారు. దివాకరరెడ్డి మేనల్లుడి మీద కేసులున్నాయి. 830 కేసులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో అసలన్నీ కాంగ్రెస్ వారికి సంబంధించినవే. నేననేది ఒకటే. ఎవరి మీదయినా సరే చర్య తీసుకోమనండి కల్తీ సారా అరికట్టండి లేకపోతే ఈ ప్రభుత్వం అసమర్థత అవుతుంది. ధైర్యముంటే ఎవరిమీదయినా చర్య తీసుకోమని చెప్పండి. రాజకుమారిగారు బాధపడు తున్నారు. నాకేం ఆ అలవాటు లేదు. ఎవరయినా వారి పార్టీ వైపు తాగే వారుంటే అక్కడ చూసుకోమనండి. ఇక్కడ కాదు.

కృష్ణా వాటర్ గురించి: 1995 సంవత్సరం కూడా రాబోతుంది. ఇంక 5 సంవత్సరాలు మాత్రం బచావత్ అవార్డు ఉంది. మిగులు జలాలను ఈ 5 సంవత్సరాలలో వాడుకుంటే మనకు అధికారం వస్తుంది. లేకపోతే రాబోయే రోజులలో శాశ్వతంగా అధికారాన్ని కోల్పోతాము. కర్నాటకలో అప్పర్ కృష్ణా మీద చాలా ప్రాజెక్టులు కడుతున్నారు. మేము ఈ సంగతి శాసనసభలో చాలాసార్లు డిమాండ్ చేసి చెప్పాము. ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదు. చర్య తీసుకునే పరిస్థితి లేదు. రాబోయే రోజులలో ఎంతగానో మనం నష్టపోతాము. ఈ రోజున ఎంతో గొప్ప చెప్పుకుంటున్నారు. గత సంవత్సరాలలో అంటే 1981–82 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం రు. 1331 కోట్లు ఖర్చు చేసింది. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చిన తరువాత 1983–84 నుంచీ 1989–90 వరకు రు. 1404 కోట్లు ఖర్చు చేసింది. ఇరిగేషన్‌కు సంబంధించి 1983 నుంచీ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 22 శాతం, 25 శాతం, 24 శాతం చొప్పున పెడుతూ వచ్చింది. ఈ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ శాతంలో పెరుగుదల ఏమీ లేదు. ఈ సంవత్సరం ప్లాన్‌లో గత సంవత్సరం కంటే తగ్గించారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రాయలసీమలో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరు–నగరి, ముద్దనూరు కాలువ, తెలంగాణాలో ఎస్.ఎల్.బి.సి. ఈ ప్రాజెక్టులన్నీ టి.డి.పి. టైంలో ప్రారంభమయినాయి. ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయించాము. ఆ రోజున కాంగ్రెస్ నాయకులున్నారు. చాలా పెద్దయెత్తున ఆందోళన చేశారు. రాయలసీమకు అన్యాయం జరిగిందని ఊరూరా తిరిగి చెప్పుకున్నారు. కానీ ఇప్పుడు ఆ మాటే మానుకున్నారు. ఆ రోజున ఎం.ఎల్.ఎ. క్వార్టర్స్‌లో సత్యాగ్రహం చేశారు. దాని గురించి ఎక్కువగా నేను మాట్లాడను. ఇప్పటి సి.ఎం.గారు కూడా అప్పుడు వచ్చి వారిని పరామర్శ చేశారు. ఆ రోజున సర్‌ప్లస్ వాటర్ వాడుకుందామంటే ఎస్యూర్డ్ వాటర్ కావాలని ముందుకు సాగనివ్వకుండా పట్టుపట్టారు. ఈ అసెంబ్లీలో మీసాలు దువ్వారు. ఆ పౌరుషమంతా ఏమయింది? ఎందుకు మీ ప్రభుత్వంలో చెయ్యలేక పోయారు? దీనికి సమాధానం చెప్పలేని పరిస్థితిలో ఉన్నారు. గుర్తు పెట్టుకోవాలి. తెలుగుగంగకు ఖర్చు చేశారు. ఇప్పటి ముఖ్యమంత్రి విజయభాస్కర రెడ్డిగారు అప్పుడు కేంద్రంలో మంత్రిగా ఉన్నారు. అప్పుడు ఒంగోలులో వారొక ప్రకటన చేశారు. తెలుగుగంగకు కేంద్రం నిధులు ఇవ్వదు. అది పర్మిషన్‌తో కట్టలేదు కనుక నిధులు ఇచ్చే పరిస్థితి లేదని అన్నారు. ఈ సంవత్సరం తెలుగుగంగకు రు. 60 కోట్లు మనం పెడుతున్నాము. తమిళనాడు రు. 70 కోట్లు పెడుతోంది. తమిళనాడు సేఫ్టీ షేర్ అంత కూడా మనం పెట్టడం లేదు. గాలేరు–నగరికి తెలుగుదేశం ప్రభుత్వంలో 1989–90లో రు. 10 కోట్లు పెట్టింది, 1991–92లో రు.10 కోట్లు పెట్టారు. జనార్ధన రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా రు. 50 కోట్లు పెడతామని అన్నారు.

మళ్లీ ఇక్కడికి వచ్చిన తరువాత ఇది ఎలక్షన్ ఇయర్ కాబట్టి లాస్టియర్ పెట్ట 1–20
కుండా ఇప్పుడు రు. 10 కోట్లు పెట్టారు. అది కూడా పేపర్ మీదే కాని ఎక్కడా ఇంప్లిమెంటు కాలేదు. అదే మాదిరిగా హంద్రీ–నీవా 4 సంవత్సరాల నుంచీ అడిగితే ఒక్క పైసా కూడా పెట్టకుండా ఈ సంవత్సరం రు. 7 కోట్లు పెట్టారు. అది కూడా ఇంప్లిమెంటు

కాలేదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. షలిచింతల మొన్న ముఖ్యమంత్రిగారు ఏలూరు సభస్థలో గొప్పగా చెప్పారు. రు. 300 కోట్లు అవుతుంది అని. ఈ బడ్జెటులో పెడు తున్నామన్నారు. ఈ ప్రాజెక్టు క్లియరెన్సు ఇస్తున్నామని చెప్పి ఈ రోజు బడ్జెటులో చూస్తే ఒక్క పైసా కూడా పెట్టలేదు. ఎస్.ఎల్.బి.సి.కి రు. 18 కోట్లు పెట్టామన్నారు. మళ్లీ ఇదంతా పర్మిషన్ రావాలి టెండర్స్ పిలుస్తున్నాము, ఇంకా ఆలోచిస్తున్నామన్నారు. రు. 18 కోట్లు పెట్టినా ఈ పని మాత్రం కాదు. దానికోసమని పెట్టారని మీకు తెలియ జేస్తున్నాను. అదే మాదిరిగా శ్రీరాంసాగర్‌లో వరల్డ్ బ్యాంకు ఎయిడ్ వస్తే కూడా నీరు ఉపయోగించుకునే పరిస్థితిలో లేరు. ఆ విధంగా లేటవుతుంది. అంతే కాకుండా పోలవరం నంశధారలాంటి ప్రాజెక్టులు పెండింగ్ ఉన్నాయి. ఈ సందర్భంగా మనం అందరమూ ఇక్కడ ఉన్నాము. మన రాష్ట్రం నుంచి మొట్టమొదటి సారిగా ప్రధానమంత్రి వస్తే మేము అందరమూ ఆశించాము. ఆయన ప్రధాన మంత్రి అయ్యారు కాబట్టి రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో మేమంతా కూడా క్యాండిడేట్‌ని నిలబెట్టకుండా ప్రధాన మంత్రి ఎం పి. కావడానికి సహకరించాము. కాని ఈ రోజు ఏమి జరిగింది? కనీసం ఒక్క నేషనల్ ప్రాజెక్టు, లేకపోతే ఒక పెద్ద ఇండస్ట్రీ ఈ రాష్ట్రానికి వచ్చిందా? ఆయన పదవి కాపాడు కోవడమే తప్ప మన రాష్ట్రానికి ఏమీ ఒరగలేదు. ఒకవిధంగా ఆలోచిస్తే మా పార్టీకి అన్యాయం చేశారని కాని దానిని కూడా ఇక్కడ పెన్షన్ చేయడం లేదు. రాష్ట్రానికి ప్రధాన మంత్రి తీరని *** చేశారని చెబుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ:- ప్రధానమంత్రికి దీనికి సంబంధం ఏమిటి? రాష్ట్ర బడ్జెటు మీద మాట్లాడుతూ ప్రధాన మంత్రి తీరని *** చేశారనడం ఏమిటి? మన ఆంధ్ర రాష్ట్రం ప్రధాన మంత్రి ఉండి కూడా, ఆంధ్రరాష్ట్రం నుంచి ప్రధాన మంత్రి వెళితే కూడా అప్రిషియేట్ చేయని ఈ *** ఆంధ్రదేశం నుంచి బహిష్కరించండి.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి కూర్చోవోయ్ అన్న మాటలు)

వోయ్ ఏమిటి? మర్యాదగా మాట్లాడండి. ఓయ్ ఏమిటి? మర్యాదగా మాట్లాడండి. పిచ్చి పిచ్చిగా మాట్లాడకండి. మర్యాదగా మాట్లాడండి.

Sri A. Dharma Rao:- That is not only unparliamentary, that is more undignified. తీరని *** అన్న పదం రికార్డుల నుంచి ఎక్స్‌పంజ్ చేయండి.

మిస్టర్ స్పీకర్:- ప్రధానమంత్రిగారు తీరని అన్యాయం చేశారని అంటే అయి పోతుంది.

---

*** Expunged as ordered by the Chair.

శ్రీ కె. విద్యాధరరావు.- *** అనే పదం అన్‌పార్లమెంటరీనా అని అడుగుతున్నాను ప్రధానమంత్రి *** వేశారంటే - ప్రధానమంత్రి ఈ రాష్ట్రం నుంచీ వెళ్ళారు. ఈ రాష్ట్రాభి వృద్ధికి దోహదపడలేదని చెప్పడం అన్‌పార్లమెంటరీనా?

Sri A. Dharma Rao:- It is most undignified against the highest dignitary.

Sri K. Vidyadhara Rao:- What happened after he become the Prime Minister .....

Sri A. Dharma Rao:- That is most undignified against the highest dignitary of the countary.

మిస్టర్ స్పీకర్:- అన్‌పార్లమెంటరీ అనే అవసరం లేదు కాని *** అనే మాట మనం ఇక్కడ అనకూడదు.

శ్రీ కె. విద్యాధరరావు:- ఆయన ప్రధాని అయిన తరువాత అడహాక్ పేమెంట్స్ ఈ రాష్ట్రానికి వచ్చిన ఆర్థిక సహాయం ఏమిటో చెప్పండి. వెస్టుబెంగాల్‌కు, అస్సాంకు, కాశ్మీర్‌కు, గుజరాత్‌కు, కేరళకు ఇవ్వలేదా? ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చింది ఏమిటి?

శ్రీ ఎ. ధర్మారావు:- మీ పార్లమెంటు సభ్యులు ఉన్నారు వారు చెవిలో పువ్వులు పెట్టుకుని కూర్చోనక్కరలేదు. అడగవచ్చు. తెలుసుకోవచ్చు. That is most undignified against a highest dignitary of the country.

మిస్టర్ స్పీకర్:- అన్‌పార్లమెంటరీ అనక్కరలేదు. కాని డిగ్నిఫైడ్ ఉండేలా చూసే దానికి మనం ప్రయత్నం చేయాలి. Therefore, I feel its undignified and I remove it.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను ముందే చెప్పాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- స్పీకర్ సర్. ***

Mr. Speaker:- Nothing will go on record.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- సభ్యత సంస్కారం లేకుండా వాళ్ళు మాట్లాడు తున్నారు ***

(అంతరాయం)

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్.- అన్‌డిగ్నిఫైడ్ అని తీసి వేసినంక మీరు మాట్లాడడం ఏమిటి?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఎందుకు ప్రతి దానికి ఆమె లెగుస్తుంది?

మిస్టర్ స్పీకర్:- మీరు కూర్చోండి. ఇప్పుడు అన్‌డిగ్నిఫైడ్ అని చెప్పి ఆ పదం తీసివేసినంక ఆమె మాట్లాడితే ఇది పెట్టమంటున్నారని అర్థమవుతున్నది. మీరు అన్నా, వాళ్ళు అన్నా ఇది మంచిది కాదు. నేను పెట్టను. ప్లీజ్ మీరు ఎట్లానో, వాళ్ళు అట్లానే చేస్తారు. ఇది బాగోలేదు. ఐ సెడ్ ఆల్ రెడీ.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- మాకు కూడా అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- మీకు అందరికీ ఇవ్వాలి. మనకు టైం ఎందుకు? దటీజ్ నాట్ గుడ్.

శ్రీ పి. నాగేశ్వరరావు:- వన్ సజెషన్ సర్. ఎవరయినా సరే పర్సనల్‌గా అటాక్ చేసి *** అనడం తప్పు. *** చేశారు ఫలానా వాళ్ళు అని చెప్పడంలో తప్పు లేదు.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- మాధవరెడ్డి అంతా మీకే తెలుసు అనుకోకండి, అన్‌పార్లమెంటరీ కాకపోయినా అది పొరపాటని చెప్పి తీసి వేశాను. నాకు తెలియదా?

శ్రీ పి. నాగేశ్వరరావు:- ఫలానా వాళ్ల టైంలో రాష్ట్రానికి *** జరిగింది అనవచ్చు కాని *** అనకూడదు. నష్టం జరిగింది. *** జరిగింది అనడంలో తప్పులేదు.

మిస్టర్ స్పీకర్: *** జరిగింది వేరు. *** చేశారు వేరు. లాంగ్వేజ్ డిఫరెన్సు ఉంది. కనుక ఇది అన్‌డిగ్నిఫైడ్ అని తీసి వేసాను. మరలా ఇంకోసారి లాంగ్వేజ్ టెస్టు తీసుకుందాము. *** చేసింది వేరు. *** జరిగింది వేరు.

శ్రీ ఎ. ధర్మారావు:- రాష్ట్రానికి నష్టం ఉందనమనండి. ద్రోహం అనే మాట ఏమిటి? ద్రోహం అంటే మోటివ్. The Prime Minister has got the motive to develop this State but not to destroy the State.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఐ సెడ్ ఇట్. అన్ డిగ్నిఫైడ్ కనుక తీసి వేశాను. చంద్రబాబు నాయుడుగారూ మీరు సబ్జెక్టుకి రండి. ఇంకా 4 నిముషాలే ఉంది. 1.30 కి క్లోజ్ చేద్దాము.

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- రేపు మాట్లాడతాను.

మిస్టర్ స్పీకర్:- నేను క్లోజ్ చేయాలి. రేపు ఇంకా టైం తీసుకుంటామంటే 3 గంటలయినా సరిపోదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు అరగంట కూడా ఇవ్వకపోతే నేను మాట్లాడను. కూర్చుంటాను.

మిస్టర్ స్పీకర్:- నేను మాట్లాడవద్దు అనడం లేదు. ఇప్పుడు 12.25 గంటలు అయింది. నాకు రేపు కూడా 3 గంటలు కావాలంటే ఎలా?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- లాస్ట్ టైం రెండు గంటలిచ్చారు.

మిస్టర్ స్పీకర్:- ఎప్పుడూ, ఎక్కడా ఇవ్వరు. మీరు మాట్లాడితే క్లోజ్ చేస్తాను. రెండు గంటలు మాట్లాడినా కన్‌స్ట్రక్టివ్ క్రిటిసిజం వస్తుందా అని.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మేము అందరమూ కూడా ఆ రోజు ఎప్పుడూ కూడా స్వతంత్రం వచ్చిన తరువాత మన రాష్ట్రం నుంచి ప్రధానమంత్రి కాలేదు, రాష్ట్రానికి మంచి జరుగుతుందనే ఉద్దేశ్యంతో మేము కూడా క్యాండిడేట్‌ని పెట్టకుండా సహకరించాము.

శ్రీ.కె. లక్ష్మీనారాయణ:- *** లేక పెట్టలేదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- *** వున్నాయో లేదో ఒకసారి వరంగల్ నుంచి హనుమకొండ నుంచి పారిపోయిన వాళ్ళను అడగండి. పారిపోయి మళ్ళీ వచ్చాడు.

శ్రీ ఎం. నర్సింలు:- *** ఏమిటి సర్. ఆయన ఎందుకు అలా మాట్లాడాలి.

మిస్టర్ స్పీకర్:- కూర్చోండి.

(అంతరాయం)

నేను అంటున్నాను. *** మాట్లాడకండి అని. కూర్చోండి.

(అంతరాయం)

మీరు *** మీద మాట్లాడవద్దని చెప్పాను. మీది పోదు. ఆయనది పోదు రికార్డులలోకి. మీరు కూర్చోండి. మళ్ళీ డిస్టర్బెన్స్ ఎందుకు? ఈ టైం ఎవరు ఇవ్వాలి మీకు?

*** Expunged as ordered by the Chair.

శ్రీ ఎం. నర్సింలు:- అది కాదు సర్ .....

మిస్టర్ స్పీకర్:- మీరు మధ్యలో లేచినట్లు వారు నోట్ చేసుకున్నారు. మీరు కూర్చోండి. వారూ ఏమీ మాట్లాడలేదు. మీరూ ఏమీ మాట్లాడలేదు. కూర్చోండి.

(అంతరాయం)

వై డూ యూ మేక్ డిస్టర్బెన్స్. అన్నిటికీ సమాధానాలు వస్తాయి ఇక్కడి నుంచి. కూర్చోండి. సమాధానం ఇచ్చేది ఉంది. కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- చరిత్ర ఎవరూ మాట్లాడలేదు. చరిత్ర చరిత్రే.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- ఉభయుల దగ్గరా ఉంది. ఒప్పుకున్నారు కదా. కూర్చోండి. డెకోరానికి మంచిది కాదు. మీరు కూర్చోండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- *** నేను ఆ విషయాన్ని చెప్పకుండా రాష్ట్రానికి ఏమి అభివృద్ధి చేయలేదని చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- పర్సనల్‌గా పోకండి. ఐ డోంట్ ఎలౌ సచ్‌థింగ్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను సబ్జెక్టు మాట్లాడుతున్నాను. ఏ ప్రజా స్వామ్యం కూడా ఈ విధంగా పార్టీలను స్ప్లిట్ చేయరు, ఎంకరేజ్ చేయరు. మీరు మైనారిటీ గవర్నమెంటులో ఉన్నారు కాబట్టి అన్ని పార్టీలలో చిచ్చు పెట్టి మెజారిటీ గవర్నమెంటు రావడానికి ప్రయత్నం చేసుకుంటున్నారు.

మిస్టర్ స్పీకర్:- సబ్జెక్టుకు రండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అగ్రికల్చర్ సర్. ఈ రోజు మొత్తం డెవలప్ చేసుకున్నామని చెబుతున్నారు. సెవెంత్ ప్లాన్‌లో 19.99 పెడితే ఈ రోజు ఎయిత్ ప్లాన్‌లో.....

మిస్టర్ స్పీకర్:- బిఫోర్ యు గో 1.30 కి ఐ వాంట్ టు క్లోజ్. బికాజ్ 3.30కి సెమినార్ ఉంది. మీరు కంటిన్యూ చేయండి. ఇంకో 5 నిముషాలు ఇస్తాను. 10 నిముషాలు ఇస్తాను. తీసుకోండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అదెలా సార్?

*** Expunged as ordered by the Chair.

మిస్టర్ స్పీకర్:- ప్లీజ్ హియర్ మి. మీరు ఒక్క నిముషం వినలేరా? టోటల్ 5 ఇయర్స్‌లో ఒక్కనాడు వినండి. అంతా నాకే తెలుసంటే ఎలా? లెట్ మి కంప్లీట్. 3.30 గంటలకు సెమినార్ ఉంది కనుక అక్కడికి మీరు రావలసి ఉంటుంది. ఇంటరెస్టు ఉన్నవాళ్ళు. మీరు సెమినార్ మీద మాట్లాడితే నేను క్లోజ్ చేస్తాను. 5, 10 నిముషాలలో మాట్లాడి ముగించండి.

మిస్టర్ స్పీకర్:- చంద్రబాబునాయుడుగారూ పది నిమిషాల్లో క్లోజ్ చెయ్యండి. కన్‌స్ట్రక్టివ్‌గా మాట్లాడండి. 1-30 మ

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇది కన్‌స్ట్రక్టివ్ కాదా?

మిస్టర్ స్పీకర్:- నేను అనలేదు. 10 నిముషాల్లో ముగించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇంత డిస్టర్బెన్స్ పెట్టి 5 నిముషాలు, 10 నిమిషాలు అంటేకాదు. ఇష్టం లేకపోతే చెప్పండి విత్‌డ్రా చేసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:- సెమినార్ ఉంది కనుక చెబుతున్నాను. కోపం వస్తే చెప్పలేను. ముగించండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- శనివారం పెట్టుకోవచ్చు కదా? కరెంటుకు రైతులకు గాను హెచ్.పి. కి రు. 50 చేసి ఇచ్చారు. తెలుగుదేశం ప్రభుత్వంలో తెలుగు గ్రామీణ క్రాంతి పథకం క్రింద 50 శాతం బావులు ఉచితంగా త్రవ్వారు. కోఆపరేటివ్ లోన్స్ మీద రు. 90 కోట్లు వడ్డీ మాఫీ చేశారు. సకాలంలో వడ్డీ చెల్లించిన వారికి రుణాలపై అయిదున్నర శాతం రిబేటు ఇచ్చారు. నేచురల్ కెలామిటీస్ వచ్చిన సందర్భంలో ఇన్‌పుట్స్ మీద 50 శాతం సబ్సిడీ ఇచ్చారు. నేషనల్ ఫ్రంట్ గవర్నమెంట్ ఉండగా రు.10 వేల వరకూ ఉన్న రుణాలను మాఫీ చేశారు. ఫుడ్‌గ్రెయిన్స్ ఆల్‌టైం రికార్డు 1989-90లో 127.71 లక్షల టన్నులకు పెరిగింది. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత కరెంట్ ఛార్జెస్ పెంచారు. ఫర్టిలైజర్స్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి. ఏం చేస్తున్నట్లు? ఇంతేకాకుండా ఇంతవరకూ వడ్డీ మాఫీ ఇవ్వలేదు. ఫర్టిలైజర్స్ రిబేటు రు. 66 కోట్లు, ఇంట్రెస్టు రిబేట్ రు. 38 కోట్లు, మిల్క్ పేమెంట్స్ రు. 18 కోట్లు బకాయిలను చెల్లించ లేదు. షుగర్‌కేన్ గ్రోయర్స్‌కు రు. 12 కోట్లు, క్రాప్ ఇన్స్యూరెన్స్ క్రింద బ్యాంకులకు రు. 120 కోట్లు - ఈ విధంగా మొత్తం రు. 270 కోట్లు రైతాంగానికి ఇవ్వాలి. ఈ డబ్బంతా గవర్నమెంట్ ట్రెజరీలో పెట్టుకుని రైతులను మోసం చేస్తున్నారు. ఎప్పుడూ అడిగినా మూడు నెలలలో చెల్లిస్తామని చెబుతూ వచ్చారే కానీ ఇంత వరకూ ఇవ్వలేదు. ఈసారి బడ్జెటులో కూడా లేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత 1988-89లో 129.01 లక్షల టన్నులు, 1989-90లో 127.71 లక్షల టన్నులు, 1990-91లో 127.30 లక్షల టన్నులు, 1991-92లో 117.05 లక్షల టన్నులు, 1992-93లో 113.3 లక్షల

టన్నులు ఉంటే 1993-94లో మరొక 10 శాతం సుమారుగా పెరగవచ్చు. 100 టన్నుల కంటే ఎక్కువగా అవకాశం లేదు. ఇవన్నీ చూస్తే ఈ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం వల్ల ఈ విధంగా ఉండడమన్నది వాస్తవం కాదా? చిలకలూరి పేటలో పెంచిన ఎరువుల ధరలకు నిరసనగా రైతులు ఆందోళన చేస్తే, ఈ ప్రభుత్వం వారిపైన ఫైరింగ్ చెయ్యలేదా? డంకెల్ ప్రతిపాదనల మీద ఇదే అసెంబ్లీలో మేము అడిగితే జనారెడ్డిగారు డంకెల్ ప్రతి పాదనలను వ్యతిరేకిస్తూ యూనానిమస్‌గా తీర్మానం పాస్ చెయ్యలేదా? ఏకగ్రీవంగా వ్యతిరేకిస్తూ తీర్మానం పంపినా, కేంద్రం ఈ రోజున పాస్ చేస్తే, ముఖ్యమంత్రిగారు, రోశయ్యగారు మా నాయకుడు రామారావుగారికి డంకెల్ తీర్మానాలు అంటే ఏమిటో తెలియదని అన్నారు. అదే నిజం అయితే వాళ్ళ ఆ రోజున వ్యతిరేకిస్తూ తీర్మానం పంపినప్పుడు ఏం చేశారు? మరి ఆ విధంగా ప్రతిపాదించిన మంత్రిగారిని డిస్మిస్ చేస్తారా? చెయ్యాలి. ఈ రోజున రాష్ట్రం ఆర్థిక సమస్యతో ఈ విధంగా ఉందంటే ఏమనాలి? నేచురల్ కెలామిటీస్‌లో కేంద్రప్రభుత్వం ఫండ్స్ ఇస్తుంది. దాని పైన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టు - మార్చి, 92 చూస్తే తెలుస్తుంది. పేజి నెం. 34 చూడండి. సెంట్రల్ గవర్నమెంటు 1991-92 నుంచీ 1994-95 వరకూ నేచురల్ కెలామిటీస్ రిలీఫ్ ఫండ్ అని కాన్సిస్ట్యూట్ చేశారు. దానికి 75 శాతం సెంట్రల్ గవర్నమెంట్, 25 శాతం స్టేట్ గవర్న మెంట్ ఫండ్స్ ఇవ్వాలి. 1991-92, 1992-93 లలో కేంద్రం రు. 174 కోట్లు రిలీజ్ చేసింది. రు. 58 కోట్లు రాష్ట్రం ఇవ్వాలి. ఈ డబ్బంతా నేషనల్ సెక్యూరిటీలో డిపాజిట్ చేయ్యాలి. రాష్ట్ర ప్రభుత్వం వద్ద డబ్బులేక, దివాలా తీసి ఆ రు. 174 కోట్లను గవర్నమెంట్ ట్రెజరీలోకి మార్చింది. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రిపోర్టులో స్పష్టంగా చెప్పారు. రాబోయే రోజులలో ఈ రాష్ట్రానికి అసిస్టెన్స్ రాదని అన్నారు. దాని వల్ల రు. 153 కోట్లు డ్రెవుట్‌కి ప్రకటించిన దానిలో రు. 43 కోట్లే రిలీజ్ చేశారు. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. సమాధానం చెప్పమని డిమాండ్ చేస్తున్నాను. అగ్రికల్చర్ ప్రొడక్షన్ పడిపోయి ధరలు బాగా పెరిగిపోయాయి. ధరల విషయం చెప్ప వలసిన పని లేదు. అది మెన్షన్ చెయ్యలేదు కనుక మరిచిపోవడం మంచిదని బడ్జెటులో ఎక్కడా చెప్పలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత పవర్ ఛార్జెస్‌ను మూడుసార్లు పెంచింది. ఆర్.టి.సి. రేట్లు నాలుగుసార్లు పెంచింది. మోటారు వెహికల్స్ టాక్స్ రు. 150 కోట్లు, రిజిస్ట్రేషన్ ఛార్జెస్ రు. 100 కోట్లు, టర్నోవర్ టాక్సెస్ రు. 100 కోట్లు చేశారు. ప్రభుత్వం ఇది రు. 200 కోట్లకు పోతుందని అంటున్నారు. ఇది వాస్తవం కాదా? వీళ్ళు పెంచారు కనుక సెంట్రల్ గవర్నమెంట్ కూడా పెంచాలని చక్కెర ధర పెంచారు. ఇప్పటికి నాలుగుసార్లు పెంచారు. మళ్ళీ గోధుమలు, పెట్రోలు, కిరోసిన్, వంట గ్యాస్, డీజిల్ రేట్లను పెంచారు. పెట్రోలు లీటరుకు రు. 1.40, డీజిలు 90 పైసలు ఈ విధంగా రేట్లు విపరీతంగా పెంచేశారు. టర్నోవర్ టాక్స్ పెంచి గత సంవత్సరంలో నాలుగయిదు నెలలు డబ్బు వసూలు చేశారు కానీ ఎంత పెరిగిందన్నది బడ్జెటులో ఎక్కడా చూప లేదు. ఎక్సైజ్ కొరత రు. 600 కోట్లని ఎందుకు మెన్షన్ చేశారు? తెలుగుదేశం ప్రభుత్వంలో బియ్యం రు. 4.90 ఉంటే ఇప్పుడు రు. 11.00 అయింది. పంచదార

అప్పుడు కిలో రు 6.00 ఉంటే ఇప్పుడు రు 11.00 అయింది. బియ్యం ధర [illegible] రు 6.50 ఉండేది, ఇప్పుడు రు 14 అయింది. కందిపప్పు కిలో రు 3.00 ఉంటే ఇప్పుడు రు. 18.00 అయింది. చింతపండు కిలో రు [illegible] ఉండగా [illegible] అయింది. తెలుగుదేశం ప్రభుత్వంలో కిలో రు 2.00 బియ్యం ధర ఉంటే [illegible] చెయ్యడం న్యాయం కాదా? ధరలను బాగా విపరీతంగా పెంచేసి, సామాన్య [illegible] లేని విధంగా ఈ ప్రభుత్వం చేస్తోంది. [illegible]

సాంఘిక సంక్షేమ హరిజన గిరిజన వెనుకబడిన తరగతుల వారి [illegible] తున్నారు. వారి కోసం ఎన్నో కార్యక్రమాలు చేశామన్నారు. [illegible] ఆలోచిస్తే [illegible] 11 లక్షలు తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చింది. [illegible] బడ్జెటు క్రింద 1983-84లో 31 పర్సెంట్ ఉండగా తెలుగుదేశం ప్రభుత్వంలో [illegible] 30 శాతానికి ఎప్పుడూ తగ్గలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత 1990-91 20.9 శాతానికి పడిపోయింది. 199[illegible]-9[illegible]లో 21. శాతం, 1992-93లో [illegible] పడిపోయింది. హరిజన, గిరిజన, వెనుకబడిన వర్గాల మీద ప్రభుత్వానికి ఉన్న [illegible] ఇదేనా? [illegible] ఈ రోజు [illegible] కట్టిస్తామని చెప్పారు. [illegible] అన్నారు. ఎక్కడ కట్టారు? ఈ రోజు ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. [illegible] చార్జీలు పెంచుతున్నారు. [illegible] ఈ రోజు వాళ్ళంతా ఆందోళన చేస్తున్నారు. [illegible] ప్రభుత్వానికి [illegible] తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో రిజర్వేషన్ల కాలం 14 శాతం నుండి 1[illegible] శాతం ఎస్.సి. [illegible] ఎస్.టి. లకు [illegible] విధంగా [illegible] కోసం [illegible] చెప్పుతున్నారు. [illegible] అడుగుతున్నాను. [illegible] చెప్పుతున్నారు. ఇటీవల [illegible] ఇస్తామని అన్నారు. అదే విధంగా స్థానిక సంస్థల్లో కూడా [illegible] తీర్మానం పాస్ చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో [illegible] రిజర్వేషను అమలుపరచి, [illegible] తెలుగుదేశం ప్రభుత్వానికి, తెలుగుదేశం పార్టీకి [illegible] దక్కిందని నేను మనవి చేస్తున్నాను.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి హర్షధ్వానాలు)

మీ కాంగ్రెస్ పార్టీ నేషనల్ పార్టీ అని చెప్పుకొంటున్నారు గదా. [illegible] ఇండియా లెవల్లో దేశం మొత్తం ఉన్న [illegible] బి.సి. లకు రిజర్వేషను పెట్టే ధైర్యం మీకు ఉందా? ధైర్యం ఉంటే ఇంప్లిమెంట్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాను. ఎప్పుడో రాబోయే

గాంట్లో చేస్తామని కాదు.. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఇక్కడ లేరు.. వారు ఉంటే వారినే అడుగుదామని అనుకొన్నాం. ఈ రోజు మీ పరిపాలనలో ఎంత మంది బి.సి.లకు మంత్రిపదవులు ఇచ్చారు అని అడుగుతున్నాను. ఇంపార్టెంట్ పోర్టుఫోలియోలు ఎవరికి ఇచ్చారని అడుగుతున్నాను. కార్పొరేషన్ల ఛైర్మన్ల పదవులు ఎవరికి ఇచ్చారని అడుగుతున్నాను కలెక్టర్లు కాని, ఎస్.పి.లు గాని, మార్కెట్ కమిటీల పదవులు, ట్రస్ట్ బోర్డు పదవులు ఎవరికి ఇచ్చారని అడుగుతున్నాను. నేను ఒక విషయం డిమాండ్ చేస్తున్నాను – ఈ ప్రభుత్వానికి ధైర్యం ఉంటే, మీరు నామినేట్ చేసిన పోస్టులను వైట్ పేపర్ మీద పెట్టండి. వాస్తవాలు ప్రజలకు తెలుస్తాయి. నేను అడిగేది బి.సి.లకు న్యాయం చేయాలంటే ఎప్పుడో లోకల్ బాడీస్, శాసనసభకు కాదు, ఈ రోజు మీకు చిత్తశుద్ధి ఉంటే ... కావాలనుకొంటే, ఒక రోజు అసెంబ్లీని అడ్జర్న్ చేసి, 33.3 శాతం బి.సి.లకు మంత్రి పదవులు ఇవ్వండి. ఇంపార్టెంట్ పోర్టుఫోలియోలు ఇవ్వండి. కార్పొరేషన్ల పదవులు ఇవ్వండి. ఆ విధంగా న్యాయం చేసినట్లయితే బాగుంటుంది. ఆ ధైర్యం ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికి ఉందా అని అడుగుతున్నాను. చిత్తశుద్ధి ఉంటే, చేసి చూపించండి. మాటలు చెప్పడం కాదు అని చెప్పుతున్నాను. వీరి యొక్క సిన్సియారిటీ ఎలా ఉందంటే,– సముద్రసింహారెడ్డిగారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు.....

శ్రీ పి. జగన్‌మోహన్‌రావు:– మాకు ఇచ్చిన పోర్టుఫోలియో లెక్కలు చూడండి. మీరు ఒక్కసారి లెక్క చూస్తే బాగుంటుంది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు ఇచ్చిన పోర్టుఫోలియో మీరు చూసుకోండి. మాకు చెప్పడం కాదు.

శ్రీ పి. జగన్‌మోహన్‌రావు:– నా పోర్టుఫోలియో చాలా మంచిది. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి ఆ రోజే చెప్పాను. ఐ యామ్ వెరీ హాపీ అండ్ సాటిస్‌ఫైడ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– మీకు ఎలాగు నోళ్లు లేవు. మీరు అనలేరు. మీ తరఫున మేమైనా చెప్పుతున్నాం. కనీసం సంతోషించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:– సార్ ... వాళ్ల పార్టీ పదవుల్లో *** అవి అన్నీ మీరు చేసూ, ఎందుకయ్యా మాట్లాడడం. అడగడానికి మీకు అర్హత ఉందా?

మిస్టర్ స్పీకర్:– ఐ డోంట్ అలౌ ఆల్ దీజ్ థింగ్స్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– సార్ వాటీజ్ దిస్ ... ఏమి మాట్లాడుతున్నదండీ?

*** Expunged as ordered by the Chair.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- పార్టీ పదవుల్లో ఎస్.సి.లకు, ఎస్.టి.లకు అవకాశం ఇవ్వకుండా, పరిపాలన చేసిన మీరు ఇవాళ్ల మీరు, ***

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ***

మిస్టర్ స్పీకర్:- ఐ యామ్ నాట్ అలౌంగ్.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- *** మీరు ఏమి చేస్తున్నారో ప్రజలకు తెలుసు.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రతిపక్షంవాళ్ళు మాట్లాడితే మైక్ రాదు. ఆమెకు ఎట్లా వచ్చిందండీ? మీరు రూలింగ్ ఇవ్వాలి సార్.

మిస్టర్ స్పీకర్:- ఇవ్వకూడదు, కాని ... ఐ షుడ్ నాట్ అలౌ దిస్ .....

శ్రీ కె. విద్యాధరరావు:- భవిష్యత్‌లో మీరు మైక్ ఇచ్చే వాళ్ళకు చెప్పండి... వారు ఇష్టం వచ్చినట్లు ఇష్టం వచ్చిన వారికి మైక్‌లు ఇస్తున్నారు. వాళ్ళు *** వ్యవహరిస్తున్నారు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ తమ స్థానాల నుండి లేచి, మైక్ ఆపరేటర్స్‌ను చేతులతో బెదిరించారు.)

మిస్టర్ స్పీకర్:- (తెలుగుదేశం పార్టీ సభ్యులనుద్దేశించి) ఇప్పుడు మీరు చేస్తున్నది పొరపాటు. వాళ్ళు(మైక్ ఆపరేటర్స్) ఏమి చేస్తారు. ఆ పద్ధతి మంచిది కాదు. మీరు చేసిన పొరపాటే రేపు వాళ్ళు చేస్తారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- సార్ మేము కూడ మహిళలకు మర్యాద ఇవ్వాలని అంటాము కాని మరి ఇంతగా ఆమె మాట్లాడడం మంచిది కాదు. ఆమె మర్యాద నేర్చుకోవాలండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఆమెను మర్యాద నేర్చుకోమనండి.... (శ్రీమతి నన్నపనేని రాజకుమారిని ఉద్దేశించి) .....

శ్రీ కె. రోశయ్య:- మామూలుగా ఏదో అయితే షాటిష్‌గా వచ్చింది కాని ... అది ఇంకొక రకంగా రావచ్చు. వారు చెప్పేది వారి చెప్పారు. మాకు తగిన సమయం వచ్చినప్పుడు, రిప్లై ఇచ్చేటప్పుడు, దానికి తగిన సమాధానం నేను చెప్పుతాను. బట్, ఒక

*** Expunged as ordered by the Chair.

సబ్‌మిషన్ ... విద్యాధరరావుగారు కొంచెం కోపంతో మైక్‌లు ఇచ్చేవాళ్ళు *** పని చేస్తున్నారని అన్నారు. అది పద్ధతి కాదు. ఎందుకంటే ఇక్కడ ఎవరు ఏమి చేసిన అండర్ ది డైరక్షన్ ఆఫ్ ది స్పీకర్.

మిస్టర్ స్పీకర్.- విద్యాధరరావుగారు తప్పులు అడ్మిట్ చేసుకొంటారు.

శ్రీ కె. రోశయ్య:- వారు ఆ విధంగా చేస్తే అభ్యంతరం లేదు...

(శ్రీమతి నన్నపనేని రాజకుమారి ఇంకా మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా ...)

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్:- ఛీఫ్ విప్ అంటే ఛీఫ్ మినిస్టర్ కంటే పెద్ద కాదు, డిప్యూటీ ఛీఫ్ మినిస్టర్ కంటే పెద్దకాదు నథింగ్ విల్ గో టు ది రికార్డ్స్. ఇట్ డజంట్ లుక్ నైస్

శ్రీ కె. రోశయ్య:- తమరి ద్వారా నేను విద్యాధరరావుగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే. నేను ఇందాక మాట్లాడుతుంటే మాధవరెడ్డికి మైక్ వచ్చింది. దానికి ఏమంటారు వారు?

శ్రీ కె. విద్యాధరరావు:- మైక్ రాలేదు.

శ్రీ కె. రోశయ్య:- అల్‌రైట్ . సరే ఆ డిబేట్స్‌లోకి వెళ్ళి పొడిగించను. కాని ఉరిమి ఉరిమి మంగళం మీద పడ్డట్టుగా, వారిని (మైక్ ఆపరేటర్స్‌ను) తిట్టడం సబబు కాదు

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- నేను అడుగుతున్నాను సార్ .. అక్కడ కూర్చొన్న పత్రిక వాళ్ళు కాంగ్రెస్ పార్టీ *** అని ...

మిస్టర్ స్పీకర్:- మీకు మైక్ లేదు. ఇవ్వను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఎందుకు లేదు సార్?

మిస్టర్ స్పీకర్ - నేను పర్మిషన్ ఇస్తేనే మైక్ వస్తుంది.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- ఆయన (శ్రీ కె. విద్యాధరరావు) ఎవరు సార్, నాకు మైక్ ఇవ్వకూడదని చెప్పడానికి. ఉన్నమాట చెప్పితే తప్పా?

మిస్టర్ స్పీకర్:- మీరు ఉన్న మాటే మాట్లాడుతున్నారు కాబట్టి చెప్తున్నాను ... కూర్చోండి

*** Expunged as ordered by the Chair.

(అయినప్పటికీ శ్రీమతి నన్నపనేని రాజకుమారి ఇంకా మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా .)

నేను ఏమి చేయాలో అర్థం కావడం లేదు.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా ... నేను ఏమి చేయాలో కాదు . . నేను బడ్జెట్ స్పీచ్ మొత్తం చదవడానికి 52 నిమిషాలు తీసుకొంటే, చంద్రబాబునాయుడు బడ్జెట్ మీద చర్చ ప్రారంభించడానికి ఇప్పటికే ఎంత టైమ్ తీసుకొన్నాడో చెప్పండి. వారిని, మిమ్మల్ని కోరేదేమిటంటే, – ఇందాక మీరు మూడున్నరకు ఏదో ప్రోగ్రామ్ ఉందని చెప్పారు. కాబట్టి వారిని త్వరగా ముగించమని చెప్పితే బాగుంటుంది.

(ఇంతలో శ్రీ కె. లక్ష్మీనారాయణ లేచి మాట్లాడటానికి ప్రయత్నిస్తుండగా....)

మిస్టర్ స్పీకర్:– 1.30 కల్లా క్లోజ్ చేయాలంటారు. మళ్ళీ ఇలా చేస్తారు ఎవరికి ఇవ్వాలో, ఇట్ ఈజ్ మై ప్రిరోగేటివ్ రైట్.

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– ఇందాక రాజకుమారిగారు మాట్లాడుతున్నప్పుడు వాళ్ళు (తెలుగుదేశం పార్టీ సభ్యులను చూపిస్తూ) అన్‌పార్లమెంటరీ వర్డ్స్ యూజ్ చేశారు...

మిస్టర్ స్పీకర్:– ఐ యామ్ నాట్ అలౌంగ్ ...

శ్రీ కె. లక్ష్మీనారాయణ:– మీరు రికార్డ్సు తెప్పించి చూడండి సార్.

మిస్టర్ స్పీకర్:– నేను అన్నీ చూస్తాను. అన్‌డిగ్నిఫైడ్ వర్డ్సు తీసివేస్తాను.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– ఈ రోజు రాష్ట్రంలో తీవ్రమైన కరువు వుంది. 1–50 అందరూ ఒప్పుకుంటున్నారు. ఇంత కరువు వున్నా బడ్జెటులో పెట్టిన డబ్బు రూ. 43 కోట్లు మ ఈ రూ. 43 కోట్లు ఏ మూలకూ సరిపోవు. ఈ ప్రభుత్వం వచ్చేక మొత్తం 5 ఏళ్ళలో కలిపి రూ. 661 కోట్లు అర్బన్ ఏరియాలకు గాని, రూరల్ ఏరియాలకు గాని త్రాగునీటి కోసం కేటాయించింది. మేము రాష్ట్రంలో ఎక్కడికిపోయినా చూస్తున్నాం. ఈ రోజు నీళ్ళు బోర్లు వేసే పరిస్థితిలో కూడా లేరని చెబుతున్నాను. గతంలో యిదే అసెంబ్లీలో డిస్కస్ చేశాం. అప్పుడు కరువు గురించి మంత్రులు అందరూ ఉపన్యాసాలు యిచ్చారు. రెవెన్యూ మినిష్టరుగారు 'స్కై ఈజ్ ద లిమిట్' అన్నారు. ఇప్పుడు బోర్లు వేసే పరిస్థితి లేదు. ఈ రోజు త్రాగునీటి సమస్య ప్రారంభమైంది. ఈ డబ్బు ఏ మూలకు సరిపోతుందో దయచేసి చెప్పాలని మనవిచేస్తున్నాను. హైదరాబాదులో – గతంలో కాంగ్రెసువారు అపోజిషనులో వున్నపుడు కుండల ప్రదర్శన చేశారు. హైదరాబాదుకు కృష్ణా జలాలు తెస్తామని అంటే కుండల ప్రదర్శన చేసిన నాయకులు ఇప్పుడు ఎక్కడ వున్నారో నాకు తెలియదు అధ్యక్షా. మొన్న అసెంబ్లీ హాస్టల్సులో కూడ నీళ్ళు లేని పరిస్థితి వుంది. కృష్ణా నుంచి నీళ్ళు

రానివ్వకుండా చేయడానికి కాంగ్రెసువారి వలనేనని మనవిచేస్తున్నాను. చెన్నారెడ్డిగారి హయాంలో కృష్ణానది, గోదావరి నదుల గురించి వేసిన కమిటీ రిపోర్టు యివ్వడానికి రెండేళ్ళు పట్టింది. జనార్ధనరెడ్డిగారు పట్టించుకోకపోవడం, యిప్పుడు విజయభాస్కర రెడ్డిగారు వరల్డు బ్యాంకుకు రిఫర్ చేస్తామంటున్నారు. ఈ సంవత్సరం రూ. 15 కోట్లు పెట్టి మొత్తం చేతులు దులిపేసుకున్నారు. ఈ 15 కోట్లూ ఏ మూలకూ రాదు. అమలు కూడా కాదని మనవిచేస్తున్నాను. ఇటీవల ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి నంద్యాల పోయినప్పుడు త్రాగునీటి కోసం మహిళలు ప్రదర్శన చేశారు. కనీసం వారికి త్రాగునీటి కోసం బోర్లు వేస్తామని హామీ కూడా యివ్వకుండా, రెచ్చగొట్టి, వాళ్ళమీద ఫైరింగు చేసి, చివరకు, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి రివర్సులో గెస్టుహౌసుకు పారిపోయే పరిస్థితి వచ్చిందంటే రాష్ట్రంలో ఈ సమస్య ఎంత తీవ్రంగా వుందో ఆలోచించండి.

బలహీనవర్గాలకు యిళ్ళు పంపిణీ చేశామన్నారు. 5 సంవత్సరాలలో కట్టించింది 60 కోట్ల రూపాయలతో. పాతబాకీ 22 కోట్లు పోతే మిగిలిన 38 కోట్ల రూపాయలు ఏ మూలకూ రాదని చెబుతున్నాను. తెలుగుదేశం హయాంలో 11 లక్షల యిళ్ళ జాగాలు యిచ్చాం. కాని ఈ ప్రభుత్వం ఎంతవరకూ యిచ్చారో లెక్కలు వారే చెప్పాలని కోరు తున్నాను. హౌసింగ్ మొత్తం ఈ 'కాన్‌సెప్ట్' తెలుగుదేశం పార్టీయే పెట్టింది. అంతకు ముందు కాంగ్రెసుపార్టీలో యిళ్ళు కట్టారు. రూ. 250/- తో ప్రారంభం చేశారు. రూ. 2000 నుంచి రూ. 3000 వరకు ఖర్చు పెట్టి గాలికి, ఎండకు వదిలితే, వాటిల్లోకి యిప్పుడు ఎవరూ పోయే పరిస్థితి లేదు. ఆ విధంగా యిళ్ళు కట్టారు. కాని తెలుగుదేశం పార్టీ ఆ ప్రాజెక్టు రూ. 6000/-తో ప్రారంభించాం. 10 లక్షల 50 వేల యిళ్ళు ఆరున్నర సంవత్సరాలలో కట్టడం ప్రపంచంలోనే ఒక రికార్డు అని మనవిచేస్తున్నాను. అయితే వీళ్ళు ఈ రోజు నాలుగు సంవత్సరాలలో 2 లక్షల 50 వేల యిళ్ళు కట్టారు. ఈ సంవత్సరం యింకా కంప్లీట్ కాలేదు. ప్రారంభించారు. పని జరుగుతోంది.

ఈ సంవత్సరం పేదవాళ్ళకు కిలో రూ. 2/-బియ్యం పైన కోత పెట్టి ఆ డబ్బుతో లక్షా 70 వేల యిళ్ళు నియోజక అభివృద్ధి కమిటీల మీద పెడుతున్నారు తప్ప మీరు అంత కంటే ఏమీ చేయలేదు. భారతదేశంలోనే యిండ్లు కట్టే కార్యక్రమం యింత బ్రహ్మాండంగా యిక్కడే జరిగిందని అభినందిస్తున్నారని చెప్పుకున్నారు. దానికి కారణం తెలుగుదేశం పార్టీ అని మనవిచేస్తున్నాను. ఈ రోజు యిళ్ళు కట్టడానికి 1987లో రూ. 6000/-లను రూ. 8000/- చేశామని చెప్పారు. ఇప్పుడు రూ. 10,000/- చేశామని చెబుతున్నారు. కాని రీగ్సు, సిమెంటు, లేబరు రేట్లు ఎంత పెరిగాయి? ఈ రూ. 10,000/- సరి పోతాయా? కనీసం దీనిని రూ. 12,000/- చేయాలని నేను డిమాండు చేస్తున్నాను.

ఇక స్థానికసంస్థలలో, కోఆపరేటివ్ ఎన్నికలలో ఆడవాళ్ళను యిద్దరిని అడ్డం పెట్టుకుని గెలవడం జరిగింది. మండలాలు తీసివేయాలని ప్రయత్నం చేశారు. దాని కోసం మాగ్జిమం ప్రయత్నం చేశారు. తెలుగుదేశం ప్రభుత్వం పెట్టినవన్నిటినీ తీసివేయాలని

ప్రయత్నం చేయడం జరిగింది. గ్రామాలలోకి యింక పోలేమని తెలిసి తిరిగి మండలాలను యథావిధంగా కొనసాగిస్తున్నారు.

ఎన్నికలు పడతామని ఊరిస్తున్నారు. ఇద్దరిని నామినేట్ చేస్తామని అంటున్నారు ఇదేనా ప్రజాస్వామ్యం? నామినేషను వేసుకుని లోకల్‌బాడీ ఎన్నికలు పెడితే ఏ విధంగా వుంటుందో చెప్పండి. ఈ ప్రభుత్వాన్ని డిమాండు చేసేది, ధైర్యం వుంటే డైరెక్టు ఎలక్షన్సు పెట్టండి. పార్టీ పేరిట టికెట్ యివ్వండి. ఎవరు గెలుస్తారో మీరు నాకేమీ చెప్పుకుంటున్నారు, పార్టీ బలపడిపోతుందని. రేపు ఈ లోకల్‌బాడీ ఎలక్షన్స్‌లో తేలి పోతుంది. ధైర్యం వుంటే డైరెక్టు ఎలక్షన్సు పార్టీ సింబల్‌లో పెట్టాలని కోరుతున్నాను నామినేషన్‌లేకుండా పెట్టాలని కోరుతున్నాను.

ఇక విద్య. 2001 సంవత్సరానికి అందరికి విద్య కల్పిస్తామని, ఆ పరిస్థితి వంతుల్ని చేస్తామని హామీ ఇచ్చారు. నిన్ననే మాట్లాడుకున్నాం. ప్రైమరీ ఎడ్యుకేషన్ ఏ పరిస్థితిలో వుంది? 1 : 40 వుండాలె కాని కొన్ని స్కూళ్లలో 1 . 100 వున్నారు. 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. నాలుగున్నర సంవత్సరాల కాలంలో మీరు ఎన్ని టీచరు పోస్టులన్నా భర్తీ చేశారా అని అడుగుతున్నాను. ఈ రోజు ఏ.పి.పి. ఎస్.సి. డి.ఎస్.సి. మెంబర్లు తెలుగుదేశం పార్టీకి చెందినవారనే కక్షతో రిక్రూట్‌మెంట్ పోస్టులు పోస్ట్‌పోన్ చేశారు. అవి యిప్పటికి కూడ పూర్తి చేయలేదని మనవిచేస్తున్నాను. టీచరు లేనందున ఒత్తిడిగా వుంటోంది, మా స్కూళ్లలో టీచర్లు లేరు. నేను గిరిజన ప్రాంతం అయిన కుప్పంలో వున్నాను. నా నియోజకవర్గంలో చాలా స్కూళ్లలో 300 - 400 టీచర్ల పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇంతేకాకుండా ఎంసెట్ పరీక్షలు జరిగాయి ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి. ఆ రాకెట్‌లో పెద్దపెద్దవాళ్లు వున్నారని సమాచారం వచ్చింది. దాని మీద ఏమి చర్య తీసుకున్నారు? ఇంటర్మీడియట్ పరీక్షల్లో కూడా లీక్ అయినాయి. చేయలేని ప్రోగ్రాముల్ని కింద కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. వీటిల్లో భారీ ఎత్తున అవకతవకలు జరిగాయి. దీనిపైన ఏమి చెబుతారు?

ఎంప్లాయిమెంటు విషయానికి వస్తే, మొత్తం రాష్ట్రంలో వున్న యువత అంతా ఫ్రస్ట్రేషనులో వున్నారు. ఉద్యోగాలు లేకుండా చెడు అలవాట్లకు లోనై, ఫ్రస్ట్రేషనులో వున్నారు. చెన్నారెడ్డిగారు మొత్తం ఎంప్లాయిమెంటు క్రియేట్ చేయడానికి రూ. 100 కోట్లు ప్రకటించారు. రోశయ్యగారు బడ్జెటులో రూ. 20 కోట్లు పెట్టారు. అంతే కాకుండా ఎలక్షను మానిఫెస్టోలో రాష్ట్రంలో ఒక లక్ష ఉద్యోగాలు కేంద్రంలో ఒక కోటి ఉద్యోగాలు యిస్తామని అన్నారు. ఈ రోజు మీరు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రంలో ఒక లక్ష, దేశంలో ఒక కోటి ఉద్యోగాలు తీసివేస్తున్నారు. రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ఉద్యోగం కూడ యివ్వలేదని మనవిచేస్తున్నాను. ఈ రోజు బ్యాన్ పెట్టారు. అందువల్ల ఉద్యోగాలు యిచ్చే పరిస్థితి లేదు. ఖాళీలు భర్తీ చేయలేరు.

ఇక మెడికల్ అండ్ హెల్త్. రోశయ్యగారు ఆరోగ్య, వైద్యశాఖామాత్యులుగా బడ్జెటుకు చికిత్స చేస్తానని అన్నారు. పేషంట్లకు చికిత్స చేస్తే చాలు. ఈ రోజు రాష్ట్రంలో ఆసుపత్రులలో మందులున్నాయా? ఎక్కడికైనా పోతే తిరిగివచ్చే ప్రసక్తి లేదు. నిమ్స్ ట్రాజిక్‌లాగా అయిపోయింది. ఇది వాస్తవం కాదా? ఉస్మానియా ఆసుపత్రి గురించి మిత్రులు మొన్న చెప్పారు. 'నిమ్స్'ను తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఒక మోడల్ ఇనిస్టిట్యూట్‌గా తయారు చేశాం. ఆల్ ఇండియా మెడికల్ సైన్సెస్ ఇనిస్టిట్యూట్ తర్వాత అన్నివిధాల అభివృద్ధి చేశాం. దానికి రాజకీయ జబ్బు పట్టుకుంది. రాజకీయ జబ్బు
2-00 వల్ల, నిర్లక్ష్యం తనం వల్ల అది సిక్ చేసే పరిస్థితి ఏర్పడింది. బ్రహ్మాండమయిన పేరు
మ పొందిన ఆ ఇనిస్టిట్యూషన్‌కు ఈనాడు ఎవరూ వచ్చే పరిస్థితి లేదు. ఇది ఎవరివలన జరిగిందని అడుగుతున్నాను. ఆ రోజు యన్‌టిఆర్ అక్కడ హాస్పిటల్స్‌లో ఎవరయినా సిక్ అయితే వాళ్లు వస్తే ఎంటీ ఆక్షేపణ చేసిన వ్యక్తులు ఈనాడు ప్రాక్టికల్‌గా వచ్చి అదే విధానం ఉంచాలనే ఆలోచనకు ఎందుకు వచ్చారో అర్థం చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

ఇక మైనారిటీస్ విషయం. మైనారిటీల కోసం ఆ రోజు ఉర్దూ యాజిటేషన్ తీసుకొని వారి సెంటిమెంట్సును వాడుకొని, రాయలసీమలో రాయలసీమ యాజిటేషన్, అదేవిధంగా కాపులకు అన్యాయం జరిగిందని ఆనాడు ఆందోళన చేశారు. హైదరాబాదులో ఉర్దూ బచావో ఆందోళన చేశారు. అందులో కాంగ్రెస్ నాయకులందరూ పార్టిసిపేట్ చేశారు. మరి ఈ రోజు మీరు మైనారిటీలకు ఏమి చేశారు? ఇటీవల కూడా మీరు చెప్పినట్లు టిడిపి 100 స్కూల్స్ పెడితే అందులో ఉండే వేకెన్సీలను నింపారు తప్ప ఇంకేమీ చేయలేదని చెబుతున్నాను. టిడిపి హయాంలో 10 శాతం నుండి 30 శాతం వరకు దీని ప్రాధాన్యతను డిక్లేర్ చేస్తూ ఉర్దూను రెండవ అధికారభాషగా డిక్లేర్ చేయడం జరిగింది. రీజియన్‌గా ఆ రోజు గురుకుల పాఠశాలలు పెట్టడం జరిగింది. వక్ఫ్ ఆస్తులను రక్షించ డానికి రు. 20 లక్షలు పెట్టి వక్ఫ్‌బోర్డు పెట్టడం జరిగిందని తెలియజేస్తున్నాను. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు అధికనిధులు ఇచ్చి ఆదుకున్నాము. దాదాపు 5 సంవత్స రాల నుండి వున్న మీరు ఏమి చేశారని అడుగుతున్నాను. కాపులు ఆందోళన చేసినదానికి మీరు వారికి ఏమి చేశారని అడుగుతున్నాను. ఈ రోజు రాజ్యసభలో కాపులకు మేము 2 సీట్లు ఇవ్వడం జరిగింది. ఒకటి మున్నూరు కాపులకు, ఇంకొకటి కాపులకు, మీరు ఒక్క సీటు ఇప్పుడు కాపులకు ఇచ్చారంటే అది కూడా మామూలంగానే వచ్చిందని తెలియ జేస్తున్నాను. మీరు మొసలికన్నీరు కారిస్తే ప్రజలు నమ్మరు. మేము క్రిటిసైజ్ చేస్తున్నా మని విసిసి పదవి వారికి ఇచ్చినా అది మా ద్వారా వచ్చినట్లే తప్ప మీరు స్వయంగా ఇచ్చినట్లు కాదు.

ఇక వుమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ విషయానికి వస్తే వారికి 30 శాతం రిజర్వేషన్ పెడు తున్నామని అన్నారు. ఇది ఈనాడు మీరు ఇచ్చింది కాదు. మేము జి.వో. ఇచ్చాము పెట్టాము. మరి ఈ శాతం ప్రకారం ఎంతమందికి, ఎక్కడ వాళ్లకు ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని కోరుతున్నాను.

ఇక ఇండస్ట్రీస్:- ఈ రోజు సెవెంత్ ప్లాన్‌లో 5 కోట్ల రూపాయలు ఖర్చుపెడుతూ ఎయిత్ ప్లాన్‌లో 2.5 కు పడిపోయింది.

1991-92లో ఎలక్ట్రిసిటీ కన్‌జంప్షన్ 7,603 మిలియన్ కిలోవాట్స్ వాడితే, 1992-93లో 7,692 మిలియన్ కిలోవాట్స్ వాడుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని ఇండస్ట్రీలు మూతపడి వున్నాయని అడుగుతున్నాను. నెల్లిమర్ల గురించి ఇంతవరకూ మాట్లాడారు. ఎప్పుడు మాట్లాడినా రేపు ఓపెన్ చేస్తామంటున్నారు. రేపు అనే మాట గోడప్పైన రాసుకొనే పరిస్థితి వస్తోంది ఎప్పుడు ఓపెన్ చేస్తారో చెప్పమని కోరుతున్నాను. ఇక రాయలసీమ పేపర్ మిల్స్ తీసుకుంటే అక్కడ ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కానీ సమస్య పరిష్కారం చేసే పరిస్థితి లేదు. గుంతకల్ స్పిన్నింగ్ మిల్ సిక్ అయింది. దానిని ఓపెన్ చేసే పరిస్థితి లేదు. ఎ.పి.స్టీల్స్, రిపబ్లిక్ ఫోర్జ్, ఎ.పి. స్కూటర్స్ ఇవన్నీ ఈ రోజు సిక్ అయిన పరిశ్రమలు. వీటి మీద ఈ ప్రభుత్వం ఏమి యాక్షన్ తీసుకొంటుంది పబ్లిక్ అండర్‌టేకింగ్స్ తెలుగుదేశంపార్టీ హయంలో ఎన్నో లాభాలు సాధిస్తే, ఇప్పుడు మెజారిటీ పబ్లిక్ అండర్‌టేకింగ్స్ నష్టానికి నడుస్తున్నాయి. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత భారీ నష్టాలకు గురిచేసి ఇప్పుడు మొత్తం అమ్మాలని ప్రయత్నం చేస్తున్నారు. ఈ నష్టాలకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని తెలియజేస్తున్నాను. త్వరగా చేస్తామని మంత్రిగారు హామీ ఇచ్చారు. రేపో ఎల్లుండో చేస్తాము అన్నారు. ఏమయింది చెప్పమని డిమాండ్ చేస్తున్నాను.

శ్రీ ఎ. ధర్మారావు:- రేపో ఎల్లుండో అని చెప్పలేదు. ఆ మాట మీ కాలంలో చెప్పారు. దానిని నీళ్లల్లో కలిపివేశారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- త్వరగా చేస్తామని కమిట్ అయ్యారు. ఏలూరు సదస్సులో గొప్పలు చెప్పుకున్నారు. అధికార దుర్వినియోగం చేశారు. లారీ ఓనర్స్ దగ్గర సీ బుక్స్ పట్టుకొని - పేపర్లో వచ్చిన విషయాన్ని మీ వద్దకు పంపుతున్నాను. "ఒక్కొక్క మనిషికి రు. 50 లు కూలీ పే చేసి మనుషులను తెచ్చారు. తూర్పుగోదావరి జిల్లాలోని కోస్తా వర్తక సమాఖ్య ప్రధాన కార్యదర్శి అశోక్ కుమార్ జైన్ ఈ స్టేట్‌మెంట్ ఇచ్చారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- కూలికి తీసుకురావడం ఏమిటి సార్. ఏమన్నా అర్థం ఉందా ఆ మాటకు. అబద్ధాలు మాట్లాడవద్దు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- నేను చెప్పడం కాదు సార్. ధైర్యం ఉంటే యాక్షన్ తీసుకోండి మీరు. ఎందుకు యాక్షన్ తీసుకోరు? డబ్బులు తీసుకున్నారు కాబట్టి యాక్షన్ తీసుకోవడంలేదు. నేను చెప్పడం లేదు. ఆయన చెప్పారు. అశోక్ కుమార్ జైన్ ఏలూరు సదస్సులో 1 కోటి రూపాయలు వసూలు చేశారని చెప్పారు. ఆయన మీద యాక్షన్ తీసుకోమనండి. చేతనయితే యాక్షన్ తీసుకోండి మీరు. ఒక్కొక్క వ్యక్తికి 50 రూపాయలు కూలి ఇచ్చి మనుష్యులను తీసుకుపోయారు. ఇది ఎంత అధికార దుర్వినియోగం. హెలీకాప్టర్‌లో ఫోటోగ్రాఫర్లను తీసుకువెళ్లారు. వాళ్ళు రాస్తారు పట్టణం మొత్తం నిండిపోగా, కాంగ్రెస్ సదస్సుకు వచ్చిన....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అది ప్రైవేటు హెలికాప్టర్. గవర్నమెంట్‌ది కాదు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు.- ఈ విధంగా పూర్తిగా అధికార దుర్వినియోగం జరిగిందనీ, హెలీకాప్టర్‌లో, ప్రైవేటు అంటున్నారు కానీ అది వాస్తవం కాదు. గవర్నమెంట్‌దే తెచ్చారు.

ఇక లా అండ్ ఆర్డర్ విషయానికి వస్తే, ఈ రాష్ట్రంలో – శివరెడ్డిని మర్డర్ చేసిన వ్యక్తి, చేయించిన వ్యక్తి ఇంకా ఈ *** అంటే పరిస్థితి చెప్పండి.

మిస్టర్ స్పీకర్:- *** అని ప్రూవ్ కాని వాటి గురించి ప్రస్తావించకండి .

శ్రీ కె. విద్యాధరరావు:- శివారెడ్డి ఈ హౌస్‌లో ఆరోపణ చేశారు. 24 గంటలలో...

శ్రీమతి నన్నపనేని రాజకుమారి:- అధ్యక్షా, ఆయన ఏమి మాట్లాడుతున్నారు. ఏమిటండీ ఆ మాట్లాడడం?

మిస్టర్ స్పీకర్:- నా పర్మిషన్ మీద వారు మాట్లాడితే తప్పు. నేను పర్మిషన్ యిస్తే
-10 కదా? నిర్మల్‌లో భీమిరెడ్డి, కాంగ్రెసు నాయకుడిని కాంగ్రెసు నాయకులే చంపారు.
మ దీనికేమి చెబుతారు. వ్యాస్‌ను హైదరాబాదు నడిబొడ్డులో చంపారు. ఎస్.పి. పరదేశి నాయుడుని మహబూబ్‌నగర్‌లో చంపారు. హైదరాబాదులో మిలిటరీ వర్సస్ పోలీసు ఇది ఇంకా దారుణం సివిల్ వార్. గవర్నరు అక్కడకు వెళితే గవర్నరు చొక్కా కూడా చింపారు. ఇది ఆయనే చెప్పారు. ఈ విధంగా ఫోటోలు కూడా వచ్చాయి. లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని అడుగుతున్నాను ఇటీవల కరీంనగర్‌లో ప్రెస్ వారి మీద పోలీసులు ఎటాక్ చేయడం, అంతేకాకుండా అన్సారీ కమిషన్ రిపోర్టు. ఆ రోజు రాజీవ్‌గాంధీ మరణించిన తరువాత అన్సారీ కమిషన్ వేశారు. వారు రిపోర్టు ఇచ్చారు. ఈ హౌజ్‌లోనే మనం డిస్కస్ చేశాము. ముఖ్యమంత్రిగారు అన్సారీ కమీషన్ రిపోర్టును తు.చ. తప్పకుండా ఇంప్లిమెంట్ చేస్తామని చెప్పారు. ఇంప్లిమెంట్ చేశారా అని అడుగుతున్నాను. అదే కాకుండా ఇక్కడ ఒక మాట చెప్పి, మళ్లీ కోర్టులో సి.ఎస్. ద్వారా తప్పుడు ఆఫిడవిట్ వేయించారు. దీనికి మీరేం చెబుతారు? అన్సారీ కమీషన్ రిపోర్టుపైనా, శివశంకర్ రిపోర్టు పైనా సుప్రీం కోర్టు వీళ్లను యాక్షన్ తీసుకోమని డైరక్షన్ ఇచ్చినా, ఇంతవరకూ యాక్షన్ తీసుకోలేదు ఎవరిపైనా యాక్షన్ తీసుకునే పరిస్థితిలో ఈ ప్రభుత్వం లేదు. రాయలసీమలో ఇల్లీగల్ వెపన్స్ ఎన్ని ఉన్నాయని అడుగుతున్నాను. రాయలసీమలో విపరీతంగా ఇల్లీగల్ వెపన్స్ పెట్టుకొని, ఈ రోజు మొత్తం లా అండ్ ఆర్డర్ వీళ్ల చేతుల్లో పెట్టుకుని మొత్తం గ్యాంగ్ వార్స్ జరుగుతున్నాయి. ఇది వాస్తవం కాదా అని అడుగుతున్నాను. దివాకర్‌రెడ్డి, రాజశేఖరరెడ్డి – వీళ్లు వాళ్ల మనుషులను చంపడం, ఆయన

*** Expunged as ordered by the Chair.

షేళ్ల మనుషులను చంపడం. తాడిపత్రిలో జంట మర్డర్లు జరిగాయి. నిన్న రేప్‌లు జరిగాయి. వీటిని అడిగే నాధుడే లేకుండాపోతున్నాడు. వీటన్నిటికీ కారణం ముఖ్యమంత్రి అని మనవిచేస్తున్నాను. ముఖ్యమంత్రి ఈ రోజు ఒకే ఫాక్షన్ లీడర్‌గా ఉన్నారు. ఈయన ఎలక్షన్లలో మాట్లాడుతూ,. తెలుగుదేశానికి ఓట్లు వేసిన వారందరూ తన పాదాలు పట్టు కుంటే, క్షమించడం జరుగుతుందనే స్థితికి ముఖ్యమంత్రి వచ్చారు అంటే, ఇది ఎంత అన్యాయమో ఆలోచించండి. ఓటర్లను ఎప్పుడూ ఇన్‌సల్ట్ చేయకూడదు. ఎప్పుడైనా ఓటర్లను ఇన్‌సల్ట్ చేస్తే, మనం 100 సార్లు వారి కాళ్ళు పట్టుకున్నా, ఈ ముఖ్య మంత్రిని వారు క్షమించే పరిస్థితిలో ఉండరని మనవిచేస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య:- మీ ఇష్టం వచ్చినట్లుగా వారికి ఎన్ని గంటలు కావాలంటే అన్ని గంటలూ సమయం ఇచ్చి సభ నడపండి. సర్, మీకు ఒక అప్పీల్ చేస్తున్నాను. దేరీజ్ ఎ లిమిట్. 52 నిమిషాలు సమయం బడ్జెట్ స్పీచ్‌కు తీసుకుంటే, ఇనీషియేషన్‌కు ఎన్ని గంటలండీ?

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఈ రోజు ఈ ముఖ్యమంత్రి వ్యవహారం చూస్తే, ఒక ఫ్యూడల్‌గా, ఒక ఫాక్షన్ లీడర్‌గా ప్రవర్తిస్తున్నాడే తప్ప, రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు లేరని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. అంతే కాకుండా, 1989లో, ప్రజలను మోసం చేయడం కోసం ఎన్నికల మానిఫెస్టో ఇచ్చారు. ఎన్నికల మానిఫెస్టోలో కిలో, రు. 2/- బియ్యం కంటిన్యూ చేస్తామని అన్నారు. పటిష్టవంతమైన సహకార వ్యవస్థ పెడతామన్నారు. మంచినీటికి శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. ఎంట్రీ పన్ను రద్దు చేస్తామని అన్నారు. మైనారిటీల హక్కులను పరి రక్షణ చేస్తామని అన్నారు. యువశక్తికి తగినంత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ప్రభుత్వ ప్రచార సాధనాలను దుర్వినియోగం చేయమని చెప్పారు. జనతా చీరలు, ధోవతులు ఇస్తామన్నారు, ఉద్యోగాలలో స్త్రీలకు రిజర్వేషన్లు ఇస్తామని అన్నారు. ఈ ఎలక్షన్ మానిఫెస్టోలో మీరు తప్పుడు వాగ్దానాలు ఏవైతే చేసి, ప్రజల దగ్గర ఓట్లు వేయించు కున్నారో, తిరిగి ప్రజల దగ్గరకు వెళ్లి మేము ఇవి చేశాము అని చెప్పే ధైర్యం ఉందా అని అడుగుతున్నాను. ప్రజలే మీకు బుద్ధి చెబుతారు. మనకు బలం పెరిగింది అన్నారు. మీకు బలం పెరిగి ఉంటే, రాబోయే ఎన్నికలలో తిరిగి గెలుస్తామనే నమ్మకం ఉంటే అసెంబ్లీ డిజాల్వ్ చేయండి, ఎన్నికలు పెట్టండి, ప్రజలు తీర్పు ఇస్తారు. మీరు సిద్ధంగా ఉండండి.

**Mr. Speaker:- The House is adjourned to meet at 8.30 AM tomorrow morning.**

**(The House then adjourned at 2.15 PM to meet again at 8.30 AM on Thrusday, the 24th February, 1994)**